
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి ABN

నేడే ముత్యాల ముగ్గుల పోటీ

- జిల్లాలో రెండుచోట్ల నిర్వహణ
- నగరంలోని టీపీటీ కాలనీ శ్రీప్రకాష్ స్కూల్లో..
- అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో...

3

ఆంధ్రజ్యోతి విశాఖ సిటీ



నేడు మంత్రి లోకేశ్ పర్యటన

14

పందెం కోడి



- పుంజులకు శిక్షణతో బిజీగా ఉన్న ట్రైనర్లు
- సంక్రాంతి నుంచి దాదాపు ఆరు నెలలపాటు సందడి

కో'ఢీ' అంటే కోట్లు

- జిల్లాలో పందాల హడావుడి

ఆదివారం ప్రత్యేకం

డేగ రకం ఢీ అంటోంది...నల్లసవలలు కయ్యానికి కాళ్లు దువ్వుతున్నాయి... సుద్ధ కాకి యుద్ధభేరి మోగిస్తోంది...నెమలి కాకి రెక్కల చప్పుడు చేస్తోంది... మొత్తమ్మీద కోళ్ల పందాలకు రణతంత్రం మొదలయ్యింది. పందెం రాయుళ్లు యుద్ధభేరి మోగించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సుశిక్షణతో సిద్ధం చేసిన కోడి పుంజులతో క్షేత్రస్థాయిలో సత్తాచాటేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. జిల్లాలో సంక్రాంతి సందడి అంటేనే కోళ్ల పందాలు. పండగతో ప్రారంభమై ఆరు నెలలపాటు పరసల్లో అలరించే ప్రధాన వినోదం ఇదే. - ప్రత్యేక కథనం సెంటర్‌స్ప్రెడ్‌లో

andhrajyothy.com | ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

ఆరోగ్య విశాఖ

- నగరంపై ప్రభుత్వం దృష్టి
- గాలి స్వచ్ఛత, కాలుష్యం తీవ్రతపై ముందస్తు బులెటిన్లు
- ఇస్రో సహకారం తీసుకోనున్న పీసీబీ
- ఢిల్లీలో మాదిరి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు
- గాలిలో ధూళికణాలు ఏ విధంగా తగ్గించాలనే అంశంపై కసరత్తు



వాహన కాలుష్యం

ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రత నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢిల్లీలో మాదిరి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించింది. ఏపీలో గాలి స్వచ్ఛత, కాలుష్యంపై ముందస్తు బులెటిన్లు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించింది.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

తొలుత కొన్ని నగరాలు, జిల్లాలను ఇందుకు ఎంపికచేసింది. ఈ జాబితాలో విశాఖపట్నం కూడా వుంది. విశాఖలో గాలి స్వచ్ఛత, కాలుష్యంపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని నిర్ణయించింది. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వున్న యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ మిషన్ల నుంచి ఈ వివరాలు తీసుకుంటారు. ఇంకా మెరుగైన సమాచారం కోసం ఇస్రో సాయం ... మిగతా 14వ పేజీలో

కలెక్టర్‌పై అట్రాసిటీ కేసు

అత్యాచార బాధితురాలికి పరిహారం అందజేయడంలో నిర్లక్ష్యం వహించారనే అభియోగం



- ఏ1గా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ



సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రమణమూర్తి

- ఎలాంటి జాప్యం జరగలేదన్న ప్రవీణ్‌కుమార్
- గత ఏడాది జనవరిలో రూ.3.5 లక్షలు ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేసినట్టు వెల్లడి

... మెయిన్‌లో

జీవిత పాఠం



- తండ్రి ఆశయ సాధన కొనసాగిస్తున్న తనయుడు
- బ్రిటీషర్ల కాలంలోనే వైజాగ్‌లో ప్రైవేటు పాఠశాల
- ఓ విద్యాశాఖాధికారి సామాజిక బాధ్యతగా ఏర్పాటు

జర్నీ JOURNEY

వీటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.ఎన్.రావు ఘనత ఇది

2

ఆగని గంజాయి రవాణా



నరవలో పట్టుబడ్డ గంజాయి


- సరికొత్త వ్యూహాలతో స్మగ్లర్లు
- పోలీసుల కళ్లు గప్పి మైదాన ప్రాంతానికి రవాణా
- కొంతమంది ఎక్సైజ్, పోలీస్ అధికారుల సహకారం
- నెలవారీ మామూళ్లు ఇస్తున్న వ్యాపారులు

14

నేడు పాఠశాలలు పనిచేస్తాయి

- డీఈఓ లింగేశ్వరరెడ్డి
- వాట్సాప్‌లలో దుష్ప్రచారంపై సీరియస్
- అడ్మిన్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

6



జీవిత పాఠం

» తండ్రి ఆశయ సాధన కొనసాగిస్తున్న తనయుడు » బ్రిటీషర్ల కాలంలోనే వైజాగ్‌లో ప్రైవేటు పాఠశాల

- ఓ విద్యాశాఖాధికారి సామాజిక బాధ్యతగా ఏర్పాటు
- తెల్లదొరల పాలనలో తొలి ప్రైవేటు పాఠశాల ఇదే
- నాడు, నేడు ఉత్తమ పౌరులను తయారుచేసే కార్ఖానా
- విద్య వ్యాపారం కాదన్న తండ్రి మాటే బాట
- వీటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.ఎన్.రావు ఘనత ఇది
- పాఠశాల బాధ్యత వల్లే వ్యక్తిగత ఆసక్తులు వదిలేశాను
- నాన్న కోరిక నెరవేర్చేందుకు అనునిత్యం తపన
- జవహర్‌లాల్ నెహ్రూ నా రోల్ మోడల్

జర్నీ JOURNEY

విద్యా దానానికి మించింది లేదు. మంచి పౌరుడు తయారు కావాలంటే అందుకు పాఠశాలలోనే పునాది పడాలి. నాలుగు గోడల మధ్యే విద్యార్థి ప్రపంచాన్ని చూస్తాడు. జీవితాన్ని దర్శిస్తాడు. ఏం కావాలో, ఏం కాకూడదో అంచనాకు వస్తాడు. మంచి చెడుల మధ్య బేరీజు వేసుకుని గొప్ప పౌరునిగా మారేందుకు పాఠశాల విద్య కీలకం. అటువంటి పాఠశాలను స్థాపించి ఏడు దశాబ్దాలుగా 'జీవిత' పాఠాలు నేర్పుతున్నారు విశాఖ ట్యుటోరియల్స్ (వీటీ) హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.ఎన్.రావు. చదువు వ్యాపారం కాదు, అదో బాధ్యత అన్న తండ్రి ఆశయ సాధన కోసం నిరంతరం కృషిచేస్తూ ఎందరో ఉత్తమ పౌరుల తయారీకి తన వంతు కృషి చేస్తున్నారు. 'నాన్న ఆశయం గొప్పది. ఆయన అప్పగించిన బాధ్యత సమున్నతమైనది. అందుకే నా వ్యక్తిగత ఇష్టాలను వదులుకున్నాను. పరిశోధన, రాజకీయాల వంటి అంశాలపై మక్కువ ఉన్నా బాధ్యత గుర్తు వచ్చాక దీనికే తొలి ప్రాధాన్యం అనుకున్నా' అంటున్న పి.ఎన్.రావు జీవితంలోని కొన్ని సంఘటనల సమాహారమే ఈ వారం 'జర్నీ'.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఆయనో విద్యాశాఖాధికారి. పదవీ విరమణ చేశాక ఉత్తమ పౌరులను తయారు చేసే బాధ్యత నెత్తిన పెట్టుకోవాలనుకున్నారు. బ్రిటీషర్ల కాలంలో ఆంగ్ల మాధ్యమం ఫ్యాషన్‌గా మారినా, కొన్ని వర్గాలకే చదువు అందుబాటులో ఉండేది. అందుకే ఇంగ్లీష్ విద్య అందరికీ అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో 1946లో విశాఖ ట్యుటోరియల్స్ హైస్కూల్ ఏర్పాటు చేశారు. నగరంలో ప్రారంభమైన తొలి ప్రైవేటు పాఠశాల ఇదే. ఎంతో సమున్నత ఆశయంతో తండ్రి స్థాపించిన పాఠశాలను అదే ఆశయాన్ని గౌరవిస్తూ నడిపిస్తున్నారు ఆయన తనయుడు పి.వి.రావు. నాన్న ఆశయాన్ని వందశాతం సాధించగలగడమే నా లక్ష్యం అంటున్న రావు తనను పలకరించిన 'ఆంధ్రజ్యోతి' వద్ద అంతరంగాన్ని ఆవిష్కరించారు.

విశాఖలో తొలి ప్రైవేటు పాఠశాల

1940 దశకంలో తెల్లదొరలకు విశాఖ కీలకం. క్రిస్టియన్ మిషనరీల నేతృత్వంలో ఆంగ్ల మీడియం పాఠశాలలుండేవి. ప్రభుత్వ ఆధీనంలో క్వీన్‌మేరీస్, ఏవీఎన్, సీబీఎం పాఠశాలల్లో తెలుగు మీడియం అమలుయ్యేది. అటువంటి పరిస్థితుల్లో నాన్న పి.వి.రమణయ్య జిల్లా విద్యాశాఖాధి కారిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. విశాఖలో క్రిస్టినరీ మిషనరీల మాదిరిగా ఆంగ్ల మీడియం పాఠశాల ఏర్పాటు చేయాలని భావించి 1946-47లో కనకమహాలక్ష్మి దేవాలయం పక్కన వీటీ ఉన్నత పాఠశాల స్థాపించారు. ఒకటి నుంచి మెట్రిక్ వరకు తరగతులు ఉండేవి. మధ్య తరగతి, చదువుకున్న కుటుంబాల పిల్లలు మా పాఠశాలలో చదివేవారు.

సొంతూరు విశాఖే



విశాఖ మా సొంతూరు. నాన్న రమణయ్య. అమ్మ లక్ష్మీ నరసమ్మ. వారి పది మంది సంతానంలో ఆరుగురు మగపిల్లలు. నలుగురు ఆడపిల్లలు. నేను ఐదోవాడిని. కాకినాడ, రాజమండ్రి, విశాఖ ఏవీఎన్ పాఠశాల, కళాశాలలో నా విద్యాభ్యాసం సాగింది. ఏవీఎన్‌లో డిగ్రీ పూర్తయ్యాక పీజీ కోసం పూణేలోని గోఖలే ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్‌లో చేరాను. సోషల్ సైన్సెస్‌లో పరిశోధనలు చేయాలని ఉండేది. తరువాత టీచర్‌గా స్థిరపడాలని అనుకున్నా. 1956లో పీజీ పూర్తయ్యాక నాన్న విశాఖ వచ్చేయమన్నారు. పాఠశాలలో ఉండాలని సూచించారు. దీంతో స్కూల్‌లో చేరాను. 1964లో నాన్న చనిపోయాక స్కూల్ బాధ్యతలు తీసుకున్నా. 1970లో ద్వారకానగర్‌లో హెచ్‌పీసీఎల్ లే అవుట్‌లో స్థలాలు తీసుకుని పాఠశాల స్థాపించా.

రాజకీయాల్లోకి వెళ్లాలని ఉండేది

మాజీ మేయర్ డి.వి.సుబ్బారావు, ఏయూ వీసీగా పనిచేసిన మద్ది గోపాలకృష్ణారెడ్డి నా క్లాస్‌మేట్స్. సుబ్బారావు రాజకీయాల్లో చేరి మేయర్ అయ్యారు. నాకు కూడా రాజకీయాల్లో చేరాలని ఉండేది. యువకుడిగా ఉద్రేకం ఉండేది. కాకుంటే నాన్నగారు పాఠశాల నిర్వహణ బాధ్యత అప్పగించడంతో రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. రాజకీయాల్లోకి వెళ్లలేదన్న అసంతృప్తి ఇప్పటికీ ఉంది.

నెహ్రూ అంటే ఇష్టం

భారత రాజకీయాల్లో గొప్ప వ్యక్తి జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన సభలకు వెళ్లే వాడిని. ఎప్పుడూ కలుసుకోవడం కుదరలేదు. తొలి ప్రధానిగా ఆయన అందించిన సేవలు అజరామరం. ఆయన రాసిన పుస్తకాలతో ప్రభావితమయ్యాను. నెహ్రూ ఆలోచనలు, భావాలు ఎంతో ఉన్నతంగా ఉండేవి.

బోధనలో సమర్థులుండేవారు

టీచర్‌కు కాంపిటెన్సీ, క్వాలిఫికేషన్ అవసరం. అప్పట్లో చదువులో తెలివైన విద్యార్థులు, సమర్థులు ఉపాధ్యాయ, న్యాయ వృత్తుల్లో ఉండేవారు. టీచర్ అంటే గౌరవం, భయం ఉండేది. ఇప్పుడు క్వాలిఫికేషన్ ఉందిగాని, కాంపిటెన్సీ తగ్గిపోయింది. తెలివైన పిల్లలు ఇంజనీరింగ్, మెడిసిన్‌లో చేరుతున్నారు. 1950 దశకంలో తెల్లదొరల ప్రభావం కానివ్వండి, సమాజంలో విలువలు అవనివ్వండి, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు బాధ్యతతో మెలిగేవారు. అందుకే ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు. క్రమశిక్షణ ఉండేది.క్లాస్ జరిగే సమయంలో వరండాలో కనిపిస్తే దండన విధించేవారు.

నాన్న మాట మేరకే...



విద్యా సంస్థ వేరు. ఇతర వ్యాపారాలు వేరు. విద్యా సంస్థ నడిపే వారు విద్యాదానం చేస్తున్నామన్న లక్ష్యంతో పని చేయాలని నాన్న పదేపదే చెప్పేవారు. దాన్నే పాటిస్తున్నా. నగరంలో కొన్ని విద్యా సంస్థలు ఇప్పటికీ విలువలు పాటిస్తూ కొనసాగుతున్నాయి. స్కూల్ నడిపే వ్యక్తి కేవలం అజమాయిషీ చేయడానికే పరిమితం కారాదు. కనీసం రెండు సబ్జెక్టులు బోధించే సామర్థ్యం ఉండాలని నాన్న చెప్పేవారు. అందుకే ఆంగ్లం, సోషల్ స్టడీస్ బోధిస్తున్నా. బోధనకు అనుగుణంగా అనేక విషయాలు నేర్చుకున్నా. కనీసం రెండు సబ్జెక్టులపై అవగాహన ఉంటేనే స్కూల్‌లో మిగిలిన టీచర్లకు సలహాలు ఇవ్వగలం. టీచర్లలో సందేహాలు నివృత్తి చేయాలంటే ముందు మనకు అవగాహన ఉండాలి. అనేక విషయాల్లో నాన్నే స్ఫూర్తి. ఆయన మాటలు ఇప్పటికీ వినిపిస్తుంటాయి. 'ఉపాధ్యాయుడు పిల్లలకు కాపరి' వంటివాడన్న టింపనీ ఒకప్పటి ప్రిన్సిపాల్ మెర్సీజయనాగరాజ్ మాటలు అమలుకు ప్రయత్నిస్తున్నా. ఆరు దశాబ్దాలుగా పాఠశాల నిర్వహిస్తున్నా ఇప్పటికీ క్లాస్ చెప్పడమే ఇష్టం. పాఠం చెబితే దాంట్లో లభించే తృప్తి మరెక్కడా దొరకదు.

అన్ని సబ్జెక్టుల్లో డెప్త్ ఉంది

మేము చదువుకునే రోజుల్లో చాలా కాలం వరకు ప్రతి పాఠ్యాంశం వివరంగా ఉండేది. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రంలో పాఠశాల స్థాయిలోనే అన్ని విషయాలు బోధించే వారు. విద్యార్థి సామర్థ్యం పెరిగేది. ఏమైందోగాని రాష్ట్ర సిలబస్‌లో గణితం తప్ప భౌతిక, రసాయనిక శాస్త్రాల్లో డెప్త్ తగ్గింది. పాఠశాల స్థాయిలో ఈ రెండు సబ్జెక్టుల్లో సీబీఎస్ఈ, ఐసీఎస్‌సీతో పోల్చితే వెనుకబడి ఉన్నాం. ఎక్కువ మంది తల్లిదండ్రులు సీబీఎస్ఈ సిలబస్ బోధించే పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారు. ఐదో ఏట వచ్చిన తరువాతే పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించాలి. మరీ మూడేళ్లకు చేర్పిస్తే మానసిక స్థితి బలహీనంగా ఉంటుంది. కనీసం చేతితో రాయడానికి కూడా అవకాశం ఉండదు.

జెండా పట్టుకు తిరిగేవాడిని..

స్వాతంత్ర్య పోరాట సమయంలో చిన్నపిల్లాడిని. 1942 రెండో ప్రపంచ ఉద్ధ సమయంలో విశాఖపై బాంబులు పడ్డాయి. భయంతో ఊరు సగం ఖాళీ అయింది. నాన్నగారు తప్ప మా కుటుంబం అంతా ఏడాదిపాటు అనకాపల్లిలో ఉండిపోయాం. పలువురు విజయనగరం, శ్రీకాకుళం పారిపోయారు. బాంబులు పడితే దాక్కునేందుకు రోడ్డు పక్కన కందకాలు ఉండేవి. బాంబులు పడే పరిస్థితి వస్తే సైరన్ మోగేది. అంతే రహదారులపై ఉండేవారంతా కందకాల్లో దాక్కునే వారు. మళ్లీ సైరన్ వినిపిస్తే బయటకు వచ్చేవారు. 1943 నాటికి నాన్నగారు కాకినాడ డీఈఓగా పని చేస్తున్నారు. అక్కడ పెద్ద సభ జరిగింది. నేను జెండా పట్టుకుని వెళ్లా. రాత్రి లాఠీచార్జి జరిగింది. ఇంటివద్ద ఆందోళన చెందారు. రాత్రి 11 గంటలకు ఇంటికి చేరితే నాన్న గట్టిగా హెచ్చరించారు. మహాత్మాగాంధీకి జై, జై భారత్ మాతాకీ జై అంటూ నినదించే వాడిని. వాల్తేరు రైల్వేస్టేషన్‌లో గాంధీని చూశాను. అప్పుడు నాకు పదేళ్లుంటాయి.

కుటుంబం

భార్య సూర్యకాంతం కాలం చేశారు. ముగ్గురు పిల్లలు లక్ష్మి, రమణరావు, పద్మ. వీరు ముగ్గురూ పాఠశాల నిర్వహిస్తున్నారు. రోజూ నాలుగైదు పత్రికలు ఆసాంతం చదివే అలవాటుంది. రాజకీయాల్లోకి వెళ్లకపోయినా పత్రికలు చదవడం వల్ల దేశరాజకీయాలపై అప్‌డేట్ అవుతుంటాను. మా పాఠశాలలో చదివిన వారిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, మాజీ మేయర్ రాజాన రమణి, ఐజీ సంజయ్...ఇంకా వైద్యులు, ఇంజనీర్లు ఉన్నారు.

ఈ తరం పిల్లల్లో ఐక్యూ ఎక్కువ

తరాలు మారుతున్నాయి. పిల్లల్లో సామర్థ్యాలు పెరుగుతున్నాయి. స్వాతంత్ర్యానికి అటూ ఇటు కొంతమంది విద్యార్థులు తెలివితేటలు కలిగి ఉంటే ఇప్పుడు పిల్లలో ఎక్కువ మంది చురుకుగా ఉంటున్నారు. పిల్లల్లో ఐక్యూ ఎక్కువగా ఉంది. స్మార్ట్‌నెస్ ఉంది. కేంద్ర ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ విద్య ఒక సబ్జెక్టుగా అమలు చేయాలి. టెక్నాలజీ పరంగా రోజుకో కొత్త విషయం ఆవిష్కృతమవుతుంది. ఇది డిజిటలైజేషన్ యుగం కాబట్టి ప్రభుత్వం కంప్యూటర్ విద్యపై దృష్టిసారించాలి.



నేడు ముత్యాల ముగ్గుల పోటీ

- 7న జిల్లాలో రెండుచోట్ల నిర్వహణ
- నగరంలో శ్రీ ప్రకాష్ పాఠశాలలో..
- ప్రతి కేంద్రంలోనూ ముగ్గురికి బహుమతులు

విశాఖపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక, 'ఏబీఎన్' ఛానల్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాయి. టాటా జెమినీ, సీఎంఆర్ షాపింగ్‌మాల్, గోల్డ్‌డ్రాప్ ఆయిల్, డిజిసెల్, అమృతబిందు సహకారంతో ఆదివారం నగరంలోని సీతమ్మధార టీపీటీ కాలనీలో గల శ్రీప్రకాష్ విద్యానికేతన్ ఆవరణతోపాటు, అనకాపల్లిలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి.

ముగ్గురు విజేతలకు బహుమతులు

ప్రతి కేంద్రంలో జరిగే పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందించనున్నారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేలు అందించనున్నారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన మహిళకు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

ఇవీ నిబంధనలు

- పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ముగ్గు, రంగులు వగైరా సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే.





కారు తాళం అందజేస్తున్న డీటీసీ వెంకటేశ్వరరావు

మ్యాంగో హ్యుందాయ్‌లో జూమ్ కార్ల సందడి

విశాఖపట్నం, జనవరి 6 : మ్యాంగో హ్యుందాయ్ జూమ్ కార్ల వారి అనుబంధానికి ముందడుగు వేస్తూ శుక్రవారం భారీగా కార్లను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జూమ్ కార్ల నుంచి కారును రెంట్‌కు తీసుకున్న వినియోగదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. జూమ్ కార్ బిజినెస్ మేనేజర్ సుధీర్‌కుమార్, మ్యాంగో హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ గోలి వెంకట్, సేల్స్ హెడ్ కుమారరాజ, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణానికి నిధులు

విశాఖపట్నం, జనవరి 6: పరవాడ సమీపాన 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి మైలాన్ లేబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ రూ.22.35 లక్షలు విరాళంగా అందజేసింది. సంస్థ ప్రతినిధులు వి.మోహన్ (హెచ్ఆర్), సునీల్ వాధ్వా, వెంకట అచ్యుతరాజు (సీనియర్ జీఎం), సరస్వతి రావు, బ్రహ్మాజీరావులు ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. పరిసరాల అభివృద్ధి నిధుల్లో ఈ మొత్తాన్ని ఆస్పత్రి నిర్మాణానికి ఈ నిధులు అందజేసినట్టు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.



కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు చెక్కు ఇస్తున్న దృశ్యం

11న మండల కేంద్రాల్లో ఫుడ్ ఫెస్టివల్

విశాఖపట్నం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న మండల కేంద్రాల్లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మండల కేంద్రాల్లో 11న వంటల పోటీలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. విశాఖ జిల్లాలో 43 మండలాల్లో ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించడానికి ప్రతి మండలానికి ప్రభుత్వం రూ.5 వేలు మంజూరు చేసిందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు పెంచడం, వివిధ రకాల వంటలను మిగిలిన వారికి తెలియజేయడం, మహిళల్లో మరింత ఉత్సాహం నింపేందుకు ప్రభుత్వం ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

మత్స్యకారులకు సీఎం క్షమాపణ చెప్పాలి

- కించపరిచేలా మాట్లాడడం సరికాదు
- ముఖ్యమంత్రిపై కేసులు పెడతాం
- మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి నాయకులు



మాట్లాడుతున్న ఎస్టీ సాధన సమితి ప్రతినిధులు పుక్కళ్ల నాగరాజు, మూగి శ్రీరామమూర్తి

జగదాంబ సెంటర్, జనవరి 6: మత్స్యకారులను కించపరిచేలా ముఖ్యమంత్రి మాట్లాడడం సరికాదని, తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి ప్రతినిధులు పుక్కళ్ల నాగరాజు, మూగి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మత్స్యకారులను అవమానపరిచే విధంగా సీఎం దూషించారన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని, దీనికి మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మద్దతుగా నిలిచి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ మేరకు విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శుక్రవారం కలిస్తే సానుకూలంగా స్పందించకపోగా..ఖబడ్దార్ టెంట్ ఎత్తివేయండి, తోలుతీస్తా...అని ఇష్టారాజ్యంగా మాట్లాడారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు తమను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు తక్షణమే పదవులకు రాజీనామా చేసి బయటకు రావాలన్నారు. ముఖ్యమంత్రిపై మత్స్యకార న్యాయవాదులందరూ కేసులు పెడతామన్నారు.

తక్షణమే సీఎం క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కోస్తా మత్స్యకార సంఘం అధ్యక్షుడు శాంతారాం, సమితి ప్రతినిధులు నెయ్యిల నాగభూషణరావు, బడే గౌరీశ్వరి, సింగడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధమైన గురజాడ కళాక్షేత్రం

గురజాడ కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధం

విశాఖపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ సిరిపురంలో పునర్నిర్మాణం చేపట్టిన గురజాడ కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధమైంది. విదేశాల నుంచి రప్పిం చిన మెటీరియల్‌తో ఆధునిక హంగులు సమకూర్చారు. ఇజ్రాయెల్ నుంచి పాలీ కార్బొనేట్ రూఫ్‌టాప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తం 2,300 సీట్ల సామర్థ్యం గల ఆడిటోరియంలో అందరికీ స్పష్టంగా వినపడేలా హైక్వాలిటీ స్టీరియో సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ తెరలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా దీనిని ప్రారంభించనున్నారు. ఈ వేదికపై స్థానిక సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించ నున్నట్టు వుడా ఉపాధ్యక్షులు బసంత్ కుమార్ తెలిపారు. పదేళ్లకు పైగా సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి దీనికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మన్నారు. ప్రతి శుక్రవారం 'వుడా వినోద వారం' పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాంస్కృతిక, కళా సంస్థలకు అందుబాటులో ఉండేలా అద్దె నిర్ణయించున్నారు. వాణిజ్య, ప్రైవేటు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా అద్దె నిర్ణయిస్తారు.

భీమునిపట్నం
నియోజకవర్గం

భీమునిపట్నం - ఆనందపురం - మధురవాడ - పద్మనాభం - తగరపువలస
సాగర్‌నగర్ - సింహాచలం - పీఎం పాలెం

నిత్యాన్నదాన పథకానికి విరాళం

సింహాచలం,జనవరి6: నగరంలోని ముప్వలవానిపాలెం ప్రాంతానికి చెందిన ఇరువురు దాతలు అప్పన్న నిత్యానదాన పథకానికి రూ.లక్ష చొప్పున విరాళం సమర్పించారు. జెట్టి అప్పారావు దంపతులు రూ.లక్షలను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో, ఆర్.ఎర్రినాయుడు రూ.1,00,116 చెక్కు రూపంలో అన్నదాన విభాగం సహాయక కార్యనిర్వాహణాధికారి కేకే రాఘవకుమార్‌కు శనివారం ఉదయం అందజేశారు. దాతల కుటుంబాలకు అంతరాలయ దర్శనం కల్పించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

రామాలయం వీధిలో పందుల బెడద

పీఎం పాలెంలో పందులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రామాలయం వీధిలో ఇవి మరీ ఎక్కువగా ఉన్నాయి. వీధులు, ఖాళీ స్థలాల్లో విచ్చలవిడిగా తిరుతున్నాయి. కాలనీలో ఇళ్ల సందుల్లో పిల్లలు పెట్టి అక్కడే ఉంటూ అటువైపు ఎవరినీ రాకుండా అడ్డుకుంటున్నాయి. ఇవి పిల్లలతో పాటు వీధుల్లో సంచరిస్తున్నాయి. పందుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు అనేక మార్లు ఫిర్యాదులు చేశాం. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-నాగవర్మ, పీఎంపాలెం

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

సుమారు పదికాలనీలకు కేంద్రంగా ఉన్న మధురవాడలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంతంలో దిన, వార, మాసపత్రికలు, ఇతర పుస్తకాలు చదివేవారు చాలా ఎక్కువ మంది ఉన్నారు. అలాగే వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కూడా ఎక్కువ మంది ఉన్నారు. అందరూ అన్ని పుస్తకాలు కొని చదవడం సాధ్యం కాదు. అందువల్ల ఈ ప్రాంతంలో ఒక శాఖా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అందులో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని, ప్రజాప్రతినిధులకు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

-కె.పోలినాయుడు, రేవళ్ల పాలెం

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

మంత్రి గంటా శ్రీనివాసరావు

మధురవాడ, జనవరి 6: మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలోని మధురవాడ గ్రీన్‌డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం ఆయన సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే మన సంప్రదాయాలు ఆదర్శమని, కానీ నేడు కొన్ని మరుగున పడుతున్నాయని, వాటిని మనం భావితరాలకు అందించడానికి కృషిచేయాలన్నారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భోగి మంటను మంత్రి వెలిగించారు. అలాగే గాలిపటాలను ఎగురవేసి కైట్‌ఫెస్టివల్‌ను ప్రారంభించారు..మరోవైపు విద్యార్థులు సంక్రాంతి సంబరాల్లో భాగంగా రంగవల్లులు వేశారు..అలాగే పిండివంటలు తయారుచేశారు.హరిదాసులు..గంగిరెద్దుల వేషధారణలతో పిల్లలు అలరించారు..మామిడి తోరణాలు,చెరుకు గడలు..పొంగలి తదితరాలతో పాఠశాల ఆవరణ సంక్రాంతి శోభను ముందేతెచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుంకరి రవీంద్ర మాట్లాడుతూ తెలుగు వారికి పెద్ద పండగగా భావించే సంక్రాంతి సంప్రదాయాలను పిల్లలకు తెలియచేయడానికే సంబరాలను ఏర్పాటుచేశామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుంకరి విజయారవీంద్రతో పాటు పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.


భోగి మంటను వెలిగించిన మంత్రి గంటా శ్రీనివాసరావు

ఆరో వార్డులో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

ఎండాడ, జనవరి 6: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, జోన్-1 కమిషనర్ సత్యవేణితో కలిసి శనివారం పర్యటించారు. ఎండాడ వివేకానందనగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులు, పార్కు ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వివేకానందనగర్ కాలనీ వాసులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆయన వెంట వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దిలీప్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటేశ్వరరావు ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

నేటి నుంచి నాక్ అవుట్ పద్ధతిలో క్రికెట్ పోటీలు

భీమునిపట్నం (రూరల్), జనవరి 6 : దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయాల సౌత్‌జోన్ క్రికెట్ పోటీలను ఆదివారం నుంచి నాకవుట్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ కె.రఘు తెలిపారు. 12న ఫైనల్స్ అనంతరం విజేతలను ప్రకటిస్తామన్నారు. ఐదు రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 78 విశ్వవిద్యాలయాల నుంచి 1,800 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నారన్నారు వీరిలో 49 విశ్వ విద్యాలయాలకు చెందిన వెయ్యి మంది ప్రతినిధులకు, విద్యార్థులకు కళాశాలలో భోజన వసతి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. నాకవుట్ పద్ధతిలో నిర్వహించిన అనంతరం చివరకు మిగిలిన రెండు క్రికెట్ జట్లను ఆలిండియా ఇంటర్ జోనల్ క్రికెట్ జట్టుగా ప్రకటిస్తామని తెలిపారు.


రఘు కళాశాలలో జరుగుతున్న పోటీలు

సింహగిరిపై విదేశీయులు



సింహాచలం,జనవరి6: వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు శనివారం విదేశీయులు కూడా వచ్చారు. ఇటలీ దేశంలోని మిలాన్ ప్రాంతానికి చెందిన విదేశీ పర్యాటకుల బృందం సింహగిరికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని క్షేత్ర మహాత్మ్యాన్ని, స్వామి అవతార రహస్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అప్పన్న ఆలయ కల్యాణమండపంలోని శిల్పసంపదను, సింహగిరి మాడవీధులు, ఘాట్‌రోడ్డులోని ప్రకృతి రమణీయ దృశ్యాలను ఆసక్తిగా తిలకించారు.

'త్రిపుల్ తలాక్ వ్యతిరేక బిల్లు ఆమోదం పొందుతుంది'

సింహాచలం,జనవరి6: ముస్లిం మతానికి చెందిన మహిళల హక్కులను కాలరాసే త్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించే బిల్లును త్వరలో జరగబోయే సమావేశాల్లో సభ తప్పక ఆమోదిస్తుందనే నమ్మకం ఉందని అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన సింహగిరి అప్పన్న స్వామిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు రాజ్యసభలో ఆమోదానికి నోచుకోకపోవటం శోచనీయమని, ప్రతిపక్ష సూచనలతో బిల్లులో సవరణలు తీసుకువచ్చైనా బిల్లు ఆమోదానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

నిత్యాన్నదాన పథకానికి నూతన వంట సామగ్రి

సింహాచలం,జనవరి6: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో అమలు చేస్తున్న నిత్యాన్నప్రసాద పథకాన్ని మరింతగా సమర్థంగా నిర్వహించేందుకు దేవాలయ అధికారులు చర్యలు చేపట్టారు. భోజనాలు వడ్డించేందుకు, వండేందుకు, కావలసిన పాత్రలు, కంచాలు, గరిటెలు, మగ్గులు, బకెట్లు తదితర వాటిని సుమారు రూ.1.3లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. భక్తులకు సంతృప్తికరంగా శుచిగా, రుచికరమైన భోజనాలు వండి వడ్డించడమే లక్ష్యంగా తాము కృషిచేస్తున్నట్టు అన్నదాన విభాగం ఏఈవో రాఘవకుమార్ తెలిపారు.



సంక్షిప్తం

ఆకట్టుకున్న శీతాకాల శిబిరం

భీమునిపట్నం (రూరల్), జనవరి 6 : మండలం సింగనబందలో ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం నుంచి విద్యార్థుల శీతాకాల శిబిరం ప్రారంభమైంది. పది రోజుల పాటు జరిగే ఈ శిబిరానికి వివిధ ప్రాంతాలకు చెందిన 15 పాఠశాలల నుంచి 220 మంది బాల, బాలికలు హాజరయ్యారు. మూడురోజుల పాటు వీరికి ఇక్కడ భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తారు. ఆటస్థలంలో టెంట్లు ఏర్పాటు చేసి అందులో ఉండటానికి ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విజ్ఞాన, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గాలి బంతిలో ఆకాశంలో విహారం, నీటిలో విన్యాసాలు, స్విమ్మింగ్‌పూల్‌లో చక్రాలలో ఆటలు ఆడుకోవడం, తాళ్లవంతెనపై నడవడం వంటి వివిధ రకాల విన్యాసాలు చేయిస్తున్నారు. పట్టణ ప్రాంతాలను మరిచిపోయే విధంగా 18 రకాలకు చెందిన విన్యాసాలు చేయడానికి ఇక్కడ ఏర్పాట్లు చేశారు.

నేడు అడివివరం సహకార సంఘ మహాజనసభ

సింహాచలం,జనవరి6: జిల్లాలో నాలుగు మండలాల్లో విస్తరించి సుమారు పన్నెండువేల మంది సాధారణ సభ్యులకు ఆర్థిక సేవలను అందిస్తున్న అడివివరం సహకార పరపతి సంఘం మహాజన సభను ఆదివారం నిర్వహిస్తున్నట్టు సంఘ పాలకమండలి అధ్యక్షులు కర్రి అప్పలస్వామి తెలిపారు. సమావేశం ఆదివారం ఉదయం 9.45గంటలకు స్థానిక ప్రియగార్డెన్స్‌లోని బృందావనం ఆవరణలో జరుగుతుందన్నారు.

లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు పరిశీలన

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 6: ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం పరిశీలించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖ అర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఆర్టీసీలో ఈ- పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, ప్రాజెక్టును మరిన్ని రూట్‌లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111వి రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తున్నదని ఆమె వివరించారు. ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కృష్ణమూర్తి చెప్పినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అనకాపల్లి నుంచి విశాఖ 500 రూట్‌లో ఈ పైలెట్ ప్రాజెక్టు అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

సినిమా గైడ్

తగరపువలస
తాతా : మళ్లీ రావా
చిట్టివలస
సప్తగిరి: ఏంసీఏ
గణేష్: హలో
మధురవాడ
దుర్గాదేవి: ఏంసీఏ

నేడు పద్మనాభంలో 5కే రన్

పద్మనాభం, జనవరి6: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఆరు గంటలకు నిర్వహించే 5కే రన్‌కు అందరూ హాజరు కావాలని మండల ప్రత్యేకాధికారి డి.నాగేశ్వర రావు ఒక ప్రకటనలో కోరారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పరిరక్షణపై అవగాహనక కల్పించడానికి నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ హాజరు కావాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

‘జన్మభూమి-మాఊరు’లో మంత్రి





గండిగుండంలో సామూహిక సీమంతాలు..పక్కన గంభీరంలో స్టడీ మెటీరియల్ అందిస్తున్న నేతలు



పొట్నూరు సభలో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

పద్మనాభం, జనవరి6: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర మనవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలం పొట్నూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పొట్నూరులోని శ్రీకృష్ణ దేవరాయుల విజయస్థూపాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు ఎం.నందీశ్వరరావు విజ్ఞప్తి మేరకు ప్రకటించారు. ఈగ్రామానికి ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేయడానికి కుమరాం వరకు రూ.82లక్షలతో రోడ్డు నిర్మిస్తామన్నారు. సాగు భూములకు తాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామన్నారు. గ్రామప్రజల ఔసరాల మేరకు కల్యాణమండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈసందర్భంగా నియోజక వర్గంలోని పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్వయంసహాయక సంఘాల మహిళలకు వడ్డీరాయితీ పత్రాలతో పాటు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఊరూరా పశుగ్రాసం క్షేత్రాల పథకంలో భాగంగా రూపాయికే కిలో గడ్డిని రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజక వర్గం ప్రత్యేకాధికారి వసంతరాయులు, ఎంపీపీ కె.పద్మ, జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, మండల ప్రత్యేకాధికారి డినాగేశ్వరరావు, ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు కె.రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూ సమస్య పరిష్కారిస్తాం

కృష్ణాపురం ఇనాం భూముల సమస్య పరిష్కరిస్తామని జన్మభూమి నియోజక వర్గం ప్రత్యేకాధికారి వసంతరాయులు తెలిపారు. జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు.

చిన్నారులను ప్రీ స్కూళ్లలో చేర్పించాలి

భీమునిపట్నం, జనవరి 6: అంగన్‌వాడీ ఇంగ్లిషు మీడియం ప్రీస్కూళ్లలో చిన్నారులను చేర్పించి విద్యతో పాటు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ భీమిలి జోన్ అధ్యక్షుడు గంటా నూకరాజు కోరారు. జోన్ 19, 20 వార్డులలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మావూరు వార్డు సభల్లో ఆయన మాట్లాడారు. మునిసిపల్ స్కూల్స్ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ గ్రామసభల్లో జన్మభూమి నోడల్ ఆఫీసరు యు.వి.వెంకటరావు. జన్మభూమి కమిటీ సభ్యులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపులకు రుణాలు

తగరపువలస, జనవరి 6: గ్రామంలో శనివారం రెండు చోట్ల జరిగిన జన్మభూమి గ్రామసభల్లో 97 డ్వాక్రా గ్రూపులకు సంబంధించి రూ.13.81 లక్షల మేర రుణాలు పంపిణీ చేశారు. జడ్పీ సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో 25 కొత్త రేషను కార్డులు 26 మందికి సంక్రాంతి కానుకలు 33 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంతపేటలో జీవీఎంసీ అంబేడ్కర్ ఉన్నతపాఠశాలలో బాలికలు ప్రదర్శించిన నృత్య నాటికలు ఆకట్టుకున్నాయి.

భీమునిపట్నం (రూరల్), జనవరి 6: మండలం మజ్జివలసలో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు గాడు వెంకటప్పడు, జడ్పీటీసీ సభ్యుడు సరగడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

ఆనందపురం, జనవరి 6: మండలం గండిగుండం గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు ఆందోళన చేశారు.శనివారం గ్రామంలో తహసీల్దార్ కె.ఈశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.పంచాయతీ పరిధి సర్వే నంబరు 57/1లో గ్రామంలోని 64 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని, ఇప్పటి వరకు స్థలాలు అప్పగించలేదని సభ దృష్టికి తెచ్చారు.సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ పథకాలను మాజీ మండలాధ్యక్షుడు కోరాడ రాజబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ శ్రీనివాసరావు మహిళలకు ముగ్గులు, త్రోబాల్, ఖోఖో పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. గంభీరం పంచాయతీలో ఎంపీడీవో బి.అరుణశ్రీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బి.మణిశంకర్‌నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

సాగర్‌నగర్, జనవరి 6: గీతం విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న అఖిల భారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయం మహిళా టెన్నిస్ పోటీలలో పంజాబ్, ముంబయ్, బెంగళూరు, అన్నా యూనివర్సిటీల జట్టు ప్రత్యర్థులపై ఘన విజయం నమోదు చేసి ముందంజలో ఉన్నాయి.పోటీలలో ఫలితాలను నిర్వాహక కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం తెలిపారు.

మొదటి రోజు ఫలితాలు...

ఢిల్లీ విశ్వవిద్యాలయంపై బెంగళూరు విశ్వవిద్యాలయం జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించగా బిలాస్‌పూర్ విశ్వవిద్యాలయం జట్టుపై ముంబయ్ విశ్వవిద్యాలయం జట్టు 2-0 స్కోరుతో దుర్గ్ యూనివర్సిటీ జట్టుపై ఎస్.పి.యూనివర్సిటీ జట్టు 2-0 స్కోరుతో, ముజాఫర్ బి.ఆర్.ఎ.బి.విశ్వవిద్యాలయం జట్టుపై రోతక్ ఎండీ విశ్వవిద్యాలయం జట్టు 2-0 స్కోరుతో పంజాబ్ యూనివర్సిటీ జట్టుపై చెన్నై అన్నా విశ్వవిద్యాలయం జట్టు 2-1 స్కోరుతో విజయం సాధించాయి.రాయిపూర్ ఆర్‌ఎస్‌లు జట్టుకు పాటియాల పంజాబ్ యూనివర్సిటీ జటు మధ్య జరగాల్సిన పోటీలో రాయ్‌పూర్ జట్టు పాల్గొనకపోవడంతో పంజాబ్ జట్టుకు వాకోవర్ విజయం లభించింది. మరో పోటీలో ప్రత్యర్థి గుజరాత్ విశ్వవిద్యాలయం జట్టు హాజరు కాకపోవడంతో ఎస్ఆర్ఎం జట్టుకు వాకోవర్ విజయం సాధించింది.



వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ఆనందపురం, జనవరి 6: గుడిలోవ విజ్ఞాన విహార ఆశ్రమ పాఠశాల 38వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన వైజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ కె.రాంజీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 7 నుంచి 10వ తరగతి వరకు 428 మంది విద్యార్థినీ విద్యార్థులు పలు అంశాలు ప్రదర్శించారు.అలాగే గడ్డితో చేసిన బొమ్మలు, త్రీడీ యానిమేషన్ కూరగాయలతో కళాకృతులు ఏర్పాటు చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రముఖ శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్‌కు, కళా ప్రదర్శనలను ప్రముఖ సంగీత విద్వాంసులు మంగళంపల్లి బాలమురళీ కృష్ణకు అంకితం చేశారు.

మరుగుదొడ్ల వినియోగంతో ఆరోగ్యం

సాగర్‌నగర్, జనవరి 6: ఆరోగ్యంగా ఉండాలంటే మరుగుదొడ్లను నిర్మించుకోవడమే కాకుండా వాటిని వినియోగించాలని రుషికొండ గాయత్రి విద్యాపరిషత్ పీజీ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె.వి.సూర్యనారాయణ రాజు సూచించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గాయత్రి విద్యాపరిషత్ ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ మల, మూత్ర విసర్జన విడనాడడంపై రుషికొండ, తిమ్మాపురం గ్రామాలలో శనివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన విడనాడాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.సంతోష్‌కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాపరిషత్ కళాశాల డైరెక్టర్ ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





AGRI BUSINESS

★ **భోగి, సంక్రాంతి పండగకు** ప్రకృతి సిద్ధంగా తయారుచేయబడిన ఆవు పాలు, పేడ, పిడకలు మా వద్ద లభించును. మద్రిపాలెం, పోస్టాఫీసు రోడ్డు. సంప్రః 6281591801, 9346333239
AJV_440412

★ **జాజి పందిరి :** ఔషధ చేనేతలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, చిరుధాన్యాలు మట్టిపాత్రలు, లభించును. సంప్రః 8639270193, 9246651236
AJV_440418

NURSERY


★ **ఇకోఫ్రెండ్స్ నర్సరీ :** మలబారు వేప, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, కొబ్బరి అన్నిరకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్. సంప్రః 9848311236, 9246651236
AJV_440417



ASTROLOGY

★ **శ్రీ ఆనంద భవిష్యవాణి** వారి 2018-19 సంIIలో మీ జీవితం ఎలా ఉంటుందో ఫోన్ కాల్ చేసి కనుక్కోండి. సంప్రః 7702705299, 8500804925
AJV_440370

★ **శ్రీ గురుదేవ** వేదిక్ ఆస్ట్రాలజీ & వాస్తు పిల్లలు చదువులో సమస్యలు, ఉద్యోగంలో మార్పులు ఆలస్య వివాహం, అన్ని సమస్యలకు సంప్రః ✆ 7287066419.
AJV_418742



BOREWELLS

★ **SREE RAM** బోర్‌వెల్స్, 41/2 మరియు 61/2 బోర్లు అనుభవజ్ఞులైన డ్రిల్లర్లతో హైప్రజర్ స్క్రూ, కంప్రెసరులతో వేయుట మా ప్రత్యేకత. ఫోన్ : 8106655999, 7287876666
AJV_440367



BUSINESS OFFER

★ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుత మైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ **9100889946 / 9100889947**
AJH_15888

GOLD FINANCE

■ **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు** సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. **96427 96420, 96427 96421**
AJO_433414

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC_446857

FINANCE

రిటైర్డ్ పెన్షనర్స్‌కు మరియు గవర్నమెంట్ ఉద్యోగస్తులకు మంత్లీ పద్ధతిలో విశాఖపట్నం నుండి విజయవాడ వరకు ఎక్కడైనా ఫైనాన్స్ చేయబడును. Govt. Rg.No. 136/2009, J.K. అసోసియేట్ సర్వీసెస్. సెల్: 8688099669, 9533032344
AJD_431159

CELL REPAIRING COURSE

★ **సెల్ రిపేరింగ్ కోర్సు,** Cell Info హార్డ్‌వేర్ & సాఫ్ట్‌వేర్. విద్యార్హతతో సంబంధం లేదు. చిప్ లెవెల్ కోర్సు, డాబాగార్డెన్స్, మెయిన్‌రోడ్, R.K. Family Store ప్రక్క మేడపైన, విశాఖపట్నం. 9848265465
AJV_440361



ELECTRONICS

TV REPAIRS

★ **ఒక్క ఫోన్ కాల్‌తో** మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్స్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856
AJV_440374



OLDAGE HOME

★ **మదర్** గోల్డెన్ ఓల్డేజ్ హోమ్ వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలంగా మంచాన ఉన్నవారికి మా ఆశ్రమంలో భోజన, వసతి, డాక్టరు, నర్సు, ఆయా 24 గంIIలు మీ ఇంటి వద్దకే మా ఆశ్రమ సేవలు లభించును. ✆ 9247245777, 9550831319
AJV_440373

★ **వృద్ధులకు మంచాన** ఉన్నవారికి ఆహ్లాద కరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్ష ణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. 9640428395.
AJV_440405



PEST CONTROL

★ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్ మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి, సర్వీసు ఇవ్వబడును. ✆ 9000253382, 9010001239
AJV_440372



REAL ESTATE

FLAT FOR SALE

★ **2 B/R Deluxe Flats** 1000 sft. W/F, 30 Lakhs only. 3 B/R Deluxe Flats 1375 sft., S/F, N/F. Ready to Occupy. Madhurawada. Cont.: 9849397153
AJV_435955

★ **2 BHK Flat 1050 sft.** 3rd Floor, S/F, Cupboards, Car Parking, Lift (4 yrs. Old). Near Vepagunta to Gosala Road, Padmavathi Nagar. Ph: 9885180930
AJV_440416

★ **Yendada,** 2150 sq.ft. New Appt., W/F 3rd Floor, 1.5 km from NH-5 & GITAM College. 2 km from Zoo. 3 km from Cricket Stadium. 4 km from Health City, for Sale @ 88 Lakhs with Complete INTERIOR Work. Cont.: 9490831232. No Mediators Strictly.
AJV_436037

★ **Madhurawada** Vuda Colony, 2 BHK, 940 sft. East & West Facing Deluxe Flats, Under Constructions is for Sale. Contact: 9676918161
AJV_440313

★ **2&3 BHK Gated** Premium Flats Sale at Atchutapuram Jn., Madhurawada, Kommadi, PM Palem. 90% Loan Provided. Cont.: 9966584353, 7386236360
AJV_440313

★ **2&3 BHK Flats** for Sale at PM Palem Last Bus Stop with Car Parking @ 27L. 75% Bank Loan. Cont.: 9676918161
AJV_440313

★ **2 BHK Flat** 550 sft. N/F, 1st Floor, Sriharinagar, Near Arilova, 1.5 km from Highway. 15 Lakhs, No Reg. Direct Cash. No Bargain. Ph: 7995331437
AJV_440313

PLOT FOR SALE

★ **తగరపువలస దగ్గరలో** అన్ని వసతులు పూర్తి చేసుకుని నూతన వెంచర్‌లో VUDA Plots కలవు. Spot Registration. 75% Bank Loan. సంప్రః 9640429549.
AJV_440312

★ **VUDA Plots** & Duplex Houses in Gated Community "VENKATADRI TOWNSHIP" Nr. Tagarapuvalasa. Cont.: 98484 26532
AJV_440698

★ **వేపగుంటకు 5 కి.మీ.** రాంపురం దగ్గర S/F 220 చIIగII స్థలం అమ్మకం. గజం ధర 5500/- డైరెక్టు పార్టీస్ మాత్రమే. సంప్రః 9849251768
AJV_440410

VUDA PLOTS FOR SALE
Bhogapuram
Anandapuram
Kothavalasa
9355558899
9355777799

★ **New Individual** 2000 sft. Duplex House in 150 sq.yds. 3 BHK Deluxe Features Nr. IT Sez, Madhurawada. Cont.: 9505926246
AJV_440307

★ **4 BHK** Independent Villa in Sheelanagar 2930 sft. in 339 sq.yds. with Furniture and 3 Car Parking. Cont.: 9505926246
AJV_440307

★ **వేపగుంటకు** 5 కి.మీ. దూరంలో పినగాడిలో 100 అడుగుల రోడ్డు ప్రక్కన 60 గజాల్లో ఇండివిద్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. 9951357805, 7036174435
AJV_440307

★ **గండిగుండం పంచాయతీ** ఆనందపురం మండలం 300 sq.yds. S/F బిట్ అమ్మకమునకు కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్ & ఎస్.ఆర్.పురంలో 16 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. సంప్రః 9160767898, 7901072357
AJV_440409

HOUSE FOR SALE

★ **344 sq.yds. Individual** House G+1 at Kailashnagar, Kanithi Road, Gajuwaka, Vizag. Fully Furnished & Car Parking. Cont.: 92466 72588
AJV_435956

★ **సింహాచలం S.R. పురం** లక్ష్మీపురం, పెందుర్తి, కొత్తవలసలో ఇల్లులు, Flats 17 లక్షలు నుండి 1.5 కోట్లు వరకు. వుడా పంచాయితీ స్థలాలు 2,500 నుండి 50 వేల వరకు (లోను). అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర. 8985896889, 9885211918
AJV_440406

★ **పెందుర్తి - ప్రశాంతినగర్,** పోర్ట్ కళ్యాణ మండపం ఎదురుగా వుడా 167 గII S/F, 2 B/R, 30" రోడ్, కార్ పార్కింగ్‌తో కొత్త ఇల్లు అమ్మకం. సంప్రః 88864 77499, 97035 47848
AJV_440694

★ **344 sq.yds. Individual** House G+1 at Kailashnagar, Kanithi Road, Gajuwaka, Vizag. Fully Furnished & Car Parking. Cont.: 92466 72588
AJV_435957

★ **267 sq.yds. Vuda** W/S/Face, 40 feet roads, Two floor building. 10yrs old house at Gopalapatnam, Opp. RTC Depo. Nr.BRTS road. Rs.1.80 Crore. Ph: **9885180930**.
AJV_440416

HOUSE & PLOTS FOR SALE

★ **Smart City Vizag** Akkayyapalem లో 60 గజాల 2 ఫ్లోర్స్ ఇల్లు అమ్మకమునకు కలదు. No Brokers. Cont.: 72888 04329
AJV_435953

★ **శ్రీకాకుళానికి 5 కి.మీ.** దూరంలో రాగోల్ మెడికల్ కాలేజ్ వెనుక 90 గజాల స్థలం అమ్మకమునకు కలదు. No Brokers. Cont.: 72888 04329
AJV_435953

★ **Gajuwaka,** Pedagantyada లో 60 గజాల 2 Bed Room ఇల్లు అమ్మకమునకు కలదు. No Brokers. Cont.: 72888 04329
AJV_435953

★ **New Gajuwaka,** Ashok Nagar లో 1 BHK House అమ్మకమునకు కలదు. Rs. 6 Lakhs only. No Brokers. Direct Parties only. Cont.: 72888 04329
AJV_435953

LAND FOR SALE

★ **MVR Consultancy** Air & Rail, Cargo & Real Estate. 1.5 Acres V Land on Main Road, Kothavalasa, 2 Acres Mango Garden, Kirla, 1.7 Acres Agriculture Land, 1.08 Acres V Land, Near Kothavalasa, 41 Cents V Land in Kothavalasa. Cont.: 9848372035
AJV_440419

TO-LET

★ **4 BHK 2400 sft.** in Reputed Gated Community, Semi Furnished Shriram Panorama Hills, Yendada, Madhurawada. Cont.: 9866225454
AJV_440700

COMMERCIAL

★ **1855 sft.** Commercial Space 2nd Floor, Rama Talkies Main Road, Very Near to RTC Complex, Ideal for Institutes & Offices. Low Rent. Cont.: 96529 50571.
AJV_435954

LEASE / RENT

★ **విశాఖ to అరకు** రోడ్డులో దేశపాత్రునిపాలెం రోడ్డును ఆనుకొని ఆంధ్రా ఫెర్రో అల్లాయిన్ ఎదురుగా 3 ఎకరముల ఖాళీ స్థలం మరియు గోడౌన్స్ Lease / అద్దెకు ఇవ్వబడును. సంప్రః 94404 64012
AJV_440687

క్రిస్టియన్ మ్యారేజ్ లైన్స్

S.C, మాదిగ, వయస్సు 29 సంIIలు, ఎత్తు 5'3", B.Tech. M.B.A, బ్యాంకు మేనేజర్ వధువుకు వరుడు గవర్నమెంట్ ఎంప్లాయి కావలెను. సెల్: 9676982230
AJD_443537

సినిమా రచనా విధానంపై శిక్షణా తరగతులు

పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, ఆకెళ్ళ వంటి సీనియర్ సినీ రైటర్స్‌చే ఈ నెల జనవరి 26, 27, 28 తేదీలలో విశాఖలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాము. ఆసక్తి గలవారు క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

7989268223
9849284739



SITUATION VACANT

WANTED

★ Part / Full Time Professional Advisors కావలెను. Retired / Tax Consultants / House Wifes / Teachers. Qlf: SSC / Inter. Age: 25 yrs. Ph: 730 686 2345
AJV_440411

★ **Part / Full Time** Jobs Online Promotion for all Students, Employees, House Wifes for a free Demo & Training. Cont.: 7207414052
AJV_440378

★ **ఉద్యోగం లేదని చింతించకండి.** Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్, రిటైల్ సేల్స్ కోర్సుల్లో, ఉచిత శిక్షణ ఉచిత ఉపాధి కల్పించబడును. 90003 79933, 7702877622
AJV_5445

★ **హార్డ్‌కోర్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** అర్హత : ఇంటర్. 2 వీలర్ తప్పనిసరి. లైట్ వెహికల్ డ్రైవర్స్, హెవీ వెహికల్ డ్రైవర్స్. సంప్రః 9849215462
AJV_440382

☞ **Opportunity:** పార్ట్, ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ అధిక ఆదాయం సంపాదించుకొనే అవకాశం కలదు. Age: 20+, Qly: డిగ్రీ. సంప్ర. ఎ.సుధాకర్, సెల్ : **96668 25999**
AJB_442422

★ **Free Hotel Management** Training & Placement. Qlf: 10th to Degree (P/F) Age: 21 to 30 yrs. Cont.: IAHMT, Maddilapalem, Vizag. 7799234584, 9912945144
AJV_6176

★ **సీతమ్మధారలో** ఉన్న ఆఫీసులో పనిచేయుటకు ఆఫీసు బోయ్స్ కావలెను. Qlf.: 10th Pass or Fail. సంప్ర : 8309514177
AJV_440420

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

నేడు పాఠశాలలు పనిచేస్తాయి

డీఈఓ లింగేశ్వరరెడ్డి

విశాఖపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఆదివారం ప్రభుత్వ పాఠశాలలన్నీ పనిచేస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందివ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎక్కడైనా పాఠశాల మూసివేస్తే సంబంధిత తనిఖీ అధికారిదే బాధ్యత అని, అతనిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా ఆదివారం సెలవుదినం అయినా పాఠశాలలు పనిచేయాలా? అనే దానిపై టీచర్లకు సంబంధించిన వాట్సాప్ గ్రూపులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని విద్యాశాఖ తీవ్రంగా పరిగణించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా వాట్సాప్‌లలో ప్రచారం చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్‌పై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖాధికారి హెచ్చరించారు.

▸▸ శిఖిపింఛమౌళిగా అప్పన్న



అప్పన్న స్వామి భక్తులకు శనివారం శిఖిపింఛమౌళిగా దర్శనమిచ్చాడు. రాపత్తు ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిదవ రోజైన శనివారం సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని మాడవీధులలో ఊరేగించారు.

-సింహాచలం

సిటీ డైరీ

▸▸ ఆర్కే బీచ్‌రోడ్డులో ఉదయం 5:30 గంటలకు కేన్సర్‌పై అవగాహన ర్యాలీ

▸▸ ఎన్ఏడి నుంచి కంచరపాలెం వరకూ ఉదయం 6:30 గంటలకు 5కె రన్

▸▸ కళాభారతిలో ఉదయం 7:30 గంటలకు త్యాగరాజు ఆరాధనోత్సవాలు

▸▸ సాయిపూజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి డాబాగార్డెన్స్ లో గల కనకల వీధిలో ఉచిత కంటి పరీక్షలు

▸▸ ఏయూ అసెంబ్లీ హాల్‌లో ఉదయం 9:30 గంటలకు జి.కృష్ణా మెమోరియల్ మీట్

▸▸ వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఉదయం 10:30 గంటల నుంచి పి.శివశంకర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ్ కానిస్టిట్యూషన్ అండ్ సేవ్ డెమోక్రసీపై మాజీ ఎంపీ శరత్‌యాదవ్ ప్రసంగం

▸▸ పౌర గ్రంథాలయంలో సాయంత్రం 6 గంటలకు ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో వినోద వల్లరి

ఓఎన్‌జీసీలో అదనపు గ్యాస్ ఉత్పత్తి

ఓన్‌జీసీ ఈస్టర్న్ ఆఫ్‌షోర్ అసెట్ ఏడీ, అసెట్ మేనేజర్ అలోక్ నందన్

విశాఖపట్నం, జనవరి 6, (ఆంధ్రజ్యోతి) : ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్(ఓఎన్‌జీసీ) సముద్రంలోని లోతైన జలాల నుంచి రోజుకు 5 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి అదనంగా ఉత్పత్తి చేయనున్నదని ఓన్‌జీసీ ఈస్టర్న్ ఆఫ్‌షోర్ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ అలోక్ నందన్ తెలిపారు. గ్యాస్ కొనుగోలు సంస్థలతో నగరంలోని ఓ హోటల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఎన్‌జీసీ తూర్పుతీరంలోని చమురు, సహజ వాయువులను నూతన సాంకేతిక ఆవిష్కరణలతో అదనంగా ఉత్పత్తి చేయనున్నట్టు ఆయన వివరించారు. కాకినాడ వద్ద ఉన్న ఓఎన్‌జీసీ వ్యాపార విభాగం ఈస్టర్న్ ఆఫ్‌షోర్ అసెట్ తూర్పుతీరంలో చమురు, సహజవాయువుల ఉత్పత్తిని నిర్వహిస్తోందని చెప్పారు.



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

ప్రస్తుతం ఓఎన్‌జీసీ గ్యాస్ నిల్వలను గెయిల్‌కు చెందిన కేజీ బేసిన్ గ్రిడ్ ద్వారా సరఫరా చేస్తున్నామని, త్వరలోనే లోతైన సముద్ర నీళ్లలోంచి మరింత ఉత్పత్తి చేయనున్నట్టు ఆయన వివరించారు.

సరికొత్త టెక్నాలజీని వినియోగించి రోజుకు 5 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను అదనంగా ఉత్పత్తి చేయనున్నామని వివరించారు. ఈ గ్యాస్ మార్కెటింగ్, భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణమైన ధరల్లోనే విక్ర యించనున్నట్టు చెప్పారు. లోతైన జలాల నుంచి అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి తీస్తున్న ఈ గ్యాస్ ధర ఎల్ఎన్‌జీ, నాఫ్తా, బొగ్గు, ఇంధనం ధరల కంటే తక్కువగా ఉంటుందని తెలిపారు. ఓపెన్ బిడ్డింగ్ విధానంలో గ్యాస్‌ను కేటాయించ నున్నప్పటికీ గ్యాస్ లభ్యత, వాడకం, రవాణా ధరల పద్ధతులు, బెంచ్‌మార్కింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు సమావేశాన్ని నిర్వ హించినట్టు ఆయన వివరించారు.

ఓఎన్‌జీసీ మార్కెటింగ్ ప్రధానాధికారి గుహేన్వర్ గ్యాస్ లభ్యత, రవాణా, డీప్‌వాటర్ గ్యాస్ కోసం చేస్తున్న ప్రయత్నాలు, దీని మార్కెటింగ్‌కు సంబంధించి అంశాలు, దాని ధర తదితర విషయాలను వివరించారు. సమావేశంలో ఏపీజీఐసీ మేనేజింగ్ డైరెక్టర్, ఐపీఎస్ కె.ప్రవీణ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, గెయిల్, ఏపీజీడీసీ, ఏపీజీపీసీఎల్, స్టీల్‌ప్లాంట్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్పిక్, దీపక్ ఫెర్టిలైజర్స్, ఎస్సార్ స్టీల్, జీఎంఆర్, జీఐటీఎల్, గోదావరి గ్యాస్, జీఎస్‌పీసీ, గుజరాత్ గ్యాస్, జీవీకేతోపాటు పలు సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు, చిత్రంలో ఎంపీ హరిబాబు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం: మంత్రి గంటా

తాటిచెట్లపాలెం, జనవరి 6 : ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కైలాసపురం డీఎల్‌బీ మైదానంలో 35, 36, 37 వార్డులకు సంబంధించి శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో ఆయన ప్రసంగించారు.ముందుగా అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. ఎంపీ హరిబాబు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, జోన్-4 కమిషనర్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



కుటుంబ సభ్యులతో నటీమణులు రవళి, హరిత

అప్పన్న సేవలో ప్రముఖులు

సింహాచలం,జనవరి 6: వరాహలక్ష్మీ నృసింహ స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి ఎస్ భాస్కరన్, యూపీపీఎస్సీ అధికారి పుష్పలత, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఎండి కె.మల్లికార్జునరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు రాహుల్‌పాండే, టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ కోటీ దంపతులు, ప్రముఖ సినీ నటి రవళి, బుల్లి తెర నటి హరిత, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఇల్లు-పిల్లలే జీవితం: నటి రవళి

ఇల్లు, పిల్లలే తన జీవితమని నటి రవళి అన్నారు. తన రెండో కుమార్తె అన్న ప్రాశన కోసం బుల్లితెర నటి హరితతో కలిసి సింహగిరికి వచ్చారు. తనకు వినోదం, పెళ్లిసందడి, బావనచ్చాడు సినిమాలు మంచి గుర్తింపును తీసుకు వచ్చాయన్నారు.

మిద్దెతోట పుస్తకావిష్కరణ

సీతంపేట, జనవరి 6: ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో పర్యావరణ మార్గదర్శి వైశాఖి ఆధ్వర్యంలో తుమ్మేటి రఘోత్తమరెడ్డి రచించిన మిద్దె తోట పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. అలాగే విత్తనాలు, పచ్చదనం పెంపొందించే మిద్దెలకు సంబంధించిన చిత్ర ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మిద్దె తోట పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిద్దెపై కూరగాయాలు, ఆకుకూరలు ఎ లా పెంచుకోవచ్చో మిద్దెతోట పుస్తకంలో చక్కగా వివరించారన్నారు. అందరూ మిద్దెపై కూరగాయాల సాగు చేపట్టాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పర్యావరణ మార్గదర్శి, వైశాఖి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.విజయకుమార్ మాట్లాడుతూ మన కూరగాయల తోట కార్యక్రమాన్ని నగరమంతటా విజయవంతంగా నిర్వహించాలని, దీనికి పర్యావరణ మార్గదర్శి వైశాఖి తోడ్పాటు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం విశ్రాంత శాస్త్రవేత్త ఎస్.శివరామ ప్రసాద్ అధ్యక్షతన మేడలపై తోటలను ఏ విధంగా పెంచవచ్చో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మిద్దెతోట పుస్తక రచయత తుమ్మేటి రఘోత్తమరెడ్డి, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రైతు మిత్ర ట్రస్ట్ వ్యవస్థాపకులు కర్రి రాంబాబు, ఉషాగజపతి రాజు తదితరులు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రదర్శనలో ఉంచిన విత్తనాలు, మిద్దెపై పెంచిన కూరగాయల చిత్రాల ప్రదర్శన ఆకట్టుకుంది.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ యార్లగడ్డ

భూ కబ్జాదారుడిపై రౌడీషీట్ : సీఐ

భీమునిపట్నం, జనవరి 6 : భీమిలి ప్రాంతంలో భూకబ్జాలకు, పలువురిపై దౌర్జన్యాలకు పాల్పడిన మారుపిళ్ల రామారావును శనివారం అరెస్టు చేసి రౌడీషీట్ ఓపెన్ చేశామని సీఐ ఎస్.బాల సూర్యారావు విలేకరులకు శనివారం తెలిపారు. 1999లో రామారావు తండ్రి అప్పలనరసయ్య వద్ద విశ్వ సౌజన్య రియల్ ఎస్టేట్ సంస్థ అధ్యక్షుడు నిమ్మలపూడి వీర వెంకట సత్యనారాయణ వద్ద 10.50 ఎకరాలు భూమిని కొనుగోలు చేశారన్నారు. వుడా అనుమతితో లే అవుట్ వేసి వంద మందికి ప్లాట్లు విక్రయించారని సీఐ తెలిపారు. కాగా, 2013లో సంబంధిత భూమి తనకు చెందుతుందని, తన తండ్రి అమ్మిన డాక్యుమెంట్ చెల్లనేరదని దౌర్జన్యం చేసినట్టు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు అయిందన్నారు. ఇటీవల విశ్వసౌజన్య ప్లాట్స్ యజమానుల సంఘం సభ్యులు వారి భూమిలోకి వెళ్లగా, వారిపై దౌర్జన్యం చేసి, చంపేస్తానని నిందితుడు బెదిరించాడని సీఐ చెప్పారు. దీనిపై ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రామకృష్ణ, వెంకటకృష్ణ తదితరులు ఫిర్యాదు చేశారన్నారు.

కృష్ణా, విజ్ఞాన్, ఏఎన్‌యూ, ఎస్వీయూ వర్సిటీలు విజయం

సౌత్‌జోన్ అంతర్ వర్సిటీల క్రికెట్ టోర్నీ

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 6: నగరంలో జరుగుతున్న సౌత్ జోన్ అంతర్ వర్సిటీల క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు ఐదో రోజుకు చేరాయి. శనివారం జరిగిన మ్యాచ్‌ల్లో కృష్ణా, విజ్ఞాన్, ఏఎన్‌యూ, ఎస్వీయూ, సింహపురి విశ్వవిద్యాలయాలు గెలుపొందాయి. కృష్ణా యూనివర్సిటీ 107 పరుగుల భారీ తేడాతో ఆదికవి నన్నయ్య వర్సిటీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కృష్ణా నిర్ణీత ఓవర్లకు ఏడు వికెట్లకు 191 పరుగులు చేయగా...లక్ష్య ఛేదనలో ఆదికవి నన్నయ 84 పరుగులకు ఆలౌట్ అయింది. మరో మ్యాచ్‌లో ఎంకే యూనివర్సిటీ ఐదు వికెట్ల తేడాతో రాయలసీమ యూనివర్సిటీపై గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయలసీమ వర్సిటీ ఎనిమిది వికెట్లకు 131 పరుగులు చేయగా...ఎంకే యూనివర్సిటీ ఐదు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. మరో మ్యాచ్‌లో ఉస్మానియా యూనివర్సిటీ 79 పరుగుల తేడాతో యోగి వేమన వర్సిటీపై గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉస్మానియా 184 పరుగులు చేయగా...లక్ష్య ఛేదనలో యోగి వేమన 105 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి చెందింది. ఏఎన్‌యూ వర్సిటీ ఏడు వికెట్ల తేడాతో క్రిసెంట్ వర్సిటీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన క్రిసెంట్ 108 పరుగుల స్కోరు చేయగా...ఏఎన్‌యూ వర్సిటీ కేవలం మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. మరో మ్యాచ్‌లో వర్సిటీ ఆఫ్ మైసూరు 46 పరుగుల తేడాతో బెంగళూరు యూనివర్సిటీపై గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన వర్సిటీ ఆఫ్ మైసూరు 153 పరుగులు చేయగా...లక్ష్య ఛేదనలో బెంగళూరు వర్సిటీ 107 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి పాలైంది. మరో మ్యాచ్‌లో విజ్ఞాన్ యూనివర్సిటీ 78 పరుగుల తేడాతో వీఎస్‌కే వర్సిటీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్ నాలుగు వికెట్లకు 159 పరుగుల స్కోరు చేయగా...వీఎస్‌కే 81 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి చెందింది.



హారాన్ని ఈవోకు అందజేస్తున్న దాత కిరణ్ కుమార్ దంపతులు, ఇతర ప్రముఖులు

అప్పన్నకు హృదయలక్ష్మీ హారం కానుక




» స్వామి సేవ పూర్వజన్మ సుకృతం : దాత దొడ్డి కిరణ్‌కుమార్

సింహాచలం, జనవరి 6 : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామికి గ్రేటర్ 67వ వార్డు ఎల్లపువానిపాలెంకు చెందిన వైసీపీ నేత దొడ్డి కిరణ్‌కుమార్ దంపతులు బంగారు హృదయలక్ష్మీ హారాన్ని కానుకగా సమర్పించారు. హారాన్ని శిరసుపై ఉంచుకుని భార్య లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, గ్రామస్థులు, సింహాద్రి అప్పన్న భక్తులతో కలిసి కాలినడకన మెట్ల మార్గంలో శనివారం ఉదయం కిరణ్‌కుమార్ కొండపైకి చేరుకున్నారు. సింహాద్రినాథుని సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం హారాన్ని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహనకు అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మీడియాతో మాట్లాడుతూ తరతరాలుగా తమ ఇలవేల్పుగా సింహాద్రినాథుని ఆరాధిస్తున్నామని, అటువంటి తమ దైవానికి హారాన్ని సమర్పించే శక్తి కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు చెప్పారు. హారం తయారీకి 721 గ్రాముల బంగారాన్ని వినియోగించామన్నారు. హారం బంగారానికి, తయారీకి దాదాపు రూ.31 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు.

వైభవ్ జ్యూయలరీస్‌లో తయారీ

కాగా దొడ్డి కిరణ్‌కుమార్ స్వామి వారికి సమర్పించిన హృదయలక్ష్మీహారాన్ని వైభవ్ జ్యూవెలరీస్‌లో తయారు చేయించారు. ఈ సందర్భంగా వైభవ్ చైర్‌పర్సన్ మల్లికా మనోజ్ గ్రంథి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయ విలువలకు తమ సంస్థ కట్టుబడి ఉందని చెప్పారు. మా సంస్థ శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి సేవలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. మా ఖాతాదారుడు కిరణ్ ప్రత్యేక ఆర్డర్‌పై 721 గ్రాముల బంగారంతో చోళరాజులు బహూకరించిన హారానికి దీటుగా ఈ హారాన్ని డిజైన్ చేయించినట్టు చెప్పారు. స్వామికి హారాన్ని సమర్పించిన కార్యక్రమంలో మల్లికా మనోజ్ కూడా పాల్గొన్నారు.

అరకుకు హెలీటూరిజం





» రూ.5 వేలు-రూ.6 వేల మధ్య టికెట్ ధర

» వుడా వీసీ బసంత్‌కుమార్

విశాఖపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో ఇటీవల ప్రారంభించిన హెలీ టూరిజాన్ని అరకులోయ వరకు విస్తరించనున్నట్టు వుడా వీసీ బసంత్‌కుమార్ తెలిపారు. ఆయన శనివారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ విశాఖ జిల్లాకు వచ్చే పర్యాటకుల్లో అధికం ఇతర ప్రాంతాల వారేనని, అరకుకు రవాణా సౌకర్యాలు తక్కువగా ఉండడం, ప్రయాణ సమయం అధికం కావడం వల్ల హెలీ టూరిజం అయితే వారికి అనువుగా ఉంటుందన్నారు. తూర్పు కనుమలు, పచ్చని కొండలు, లోయలు అన్నింటినీ హెలికాప్టర్‌లో పర్యటిస్తూ వీక్షించడం ఒక ప్రత్యేక అనుభూతి అని, దీనికి మంచి ఆదరణ ఉంటుందని భావిస్తున్నామన్నారు. సుమారుగా అర గంట వుండే ఈ ప్రయాణానికి ఒక వైపు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు వసూలు చేసే ఆలోచన ఉందన్నారు. విశాఖ నుంచి వెళ్లే ప్రయాణికులు అరకులో దిగిపోయి, అక్కడ బొర్రా గుహలు, అరకులోయ, జలపాతాలు అన్నీ చూసుకొని తిరుగు ప్రయాణంలో ఎలా కావాలనుకుంటే అలా తిరిగి విశాఖపట్నం చేరుకోవచ్చునన్నారు. హెలికాప్టర్‌లో అరకు వెళ్లేవారికి కావాలనుకుంటే పర్యాటక శాఖ ద్వారా వసతి సౌకర్యాలు కల్పించే ప్రణాళిక కూడా ఉందన్నారు. కొద్దిరోజుల్లోనే ఈ ప్యాకేజీ వివరాలు వెల్లడిస్తామన్నారు.

విశాఖలోనే ధర తక్కువ

గోవా, బాంబే, ఢిల్లీ, హైదరాబాద్‌లలో హెలీ టూరిజం ఉందని, అన్నిచోట్ల ప్రయాణికుల డిమాండ్ మేరకు నడుపుతున్నారని వీసీ బసంత్‌కుమార్ వివరించారు. ఏ నగరంలోను ప్రతి రోజూ హెలికాప్టర్ నడపడం లేదని, పర్యాటకులు ఎక్కువగా వచ్చే సీజన్లలోను, డిమాండ్ ఉన్నపుడు నడుపుతున్నారని, విశాఖలోను ఆ విధంగానే చేస్తామన్నారు. ఇతర దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ వసూలు చేస్తున్న రూ.2,500 ధర చాలా తక్కువ అని వివరించారు.

త్వరలో టీయూ-142 టికెట్ ధర పెంపు

టీయూ-142 మ్యూజియానికి మరిన్ని హంగులు సమకూరుస్తున్నామని, ప్రతి సందర్శకునికి ఆడియో హెడ్ ఫోన్ ఇస్తామని, ప్రతి జోన్ ప్రత్యేకతలను ఎవరూ చెప్పాల్సిన అవసరం లేకుండా, నచ్చిన భాషలో (తెలుగు, హిందీ, ఇంగ్లీష్) వినుకుంటూ వెళ్లవచ్చునన్నారు. ఈ నేపథ్యంలో టికెట్ రేటు పెంచే అవకాశం ఉందన్నారు.

ఆదివారం ప్రత్యేకం

కోఢీ అంటే కోట్లు

జిల్లాలో ప్రారంభమైన పందాల హడావిడి

» సంక్రాంతి నుంచి దాదాపు ఆరు నెలలపాటు సందడి

» ఇప్పటికే ప్రత్యేక శిక్షణతో రాటుదేలిన పందెం కోళ్లు

» బరిలో దిగే పుంజుల శిక్షణ కూడా ఓ కళే

» ఆహారం నుంచి వ్యాయామం వరకు ఓ పద్ధతి

» నెలకు ఖర్చు రూ.15 వేలు ఆపై మాటే

» వేల నుంచి లక్షల్లో పలికే కోళ్ల ధరలు

» జాతి, రంగు, రకాన్ని బట్టి డిమాండ్



కాకిడేగ



'రణ క్షేత్రంలో అడుగుపెడితే విజయమే లక్ష్యం. గెలవాలి లేదా వీర మరణం పొందాలి'...ఇది యుద్ధ నీతి. కోళ్ల పందాల సందర్భంలో ఈ నీతి స్పష్టంగా కనిపిస్తుంది. బరిలో దిగిన రెండు కోళ్లు తుదికంటా పోరాడుతాయి. వాటి మధ్య వ్యక్తిగత శత్రుత్వం లేకపోయినా వేలాదిమంది జనం ఉత్సాహం, వారు చేసే గోల, అరుపులు, కేకలతో తమకు తెలియకుండానే పౌరుషాన్ని ప్రోది చేసుకుని యుద్ధక్షేత్రంలో విజృంభిస్తాయి. చివరికి ఒకటి ప్రాణాలైనా కోల్పోతుంది లేదా తోకముడిచి పారిపోతుంది. దీంతో యుద్ధం ముగిసినట్టే. కానీ ఈ యుద్ధం కోసం కోట్ల రూపాయలు చేతులు మారడమే పందాల్లో విశేషం. సంక్రాంతి సమీపిస్తోంది. జిల్లాలో కోడిపందాల హడావుడి ప్రారంభమైంది. సంక్రాంతితో ప్రారంభమయ్యే తీర్థాలన్నింటా రంజుగా పందాలు జరుగుతాయి. ఏడాదికోసారి దాదాపు ఆరు నెలలపాటు సాగే కోడి పందాల కోసం సంక్రాంతికి ఆరు నెలల ముందు నుంచి పందెం రాయుళ్లు కసరత్తు ప్రారంభిస్తారు. పందెం కోళ్ల ఎంపిక నుంచి వాటి పెంపకం వరకు ఓ ప్రత్యేక విధానం కొనసాగుతుంది.




కాకినెమలి

చోడవరం/గోపాలపట్నం, జనవరి 6: జిల్లాలో కోడిపందాల హడావుడి ప్రారంభమైంది. గడచిన ఆరు నెలల నుంచి చడీచప్పుడు లేకుండా పెంపకందార్ల వద్ద శిక్షణ పొంది రాటుదేలిన పందెం కోళ్లు బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాయి. పందెంరాయుళ్ల రణనినాదం కోసం ఎదురు చూస్తున్నాయి. కోడి పందాలు గరిష్టంగా రెండు గంటల్లో ముగుస్తాయి. కత్తిపందాలైతే కేవలం ఐదు, పది నిమిషాల్లో ముగిసిన సందర్భాలుంటాయి. కానీ ఈ నిమిషాల పందెంలో కోట్ల రూపాయలు చేతులు మారడమే ఇందులోని విశేషం. భారీ ఆర్థిక వ్యవహారంగా సాగడం వల్లే కోడి పందాలకు అంత క్రేజ్. కోట్ల రూపాయల జూదం కాబట్టే పందెం రాయుళ్లు ఆరు నెలల ముందు నుంచే పందెం కోళ్లకు శిక్షణ ఇవ్వడంలో తలమునకలై ఉంటారు. పందెం కోసం సర్వశక్తులూ ఒడ్డేలా కోడిని తీర్చిదిద్దుతారు. జిల్లాలో కోడి పందాల హడావుడి నేపథ్యంలో అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

పందెం పుంజులు...రకాలు

సాధారణంగా పందెం కోడి పుంజులు చూడగానే ఆకట్టుకునే రీతిలో ఉంటాయి. శారీరక దృఢత్వం, ఆకారం, రంగు, ఎత్తు, తోక, ఈకలు...ఇలా వివిధ గుణగణాలను బట్టి పందెం కోళ్లను ఎంపిక చేస్తారు. సవల, నల్లసవల, తెల్లసవల, నెమలి సవల, కోడిసవల, పక్షిసవల, డేగ, నెమలిడేగ, కోడి డేగ, గట్టిడేగ, చింతపిక్కరంగుడేగ, కోడి నెమలి, నెమలి, మైల, కాకి, గట్టికాకి, సుద్ధకాకి, కోడి కాకి, నెమలికాకి, కుసునలుపుకాకి, పచ్చకాకి, పూల, పింగళి, కోడిసవల, నెమలికుచ్చు సలవ, సేతువ, తెల్లసేతువు, నల్లబొట్ల సేతువు, పీల, డేగ పర్ల, నల్లపాశ, పెట్టమారి, గేరువ, చిక్కని గేరువ, పండు గేరువ, ఇటుక గేరువ, అబ్రసు, రసంగి, పువల, తెల్లపువల, భోగ, కొత్తభోగ తదితరాలు సాధారణ రకాలు. పందెం కోళ్లలో ఎరుపురంగు దాన్ని డేగ, నీలం రంగులో ఉంటే కాకిగా పిలుస్తారు. పుంజు మెడవద్ద పసుపు రంగులో ఉండి ఇతర భాగం తెల్లరంగులో ఉంటే తెల్లసవలగా, నల్లరంగులో ఉంటే నల్ల సవలగా గుర్తిస్తారు. బంగారు వర్ణంలో ఉండే కోడిన పచ్చకాకిగా పిలుస్తారు. కొన్ని కోళ్ల ఈకలు డేగ ఈకల్లా ఉండడంతో వాటిని డేగగా పిలుస్తారు. కొన్ని కోడి ఈకలు నెమలి తోకను పోలి ఉండడం విశేషం. వీటిలో ప్రధానమైన రకాలుగా పచ్చకాకి, కాకి, మైల రకాలు పేరొందాయి. ఇక చూడడానికి కోడిపెట్ట ఆకారంలో ఉండే పుంజులను పెట్టమారి అంటారు.






పుంజులకు ఆహారం తినిపిస్తున్న శిక్షకులు



తెల్లసవల రకం పుంజు



అబ్రసు రకం పుంజు



డేగ రకం కోడిపుంజు

పందెం కోళ్ల పెంపకం ఓ కళ

పందెం కోళ్లను పెంచడం ఓ కళ. వీటికి ఇచ్చే ఆహారం ఎంతో బలవర్ధకమైనది. వ్యాయామం చాలా ముఖ్యం. తొలిరోజుల్లో దంపుడు బియ్యం, రాగులు, గంట్లు, మినపపప్పు, శెనగపప్పు, గోధుమలు కలిపిన ఆహారాన్ని పెట్టి శరీరాన్ని దృఢంగా మార్చి వాటిని క్రమంగా ఎదగనిస్తారు. పందెం దగ్గర పడుతున్నకొద్ది ఇచ్చే ఆహారం పూర్తిగా మార్చుచేసి మరింత బలవర్ధకమైన ఆహారం (జీడిపప్పు, బాదం వంటివి) అందిస్తారు. నాలుగు రోజులకోసారి స్నానం చేయిస్తారు. పందెం కోళ్లకు రోజూ వ్యాయామం తప్పనిసరి. నోట్లో నీరుకొట్టి కఫాన్ని బయటకు రప్పిస్తారు. తరవాత గుడ్డు తెల్లసొన తినిపించి అరగంటపాటు పరిగెత్తిస్తారు. ఆ తర్వాత మళ్లీ నోట్లో నీళ్లుకొట్టి కఫాన్ని బయటకు రప్పిస్తారు. ఇలా చేయడం వల్ల పందెం కోడి వేగంగా అలసి పోకుండా ఎక్కువ సేపు పోరాడుతుందని అంటారు. ఈ ప్రక్రియ తర్వాత కొంత విశ్రాంతి ఇచ్చి జీడిపప్పు, బాదంపప్పు, ఎండు ద్రాక్ష, ఎండు ఖర్జురం, నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, గసగసాలు కలిపి గుండగా దంచిన ముద్దను కోడి పుంజులతో తినిపిస్తారు. ఆహారం తీసుకున్న రెండుగంటల తర్వాత చెరువు, వాగులో ఈతకొట్టిస్తారు. ఈత తరువాత విశ్రాంతి ఇస్తారు. సాయంత్రం కుంకుడు, యూకలిప్టస్, వెదురు ఆకులు కలిపి నూరిన మిశ్రమాన్ని నీటిలో వేసి వేడిచేసి ఆ నీటితో కోడికి స్నానం చేయిస్తారు. తరువాత ఓ మట్టిపిడత పొయ్యిలో ఉంచి దానికి గుడ్డచుట్టి ఆ వేడిగుడ్డతో కోడి తలకు, వెన్నుకు, ఒంటికి, కాళ్లకు మసాజ్ చేస్తారు. వ్యాయామం వల్ల కోడి ఒంట్లో ఎక్కడైనా నొప్పులు ఉంటే ఈ మసాజ్‌తో పోతాయి. రాత్రికి కూడా కోడికి చక్కని ఆహారం అందిస్తారు. ఈ ఆహారంతోపాటు వారానికి రెండుసార్లు సాధారణ ఆహారం, నువ్వులు, పసుపు కలిపిన మంచి ఆహారం పెట్టి విశ్రాంతి ఇస్తారు. దీనివల్ల కోడి ఒంట్లో ఉన్న కొవ్వు తగ్గేలా జాగ్రత్తలు తీసుకుంటారు. పందెం కోళ్లకు శిక్షణ ఇచ్చే వారికి రోజువారీ వేతనంగా రూ.500 నగదు, భోజన వసతి సదుపాయం కల్పిస్తుంటారట. మంచి ఆదాయం ఉండడంతో చాలామంది పందెం కోళ్ల పెంపకాన్ని కూడా ఓ వృత్తిగా స్వీకరిస్తున్నారు.

కోడి గురించి తెలిపే కుక్కుట శాస్త్రం

కోడి గురించి తెలుసుకునేందుకు కుక్కుట శాస్త్రం ఉంది. ఇందులో కోడి రకాలు, వాటి గుణగణాలు, పోరాటతత్వం ఉంటాయి. పందాలకు వెళ్లేవారు చాలా మంది ఈ శాస్త్రంలో విషయాలు పరిగణనలోకి తీసుకుని పోటీలకు వెళ్తుంటారంటే దీని ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు. ఏ రకం పుంజు పోరాట లక్షణాలు ఏమిటి, ఏ రకం పుంజుపై ఏ రకం పుంజును బరిలోకి దించితే విజయం సాధ్యమవుతుంది తదితర అంశాలు కోడి శాస్త్రంలో ఉన్నట్లు చెబుతారు. పందానికి వెళ్లేముందు తిథి, నక్షత్రాలు కూడా గమనిస్తారు.



నల్లసవర రకం పుంజులు



కక్కెరజాతి కోడి పుంజు




కాకి జాతి కోడిపుంజు



డింకీ...కత్తి పందాలు


కోడి పందాలు సాధారణంగా రెండు రకాలుగా నిర్వహిస్తారు. ఒకటి కత్తి పందెం. రెండోది డింకీ పందెం. కత్తిపందెంలో కోడికాళ్లకు కత్తులు ఉంటాయి. కత్తిదెబ్బలు కాచుకుని పోరులో నిలిచిన కోడి విజేతగా నిలుస్తుంది. సాధారణంగా ఈ పోరు కొన్ని నిమిషాల్లోనే ముగుస్తుంది. పోరులో ఏదో ఒక పుంజు కత్తిదెబ్బకు నేలకొరుగుతుంది. ఫలితం వేగంగా వస్తుందని పందెం రాయుళ్లు ఎక్కువగా కత్తి పందాలవైపే మొగ్గు చూపుతుంటారు. డింకీ పందెం కోడి సామర్థ్యంపైనే పూర్తిగా ఆధారపడి ఉంటుంది. రెండు కోళ్లు శక్తివంచనలేకుండా పోరాడుతాయి. చివరి వరకు నిలిచేది విజేత అవుతుంది. సంక్రాంతి రోజుల్లో ఈ రెండు పందాలే ఎక్కువగా జరుగుతాయి. కార్యక్షేత్రంలో ఒకే స్థాయి పుంజులు పోరాడుతాయి. కత్తిపందాల్లో కంటే డింకీ పందాల్లో పాల్గొనే కోళ్లు బలంగా, దృఢంగా ఉంటాయి. కత్తి పందెమా, డింకీ పందెమా అన్నది కోడి యజమాని ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. రెండు మూగజీవాల మధ్య అమానుష పోటీని నెలకొల్పి వినోదించడం నేరం. పైగా కోట్లలో బెట్టింగ్ జరుగుతున్నందున ఇదో జూదం కావున కోళ్ల పందాలను నిషేధించాలన్న ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి.



నీటిలో ఈత కొట్టిస్తున్న దృశ్యం

లక్షల్లో ధర


పందెం పుంజు జాతి, రకం, పోరాట పటిమ ఆధారంగా వీటి ధర వేల నుంచి లక్షల్లో పలుకుతుంది. ఒక్కో పందెం పుంజు కనీసం రూ.5 వేల నుంచి రూ.50 వేల మధ్య పలుకుతుంది. కొన్ని రకాల ధర లక్షల్లో కూడా ఉంటుంది. పందెం కోడి వయసు కనీసం ఏడాది ఉండాలి. ఇలా ఏడాదిపాటు పందెం కోడిని పెంచాలంటే భారీగానే ఖర్చు చేయాలి. అందుకే వీటి ధర కూడా భారీగానే ఉంటుంది.



పెంచుతారు... అమ్ముతారు

పందెం కోళ్ల విషయంలో రకరకాల విధానాలు ఉంటాయి. కొందరు స్వయంగా మనుషులను పెట్టి కోళ్లను పెంచుతారు. మరికొందరు సంక్రాంతి ముందు పందెం కోళ్లను కొనుగోలు చేస్తుంటారు. విశాఖలోని పలు ప్రాంతాల్లో పందెం కోళ్ల పెంపకందారులు ఉన్నారు. వీరి వద్దకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి అనేక మంది వచ్చి ఈ పుంజులను కొనుగోలు చేస్తుంటారు. కోడిపుంజు రకం, వాటి సామర్థ్యం బట్టి ధర నిర్ణయించి అమ్మకం జరుపుతారు. సంక్రాంతితో ప్రారంభమై జూలై నెలాఖరు వరకు కోడిపందాలు జరగడం ఆనవాయితీ కావడంతో చాలామంది పెంపకందారులు సుశిక్షితులైన సైనికుల్లా పెంపకాన్ని చేపడుతుంటారు.

సినిమా గైడ్



- **సారథి :** విమ్యాక్స్-3, మౌర్య (గోపాలపట్నం)
- **శ్రీ చిలుకూరి బాలాజి :** శ్రీలీలామహల్
- **అమెజాన్ అడ్వెంచర్ (తెలుగు) :** విమ్యాక్స్-2, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టూ కంట్రీస్ :** జోతి
- **ప్రోజెక్ట్ :** శ్రీలీలామహల్, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **ఒక్క క్షణం :** విమాక్స్-1, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **హలో :** మెలోడి, సంగం, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **MCA :** జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **ఖాకి :** వెంకటేశ్వర స్క్రీన్-2
- **టైగర్ జిందగీ హై (హిందీ) :** రమాదేవి
- **జవాన్ :** వి-మాక్స్-2
- **నీ ప్రేమే నా ప్రాణం :** గోకుల్

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం	36	గోరుచిక్కుడు	26
ఆగాకర	60	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	34
చిలకడదుంప	18	కాకరకాయలు	28
ఆనప	12	పచ్చి బఠాణి	48
అరటికాయ (పె)	5	పొటల్స్	54
అరటికాయ (చి)	4	పొట్లకాయ	12
బీరకాయలు	46	బంగాళాదుంపలు	8
బెండకాయలు	36	ఉల్లిపాయలు	42
బరబాటి	28	ఉల్లిపాయలు (కర్నూలు)	40
బీన్స్	36	టమాటా	10
బీన్స్‌పిక్కలు	60	టమాటా(హైబ్రీడ్)	10
బీట్‌రూట్	20	మునగకాయలు (కిలో)	70
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	22	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	30	చిక్కుడు	52
క్యారట్	36	దేవుడు చిక్కుడు	26
క్యాబేజీ	12	పచ్చిబఠాని	46
క్యాబేజీ (అరకు)	16	వెల్లుల్లి	42
కాప్సికమ్	34	కాలీఫ్లవర్	12
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	28
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	22
కీరదోస	16	మిర్చి (బజ్జీ)	34
		ముల్లంగి	16

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	104.00	90.00
విత్ స్కిన్	151.00	140.00
స్కిన్ లెస్	172.00	150.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

274 కిలోల గంజాయి స్వాధీనం

- కారు ప్రమాదానికి గురవడంతో గుట్టురట్టు
- పోలీసులు అదుపులో కారుడ్రైవర్
- మరో నిందితుడు పరారీ

గోపాలపట్నం/ పెందుర్తి, జనవరి 6 : నగరంలోని నరవ గ్రామ శివారులో శనివారం మధ్యాహ్నం ఒక కారులో తరలిస్తున్న 274 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న యువకుడు పరారవగా, డ్రైవర్‌ను పెందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

సబ్బవరం నుంచి షీలానగర్ వైపు వెళుతున్న కారు శనివారం మధ్యాహ్నం జెర్రిపోతులపాలెంలో ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే కారు ఆపకుండా వెళ్లిపోవడంతో స్థానికులు వాహనాన్ని వెంబడించారు. ఈ క్రమంలో కారు వేగంగా నడపడంతో నరవ గ్రామ శివారులోని గోదావరి వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద ఎదురుగా వస్తున్న మినీ వ్యాన్‌ను ఢీకొంది. ఘటనా స్థలానికి స్థానికులు చేరుకుని ప్రమాదానికి కారణమైన కారును



ప్రమాదానికి గురైన కారు

పరిశీలిస్తుండగా అందులో భారీగా గంజాయి ప్యాకెట్లు కనిపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న ఒక యువకుడు అక్కడ నుంచి పరారవగా, వాహనం నడుపుతున్న వ్యక్తిని పట్టుకున్న స్థానికులు పెందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ మురళి, ఎస్ఐ రామారావు, అప్పలరాజు అక్కడకు చేరుకుని కారులో పరిశీలించగా 274 కిలోలకు పైగా బరువు వున్న 137 గంజాయి ప్యాకెట్లు ఉన్నాయి. కారుకు కృష్ణా జిల్లాలో రిజిస్టర్ అయిన నంబర్ ప్లేట్ ఉండగా, వాహనం లోపల కేరళ రిజిస్ట్రేషన్‌తో ఉన్న మరో నంబర్ ప్లేటును కూడా పోలీసులు గుర్తించారు. కారు డ్రైవర్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన అవినాష్(23)గా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గంజాయి తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నారు. సీఐ మురళి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ. 40 లక్షల రడీమేడ్ దుస్తుల పట్టివేత

- పన్నులు కట్టకుంటా దిగుమతి చేసిన వ్యాపారులు
- పన్ను, జరిమానా రూపంలో రూ.ఆరు లక్షల వసూలు

విశాఖపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కోల్‌కతా నుంచి పన్నులు చెల్లించకుండా తరలిస్తున్న రడీమేడ్ దుస్తుల బ్యాగులను విశాఖ రైల్వేస్టేషన్‌లో శనివారం పన్నులశాఖ అధికారులు పట్టుకున్నారు. కోల్‌కతా నుంచి రైలులో వ్యాగన్ ద్వారా వచ్చిన 75 బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.40 లక్షలు వుంటుంది. బిల్లులు వున్నప్పటికీ పన్నులు చెల్లించకపోవడంతో స్టేషన్‌లో పార్శిల్ కార్యాలయం, ప్లాట్‌ఫారంపై వీటిని గుర్తించారు. రడీమేడీ బ్యాగులు విలువ కట్టి ఐదుశాతంపన్నుతోపాటు అంతే విలువను జరిమానా విధించారు. విలువ మదింపుచేసి సుమారు రూ.ఆరులక్షలు పన్నును సంబంధిత వ్యాపారుల నుంచి వసూలు చేశారు. కాగా బ్యాగులు పట్టుకునే ప్రయత్నంలో పన్నుల శాఖాధికారులతో కొందరు వ్యాపారులు వాగ్వా



అధికారులతో వ్యాపారుల వాగ్వాదం

దానికి దిగారు. అయినా అధికారులు ససేమిరా అని సరుకు స్వాధీనం చేసి పన్ను, జరిమానా విధించారు. డాబాగార్డెన్స్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదనరెడ్డి నేతృత్వంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రడీమేడ్ వ్యాపారులకు మధుసూదనరెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. జీఎస్టీ అమలులో వచ్చినందున ఎక్కడ సరుకు కొనుగోలు చేస్తే అక్కడే పన్నులు చెల్లించాలని సూచించారు. కాగా, సంక్రాంతి సీజన్ కావడంతో రడీమేడ్ బట్టలు ఎక్కువగా దిగుమతి చేస్తున్నందున రైల్వేస్టేషన్‌లో నిఘా ముమ్మరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. షిఫ్ట్‌ల వారీగా అధికారులు తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

నాలుగు మృతదేహాలకు ముగిసిన పోస్టుమార్టం

- రాజేశ్వరరెడ్డి స్వగ్రామం కనిగిరికి తరలింపు

మహారాణిపేట, జనవరి 6 : నగరంలోని ఆరిలోవలో ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబ సభ్యులు రాజేశ్వరరెడ్డి, సౌమ్య దంపతులతో పాటు ఇద్దరి పిల్లలకు శనివారం ఉదయం కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కుటుంబం గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే.

సౌమ్య తరపున బంధువులు శుక్రవారం విశాఖకు చేరుకోగా, అదే రోజు రాత్రి



మృతదేహాలు తరలిస్తున్న దృశ్యం

రాజేశ్వరరెడ్డి సోదరుడు శ్రీనివాసరెడ్డి ఎవరికంటా పడకుండా కొందరు సహాయంతో పోలీసుల వద్దకు వెళ్లగా శవపంచనామా నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం మృతదేహాలకు వారి స్వగ్రామం ప్రకాశం జిల్లా కనిగిరికి తరలించారు.

రోడ్డుపై అంబులెన్స్ దగ్ధం

మహారాణిపేట, జనవరి 6 : కోస్టల్ బ్యాటరీ జంక్షన్ వద్ద ఓ ప్రైవేటు ఆస్పత్రి అంబులెన్స్ లోపల భాగంలో మంటలు చెలరేగి అగ్నికి ఆహుతైంది. ఆ సమయంలో అంబులెన్స్ డ్రైవర్ వాహనాన్ని నిలిపి టీ తాగేందుకు బయటకు వెళ్లాడు. వాహనం పూర్తిగా దగ్ధమైంది. విద్యుదాఘాతం కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. వాహనాన్ని నెల రోజుల క్రితమే కొనుగోలు చేసినట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదం కారణంగా సుమారు రూ.20 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పోలీసులు క్లూసు టీంలు వచ్చి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.



దగ్ధమైన అంబులెన్స్ వాహనం

ఏడుగురికి జైలు శిక్ష

ఆనందపురం జనవరి 6 : ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికిన ఏడుగురికి జైలుశిక్ష పడినట్టు ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ సోమరాజు శనివారం తెలిపారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మండలానికి చెందిన ఏడుగురు రెండవ పర్యాయం పట్టుబడడంతో ఒక్కొక్కరికి రెండు రోజులు చొప్పున జైలుశిక్షతో పాటు రూ.రెండు వేల జరిమానా విధిస్తూ భీమిలి మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

సంక్షిప్తం

ఘనంగా డైట్ ఉత్సవ్



విజేతలకు బహుమతులు అందిస్తున్న మంత్రి అయ్యన్న

అనకాపల్లిటౌన్, జనవరి 6: యువత తమ ఆలోచనలకు పదును పెట్టాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్న డైట్ ఉత్సవ్-2018 రెండో రోజు శనివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా డైట్ యాజమాన్యం విద్యార్థుల కోసం రూపొందించిన యాప్‌ను మంత్రి ఆవిష్కరించారు.

4.9 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

ఆనందపురం జనవరి 6 : మండలంలోని బోని గ్రామంలో ఉన్న మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ రైస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు శనివారం దాడి చేసి 4.9 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. విజిలెన్స్ ఎస్పీడి.కోటేశ్వరరావు ఆద్వర్యంలో దాడులు నిర్వహించారు. బియ్యానికి సంబంధించి మిల్లు యజమానులు బండారు అప్పలగణేష్, బండారు శ్రీనివాసరావు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో అక్రమ నిల్వలుగా గుర్తించి సీజ్ చేసి కేసును నమోదు చేసినట్టు ఎస్పీ కోటేశ్వరరావు తెలిపారు. వీటితో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న వ్యాన్ కూడా సీజ్ చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ మల్లికార్జునరావు, తహాశీల్దార్ సుమబాల, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



సీతంపేట, జనవరి 6 : ఆశీల్‌మెట్ట ఫ్లై ఓవర్ కింద గల ఓ వైన్ షాపు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద గల దుర్గాబార్ వద్ద శనివారం మధ్యాహ్నం ఓ వ్యక్తి నెమ్మదిగా నడిచి వచ్చి పడుకున్నాడు. కొద్దిసేపటి అతడిలో చలనం లేకపోవడంతో స్థానికులు విషయాన్ని చేరవేయడంతో ద్వారకా ఎస్ఐ మధుసూదనరావు వచ్చి పరిశీలించారు. అతడు మృతి చెందినట్టు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. కొద్ది రోజులుగా మద్యం తాగి అక్కడే ఉండేవాడని స్థానికంగా ఉండే వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు.మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ద్వారకా పోలీసు స్టేషన్ లేదా సీఐ రాంబాబు ఫోన్ 9440904332, ఎస్ఐ మధుసూదనరావులో సంప్రదించాలని పోలీసుల కోరారు.



జ్యోతి ప్రజల్వన చేసి యువజనోత్సవాన్ని ప్రారంభిస్తున్న కె.సత్యవరప్రసాద్, లావు రత్తయ్య తదితరులు... పక్కన విద్యార్థినుల నృత్య ప్రదర్శన


గ్రాడ్యుయేట్ విద్యార్థినుల ఆనందహేల

యువత కేరింత

అట్టహాసంగా విజ్ఞాన్ యువజనోత్సవం ప్రారంభం

అగనంపూడి, జనవరి 6: విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ విజ్ఞాన్ యువతరంగ్-2018 ఫెస్టివల్ శనివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమైంది. విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా వివిధ అంశాలో పాల్గొని కేక పుట్టించారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచనలను పెంపొందించాలనే లక్ష్యంతో విజ్ఞాన్ యాజమాన్యం ఏటా మాదిరిగానే ఈసారి చేపట్టిన యువతరంగ్-2018 ఫెస్టవల్‌కు రాష్ట్రంలోని సుమారు 50 ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా త్రోబాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెన్నికాయిట్, క్రికెట్, ముగ్గులు, సాంస్కృతిక ప్రదర్శనలు, పెయింటింగ్ వంటి పోటీల్లో విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొని తమ జోష్‌ను ప్రదర్శించారు. పాశ్యాత్య, శాస్త్రీయ, ఆధునిక నృత్యాలతో విద్యార్థులు కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. ఈ ఫెస్ట్‌కు విద్యార్థులే నాయకత్వం వహించడంతో పాటు తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులకు అన్ని వసతులను కల్పించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

యువతరంగ్ -2018 వేడుకుల్లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2017లో ఇంజనీరింగ్ పూర్తిచేసి అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథులు బంగారు, వెండి పతకాలను బహూకరించి సత్కరించారు. అనంతరం విజ్ఞాన్ అధినేత రత్తయ్య మాట్లాడుతూ గత ఏడాది సుమారు 1,150 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, బీఫార్మసీలో ఉత్తీర్ణులయ్యారని, వీరిలో సుమారు వెయ్యి మంది ఉద్యోగాలు సాధించారన్నారు.

సందడి చేసిన సినీ నటులు

ఫెస్ట్‌లో భాగంగా శనివారం రాత్రి సినీ హీరో సందీప్ కిషన్‌తో పాటు నటుడు హర్షవర్ధన్ (అమృతం ఫేమ్), దర్శకుడు అనీల్ ముళ్లపూడి, గాయకుడు ధనంజయ్ సందడి చేశారు. విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తూ ఉల్లాసంగా... ఉత్సాహంగా గడిపారు.


హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి యువతరంగ్‌లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. త్వరలో 'మనసుకు నచ్చింది' చిత్రం విడుదలకు కానున్నదని... యువత ఆదరించాలని కోరారు. అనీల్ ముళ్లపూడి మాట్లాడుతూ తాను విజ్ఞాన్ కళాశాలలో ఇంజనీరింగ్ చదవడం వల్లే తెలుగు సినిమాలకు దర్శకత్వం వహించే అవకాశాల లభించాయన్నారు. విద్యార్థులు కృషి పట్టుదల సాధించాలన్న తపనను అలవర్చుకోవాలన్నారు. హర్షవర్ధన్ మాట్లాడుతూ తాను విశాఖ వాసినేనని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ధనంజయ్ మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యార్థులను చూస్తుంటే తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన హుషారైన గీతాలు ఆలపించడమే కాకుండా స్టెప్పులేసి అందరిలో హుషారును రెట్టింపు చేయడంతో విజ్ఞాన్ ప్రాంగణం మార్మోగిపోయింది. అనంతరం అతిథులను విజ్ఞాన్ చైర్మన్ లావు రత్తయ్య ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థులు రూపొందించిన 'అల' చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం అదరహో..అనిపించేలా సాగాయి.



సాంస్కృతిక ప్రదర్శనను వీక్షిస్తున్న సందీప్ కిషన్, రత్తయ్య తదితరులు


గ్రాడ్యుయేషన్ డే గురుతుగా...

మంచి ప్రోత్సాహన్ని ఇచ్చింది



'విజ్ఞాన్' ఇచ్చిన పోత్సాహంతో బాగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని అనుకున్నాను. 87.4 శాతం మార్కులు సాధించి గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం ఎంటెక్ చేస్తున్నాను. చదువు పూర్తిచేసి మంచి ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

-ఎస్.దీపిక, ఈఈఈ విద్యార్థిని

చాలా ఆనందంగా ఉంది..




గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. ఎంతో కష్టపడి చదివి 88 శాతం మార్కులతో పాసయ్యాను. కళాశాలకే టాపర్‌గా నిలిచాను. ప్రస్తుతం ఎంబీఏ చేస్తున్నాను. అధ్యాపకులు, తల్లిండ్రుల ఇచ్చిన పోత్సాహం మర్చిపోలేనిది.

-శుభమ్ బిశ్వాల్ మెకానికల్ విద్యార్థి

వ్యవసాయ పరిశోధనలను వృద్ధి చేయండి

సాంకేతిక సైన్స్ ఉత్సవ్‌లో ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

కొమ్మాది, జనవరి 6: ప్రస్తుత సమాజంలో అనునిత్యం కొత్త సమస్యలు, సవాళ్లు ఎదురవుతున్నాయని... వాటిని అధిగమించడానికి విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం వారిలోని సృజనాత్మకతకు అర్థం పడుతోందని ఏయూ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం పీఎంపాలెంలోని సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే సాంకేతిక, సైన్స్ ఉత్సవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి విద్యార్థులకు చదివేందుకు కావాల్సిన అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని... కేవలం సాధించాలనే పట్టుదల ఉంటే మీ నుంచే నోబుల్ గ్రహీతలు పుట్టుకొస్తారని... ఆ దిశగా ప్రయత్నించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సైన్స్ మానవ జీవితంతో ముడిపడి ఉందని... సైన్స్ లేనిదే టెక్నాలజీ లేదని... కాబట్టి సైన్స్‌కు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. వ్యవసాయం సైతం సైన్స్ పైనే ఆధారపడి ఉందని, వ్యవసాయం చేయకుంటే మన మనుగడే ప్రశ్నార్థకమని... అందువల్ల సైన్స్‌ను ఉపయోగించి వ్యవసాయాన్ని వృద్ధిలోకి తెచ్చేందుకు పరిశోధనలు చేయాలన్నారు.


విద్యార్థుల ప్రాజెక్టులను తిలకిస్తున్న రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

కళాశాల డైరెక్టర్ కేఎస్‌పీ రావ్ మాట్లాడుతూ మాట్లాడుతూ సైన్స్ నేర్చుకోవాలనే జిజ్ఞాస ఉండాలన్నారు. తాను ఆర్ట్స్ గ్రూప్ చదివానని, అయినప్పటికీ విద్యార్థి దశలోనే కాలింగ్ బెల్, ప్రాజెక్టర్ తయారు చేశానన్నారు. ప్రస్తుతం తల్లితండ్రులు తమ పిల్లల్లోని సృజనాత్మకను గుర్తించి ప్రోత్సహిస్తున్నారని... విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అభిలషించారు. అనంతరం రిజిస్ట్రార్ ఉమామహేశ్వరావును కేఎస్‌పీ రావ్, ప్రిన్సిపాల్ మురళీ, తదితరులు ఘనంగా సత్కరించారు.

ఈ టెక్నికల్ అండ్ సైన్స్ ఎక్స్‌పోలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు 85 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ఈసీఈ ఫైనలియర్ విద్యార్థులు రూపొందించిన బ్లూటూత్ ద్వారా యూఎన్‌వోకు అనుసంధానం చేసి ట్రాన్స్‌మీటర్ రిసీవర్‌కు సిగ్నల్స్ పంపి డ్రైవర్ రహిత వాయిస్ రికార్డింగ్ కారు నమూనా అందరినీ ఆకట్టుకుంది. అలాగే రోబోటిక్ ఆర్మ్, సునామి వార్నింగ్ సిస్టమ్, మొబైల్ ద్వారా వాటర్ లెవెల్ కంట్రోల్ సిస్టమ్, బ్లూటూత్‌తో లైట్లు, ఫ్యాన్‌లు మొబైల్ ద్వారా ఆన్ చేసుకునే ప్రాజెక్ట్, అడ్వాన్స్‌డ్ పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్, లేజర్ సెక్యూరిటీ అలారం తదితర ప్రాజెక్టులు ఆహూతుల మన్ననలు పొందాయి. ఈ కార్యక్రమంలో శీతమ్ ప్రిన్సిపాల్ ఘనశ్యామ్, సీఎస్ఈ హెచ్‌వోడీ రామాంజనేయులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


వాయిస్ రికార్డింగ్ కారు నమూనాతో..


సంప్రదాయ వంటకాన్ని తయారుచేస్తున్న విద్యార్థినులు

ఉల్లాసంగా ఐఐఏఎం సంప్రదాయ దినోత్సవం

ఎంవీపీకాలనీ, జనవరి 6: ఎంవీపీకాలనీలోని ఐఐఏఎం కళాశాలలో శనివారం ఉదయం కళాశాల విద్యార్థులు సంప్రదాయ దినోత్సవాన్ని ఉల్లాసంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల విద్యార్థులు తమ ఆచార సంప్రదాయలను ప్రతిబింబించే వస్త్ర ధారణతో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శోభనా ప్రవీణ్‌కుమార్, వాణి గన్నమని, కళాశాల కార్యదర్శి డాక్టర్ సుంకరి రవీంద్ర, సమతా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయారవీంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సూర్యతేజ, డైరెక్టర్ విజయా రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.


సరదాగా సెల్ఫీ దిగుతూ..

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
   Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జీటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్‌ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు

పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

ఆరోగ్య విశాఖ

... మొదటి పేజీ తరువాయి

తీసుకుంటారు...ఈ రెండింటినీ విశ్లేషించి ముందస్తుగా నాలుగు రోజుల డేటాను వెల్లడించనున్నారు. ఇందుకోసం ఇస్రో, పీసీబీ, ఆరోగ్య, రవాణా, పోలీస్, పరిశ్రమల శాఖలు కలిసి పనిచేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దీనికి సంబంధించి గత నెల అమరావతిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే కొంత సమాచారం సేకరించినందున త్వరలో ముందస్తు బులెటిన్లు విడుదల చేయనున్నారు. అంటే ముందస్తుగా గాలి స్వచ్ఛత, కాలుష్య తీవ్రతతో కూడిన బులెటిన్లు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. ఏఏ సమయాల్లో గాలిలో ధూళి కణాలు ఎక్కువగా వుంటున్నాయి? కాలుష్య తీవ్రత తదితర వివరాలను వుంచుతారు. తద్వారా గాలిలో స్వచ్ఛత పెంచే దిశగా ఏమైనా చర్యలు తీసుకోగలమా? అనే దిశగా అధ్యయనం చేస్తారు. గాలిలో ధూళికణాలు పెరగడానికి కారణాలు తెలుసుకుని తీవ్రత తగ్గించేందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవడానికి ఈ కసరత్తు ఉపకరిస్తుందని భావిస్తున్నారు.

పీసీబీ వెబ్‌సైట్‌లో రోజువారీ వివరాలు

నగరంలో పలుచోట్ల యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ యంత్రాలు వున్నాయి. నగర పాలక సంస్థ కార్యాలయం, ఏపీఐఐసీ, జ్ఞానాపురం, వన్‌టౌన్, పోర్టు పరిసరాలు, సిరిపురం, గాజువాక, ఫార్మాసిటీ తదితరచోట్ల పీఎం 2.5, పీఎం 10, కార్బన్, సల్ఫర్, ఇతర వాయువుల తీవ్రత నమోదవుతుంది. ఈ వివరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పీసీబీ వెబ్‌సైట్‌కు అప్‌లోడ్ చేస్తారు. ఏపీపీసీబీ, సెంట్రల్ పీసీబీ వెబ్‌సైట్‌లో వీటిని చూడవచ్చు. విశాఖలో పోర్టు కార్యకలాపాలు, ఇతర పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు, పెరిగిన వాహనాలు, భవన నిర్మాణాల వల్ల వాయు కాలుష్యం ఎక్కువగానే వుంటుంది. గతంతో పోల్చితే పోర్టు నుంచి వాయు కాలుష్యం తగ్గిందని పీసీబీ ఆన్‌లైన్ డేటా ద్వారా స్పష్టమవుతుంది. అయినా పోర్టు నుంచి వచ్చే కాలుష్యం ఇంకా తగ్గాలన్నది పీసీబీ అధికారుల అభిప్రాయం. దీనికితోడు నగరంలో వాహన కాలుష్యం కొత్త సవాల్‌గా చెబుతున్నారు. ప్రధానంగా పీఎం 2.5 ప్రస్తుతం పరిమితంగా వున్నా ఒక్కొక్కసారి ప్రమాదస్థాయిలో నమోదుకావడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సముద్రానికి ఆనుకుని వున్న విశాఖపై తేమగాలుల ప్రభావం ఎక్కువ. ఇంకా బౌల్ ఏరియా కావడంతో పరిశ్రమల మీదుగా గాలులు నగరంపైకి వస్తున్నాయి. దీంతో గాలిలో ఏమాత్రం ధూళి తీవ్రత పెరిగినా ఆ ప్రభావం నగరంపై పడుతుంది. ఏడాదికి ఆరేడు నెలలు నైరుతి దిశ నుంచి గాలులు నగరంపైకి వీస్తున్నందున పీఎం 2.5, పీఎం 10 తీవ్రత ఎక్కువగా వుంటుంది. కాగా గాలి స్వచ్ఛత, కాలుష్య తీవ్రతపై రోజువారీ వివరాలు రూపొందించాలని ప్రభుత్వం ప్రతిపాదించడంతో ఆయా శాఖల ప్రణాళికలు ఏమిటనేది చూడాలి.

పంటలు తగులబెట్టడంతో..

ఢిల్లీలో కాలుష్యానికి వాహనాల నుంచి వచ్చే పొగ ఒక కారణం. ఢిల్లీ పరిసరాల్లో పంజాబ్, హరియానా రాష్ట్రాల్లో వ్యవసాయ క్షేత్రాలను తగులబెడతారు. వేల ఎకరాల్లో నూర్పిడి తరువాత గడ్డిని తగులబెట్టడంతో పొగ ఢిల్లీపైకి వస్తోంది. అటువంటి సమస్య మన రాష్ట్రంలో కృష్ణా జిల్లాలో ఇటీవల తలెత్తింది. దీనిపై ప్రభుత్వం అప్రమత్తమైంది. అయితే విశాఖ జిల్లాలో పొలాల్లో నూర్పిడి తరువాత గడ్డి మంట వేయడం తక్కువ. అదే విషయాన్ని కొందరు అధికారులు గుర్తుచేస్తున్నారు. అయితే విశాఖ పరిసరాల్లో పలు రకాల వ్యర్థాలకు నిప్పుపెడతారు. టైర్లు కాల్చడం, పాత సామగ్రి సేకరించే కార్మికులు కొన్ని వస్తువులు కాల్చుతారు. ఇవి కూడా కాలుష్యానికి ఒక కారణం. దీనిపై కూడా అధికారులు దృష్టిసారించాలి.

నిత్యం ఆన్‌లైన్‌కు డేటా అప్‌లోడ్

- ఆర్.లక్ష్మినారాయణ, ఈఈ, ఏపీపీసీబీ

విశాఖ పరిసరాల్లో కాలుష్య తీవ్రతను ఎప్పటికప్పుడు తెలుసుకునే యంత్రాంగం కాలుష్య నియంత్రణ మండలికి వుంది. నగరంలో పలుచోట్ల, పారిశ్రామిక ప్రాంతాల్లో యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ యంత్రాలు వున్నాయి. వీటి నుంచి ఎప్పటికప్పుడు డేటా తీసుకుని పీసీబీ వెబ్‌సైట్‌కు అప్‌లోడ్ చేస్తున్నాం. గాలిలో స్వచ్ఛత, కాలుష్య కారకాల తీవ్రతను వెంటనే తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ డేటా ఆధారంగా కాలుష్య కారకాల్లో దేని తీవ్రత ఎక్కువగా వుంటుందో గుర్తించవచ్చు. తద్వారా తీవ్రతను తగ్గించే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. గాలిలో స్వచ్ఛత, కాలుష్యంపై ముందస్తు బులెటిన్‌లపై ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు ఆయా శాఖల మధ్య సమన్వయం అవసరం. అయితే దీనిపై మార్గదర్శకాలు రావలసి ఉంది.

ఆరోగ్య సూచీ

రాష్ట్రాభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. హ్యాపీ ఏపీ అంటే ప్రజలు ఆనందంగా వుండడమే కాదు....ఆరోగ్యంగా వుండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెబుతున్నారు. అందుకు వాతావరణం స్వచ్ఛంగా వుండాలని ఆయన సూచిస్తుంటారు. గాలి స్వచ్ఛత, కాలుష్య తీవ్రత తగ్గింపుపై దృష్టిసారించడమే తాజా నిర్ణయానికి ఒక కారణమని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. కాలుష్యం పెరగడం వల్ల ఉబ్బసం, చర్మ వ్యాధులు, కేన్సర్ వంటి రోగాలు ప్రబలుతాయని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. విశాఖ నగరంలో వన్‌టౌన్‌లో కాలుష్యం పెరగడం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మవ్యాధులు పెరుగుతున్నాయని పలువురు వైద్యులు ఇప్పటికే వెల్లడించారు. పరవాడ పరిసరాల్లో ఫార్మా కాలుష్యంతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. ఇవన్నీ ఆయా ప్రాంతాల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

ఆగని గంజాయి రవాణా

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

గంజాయి రవాణాను అడ్డుకునేందుకు పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం వుండడం లేదు. స్మగ్లర్లు రోజుకో ఎత్తుగడతో ఏజెన్సీ నుంచి గంజాయిని మైదాన ప్రాంతానికి తీసుకువస్తున్నారు. వాహనాల నంబర్ ప్లేట్లు మార్చి అధికారుల కళ్లు కప్పేస్తున్నారు. అయితే కొంతమంది అధికారులకు దీనిపై సమాచారం వున్నప్పటికీ ముందస్తు అవగాహన కుదరడంతో చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. గోపాలపట్నం సమీపంలో శనివారం ఒక వాహనంలో గంజాయి ప్యాకెట్లు బయటపడడంతో ఈ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఏజెన్సీలోని ఏడు మండలాల్లో గంజాయి ఎక్కువగా సాగవుతోంది. రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమంది వ్యాపారులు గిరిజన రైతులకు ఆర్థిక సహాయం అందించి గంజాయి సాగును ప్రోత్సహిస్తున్నారు. గంజాయిని కార్లు, ద్విచక్ర వాహనాల ద్వారా రహస్యంగా ఏజెన్సీ నుంచి బయటకు తరలిస్తున్నారు. నగరానికి చేరిన తర్వాత రైలు, బస్సు మార్గాల్లో వ్యాపారులు సూచించిన ప్రాంతాలకు కొరియర్లు సరకు తీసుకువెళ్లి అందజేస్తున్నారు. విద్యార్థులు, యువత ఎక్కువగా గంజాయి సేవించి అనారోగ్యానికి గురవుతున్నారు. మరి కొందరు నేరప్రవృత్తికి అలవాటు పడుతున్నారు. దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుండడంతో పోలీస్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా దృష్టిసారించారు. గంజాయి రవాణా నియంత్రణకు పకడ్బందీ నిఘా ఏర్పాటు చేశారు. ఏజెన్సీకి వెళ్లే వాహనాలతోపాటు తిరిగి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు వీలుగా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. అయితే అక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది గంజాయి స్మగ్లర్లతో మిలాఖత్ అయి తమవంతు సహకారం అందిస్తున్నారు. స్మగ్లర్లకు సహకరించారనే అభియోగంపై పాడేరు ఎక్సైజ్ సీఐతోపాటు గాజువాక ఏఈఎస్ ఒకరిపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదుచేసి వారిని విధుల నుంచి సస్పెండ్ చేయడం వారి మధ్య సంబంధాలను బట్టబయలు చేసినట్టయింది.

నెలవారీ మామూళ్లు

గంజాయి స్మగ్లర్లు తమ వ్యాపారానికి ఆటంకం కలిగించకుండా వుండేందుకు వీలుగా ఏజెన్సీతోపాటు సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే ఎక్సైజ్, పోలీస్ అధికారులకు నెలవారీ మామూళ్లు అందజేస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. గంజాయి వ్యాపారం మూడు పువ్వులు...ఆరు కాయలు అన్నచందంగా సాగుతుండడంతో స్మగ్లర్లు ఎంతైనా లంచం ఇచ్చేందుకు సిద్ధపడిపోతున్నారు. పని చేసిన కొద్దికాలంలో రిస్క్ తీసుకోవడం కంటే గంజాయి రవాణాను చూసీచూడనట్టు వదిలేస్తే కొద్దికాలంలోనే ఆర్థికంగా కుదురుకోవచ్చుననే భావనతో కొంతమంది అధికారులు, సిబ్బంది గంజాయి రవాణాకు తమ సహకారం అందిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా ఉన్నతాధికారులు తనిఖీలు చేస్తున్నట్టయితే రవాణాదారులకు ముందుగానే సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలు వున్నాయి. అలాగే గంజాయి రవాణా చేసే వాహనానికి ముందు పోలీస్, ఎక్సైజ్ సిబ్బందే రెండు బ్యాచ్‌లుగా ముందు వెళుతూ పట్టుబడకుండా తమ సహకారం అందిస్తున్నట్టు సమాచారం.

ఫలితమివ్వని స్పెషల్‌డ్రైవ్

ఏజెన్సీలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు వీలుగా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు గత ఏడాది నవంబర్ నెలలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. వందలాది ఎకరాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేశారు. రవాణా జరగకుండా వుండేందుకు వీలుగా నిఘా బృందాలపై కూడా ప్రత్యక్ష పర్యవేక్షణ వుండేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేశారు. అయితే కొద్దిరోజుల్లోనే ఆ వ్యవస్థ మూడునాళ్ల ముచ్చటగా మారిపోయింది. గంజాయి రవాణాకు అలవాటుపడిన కొంతమంది వ్యాపారులు దొంగ నంబర్ ప్లేట్‌లతో వాహనాలను ఏజెన్సీకి పంపించి గంజాయిని లోడింగ్ చేయిస్తున్నారు. పైకి కనిపించకుండా ఉండేందుకు వీలుగా పైన ఏదో ఒక సరుకుని నింపేస్తున్నారు. తిరిగి మైదాన ప్రాంతానికి వచ్చేప్పుడు ఆ నంబర్‌ప్లేట్ తీసేసి వేరొక నంబర్‌ప్లేట్‌ను అతికిస్తున్నారు. దీనివల్ల పోలీసులు, ఎక్సైజ్ అధికారుల్లో ఎవరైనా తమతో అవగాహన కుదుర్చుకోనివారు ఎదురైనా సులభంగా వారి కళ్లు కప్పి బయటపడుతున్నారు.



మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీ ముత్తంశెట్టి

నేడు మంత్రి లోకేశ్ పర్యటన

విశాఖపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం జిల్లాలోని అనంతగిరి మండలంలో పర్యటించనున్నారు. ఉదయం పది గంటలకు అనంతగిరిలో వైద్య, ఆరోగ్యంపై 5కె రన్‌ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం బీసుపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ఫుడ్ స్టాల్స్‌ను సందర్శిస్తారు. చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను తిలకిస్తారు. అనంతరం జన్మభూమి గ్రామ సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 1.45 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకొని అమరావతి తిరిగి వెళతారు. మంత్రి నారా లోకేష్ పర్యటనకు అనంతగిరి మండలంలో భారీఏర్పాట్లు చేస్తున్నారు. లోకేష్ మంత్రి అయిన తరువాత తొలిసారిగా మన్యానికి వస్తుండడంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి టీడీపీ శ్రేణులు జనసమీకరణలో నిమగ్నమై వున్నాయి. మండలంలోని బగ్మారవలసలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి లోకేష్ హాజరవుతారు. అందుకు గానూ సభ ప్రాంగణాన్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రవి సుభాష్ పటాన్‌శెట్టి, సబ్‌కలెక్టర్ డీకే బాలాజి, స్థానిక ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు తదితరులు సమీక్షించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.



బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)


జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
రూ.100: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
శ్రీనివాసమ్: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
ఆర్జిత సేవలు: మార్చి 8వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24 వరకు ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ



సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేరు	28.7	18.5
విమానాశ్రయం	29.2	14.4

ఆదివారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శనివారం ఉదయం 7.30కు వాల్తేరులో 72, ఎయిర్ పోర్టులో 75, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 65, ఎయిర్ పోర్టులో 58 శాతంగా నమోదైంది.

త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు

విశాఖ-కల్చరల్, జనవరి 6: త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు శనివారం మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో త్యాగరాజ ఆరాధనా ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పూజ కార్యక్రమం జరిగిన అనంతరం తిరువీధి, నగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. గుమ్మలూరి రాంబాబు త్యాగరాజ వేషధారియై ముందుకు సాగగా... సుమారు రెండు వందల మంది కళాకారులు, 30 మంది ఫ్లూటిస్టులు గానరాగ పంచరత్న కీర్తనలు ఆలపించగా... 54 మంది నాలుగు బృందాలుగా ఏర్పడి గానం, వాయిద్య కళాకారుల నాద స్వరం, వీణ, వయోలిన్‌తో సహకరించారు. కాగా సంగీత కళానిధి అన్నవరపు రామ స్వామి కళాకారులతో కలిసి కచేరీ ఇచ్చారు. సాయంత్రం జరిగిన కచేరీలతో విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావు, నిఖిత శ్రీవల్లీ, లలి తా గాయత్రి, సాయి షణ్ముఖ త్యాగరాజస్వా మికి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం బెంగళూరు వారి నృత్యాభినయం ఆహూతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సీఎస్ఎన్ రాజు, కార్యదర్శి ఐవీఎల్ శాస్త్రి, ట్రస్టీ జీఆర్కే ప్రసాద్, పంతుల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.


కచేరీ ఇస్తున్న కళాకారులు

నాది వైజాగ్.. మీ ఊరు అబ్బాయినే..

సీఎంఆర్ సెంట్రల్‌లో సందడి చేసిన సినీ హీరో సందీప్ కిషన్


...మాట్లాడుతున్న సినీ హీరో సందీప్ కిషన్

మద్దిలపాలెం, జనవరి 6: నగరంలోని సీఎంఆర్ సెంట్రల్‌లో శనివారం సినీ హీరో సందీప్ కిషన్ సందడి చేశారు. అభిమానులతో మాటలు కలిపి ఉర్రూతలూగించారు. నాది వైజాగ్.. నా ఇల్లు లాసన్స్‌బేకాలనీ... నేను మీ ఊరు అబ్బాయినే అంటూ.. యువతతో కలిసి అల్లరి చేశారు. 'మనసుకు నచ్చింది' సినిమా ప్రోమోలో భాగంగా సీఎంఆర్ సెంట్రల్‌కు వచ్చిన సందీప్ కిషన్ అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. చాలా రోజుల తర్వాత సింపుల్ ఫీల్ ప్రేమకథ 'మనసుకు నచ్చింది'తో మీ ముందుకు వస్తున్నానన్నారు. ప్రిన్స్ మహేష్ బాబు సోదరి మంజుల దర్శకత్వంలో మంచి లవ్‌స్టోరీతో కూడిన సినిమా చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ నెల 21న మహేష్‌బాబు సినిమా ట్రైలర్ విడుదల చేస్తారని, 26న సినిమా విడుదల అవుతుందన్నారు. ఇప్పటివరకు తన ప్రతి సినిమాను ఆదరిస్తున్న అభిమాన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన సినిమాలకు వైజాగ్ లోనే చాలా ఆదరణ లభిస్తుందన్నారు. కథానాయిక అమైరా దస్తర్ చాలా అందంగా ఉంటుందని, అబ్బాయిలకు బాగా నచ్చుతుందని సందీప్ కిషన్ సరదాగా అన్నారు. ఈ సినిమాలో డైలాగ్స్ చాలా బాగుంటాయని, రదన్ మ్యూజిక్‌తో మాయజాలం చేశారన్నారు. గత సినిమాల మాదిరిగానే ఈ చిత్రాన్ని కూడా విజయవంతం చేయవలసిందిగా కోరారు.

విశాఖ ఉత్తరం నియోజకవర్గం

రాధాకృష్ణ ఆలయంలో ధనుర్మాస పూజలు

సీతంపేట, జనవరి 6 : ధనుర్మాస పూజల్లో భాగంగా సీతంపేట కూడలిలో గల రాధాకృష్ణ ఆలయంలో శనివారం తులసిదళం, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



తప్పని పింఛను కష్టాలు

- సమయ పాలన పాటించని సిబ్బంది
- వృద్ధులు, వికలాంగుల అవస్థలు





మురళీనగర్ : వేచి చూస్తున్న పింఛనుదారులు, తెరచుకోని వార్డు కార్యాలయం



మాధవధారలో వేచి ఉన్న పింఛనుదారులు

మర్రిపాలెం జనవరి 6 : పింఛన్ల పంపిణీ చేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో వార్డు కార్యాలయాల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నదని 40వ వార్డు పరిధిలోని పలువురుపింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల 1 నుంచి 10వ తేదీ వరకు పింఛన్‌లు పంపిణీ చేస్తుంటారని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు పింఛన్ పంపిణీ చేస్తున్నామని చెబితే వార్డు కార్యాలయానికి వస్తున్నామని, అయితే ఒకటి, రెండు రోజులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారని తరువాత సమయపాలన పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యూసీడీ సిబ్బంది నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని పింఛన్‌దారులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే పంపిణీ కేంద్రానికి వస్తున్న వృద్ధులు, వికలాంగులు పంపిణీ సిబ్బంది వచ్చే వరకూ కార్యాలయం బయట నిరీక్షించలేక వెళ్లలేక సందిగ్ధంలో పడిపోతున్నారు.

మాధవధారలో..

మాధవధార : వేలిముద్రలు పడకపోవడంతో చాలా మంది పింఛన్లు అందుకోలేకపోతున్నారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది వికలాంగులు పింఛన్లు ఇచ్చే ప్రదేశాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేలి ముద్రలు పడని వారికి ప్రత్యామ్నాయంగా ఐరిస్ యంత్రం ద్వారా పింఛన్లు అందించే అవకాశమున్నా ఆ యంత్రాన్ని అధికారులు ఏర్పాటు చేయకపోవడంపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వచ్చిన వారి అందరినీ క్యూపద్ధతి పాటించమనడంతో వృద్ధులు, వికలాంగులు అవస్థలు పడుతున్నారు.

లెస్‌క్యాష్ వైజాగ్ పైలట్ ప్రాజెక్టు పరిశీలన



పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 6 : ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం పరిశీలించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖ అర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఆర్టీసీలో ఈ- పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, ప్రాజెక్టును మరిన్ని రూట్‌లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111వి రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తున్నదని ఆమె వివరించారు. ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కృష్ణమూర్తి చెప్పినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అనకాపల్లి నుంచి విశాఖ 500 రూట్‌లో ఈ పైలెట్ ప్రాజెక్టు అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

శక్తి కేంద్ర సమావేశం



మాట్లాడుతున్న రవీంద్రరాజు

అక్కయ్యపాలెం, జనవరి 6 : భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశం అబీద్‌నగర్‌లోని షాదీఖానాలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు రవీంద్రరాజు హాజరై ప్రసంగించారు. అనంతరంనగర బీజేపీ నాయకులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్‌రెడ్డి, నాయకులు నరేంద్ర ప్రకాష్, మళ్ళ వెంకటరావు, అప్పలకొండ యాదవ్, సురేష్ సోమయాజులు, మోకిని సత్తిబాబు,ఎన్.రఘునాథ్, యు.వెంకటరావు, గులాబ్‌జాన్, వాణిశ్రీ, ఆయా వార్డుల బీజేపీ అధ్యక్షులు, శక్తి కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ యూత్ డే 5కే రన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రొ.బాలమోహన్‌దాస్

సీతంపేట, జనవరి 6 : జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల 12న ఆర్‌కే బీచ్ రోడ్డులో ఉదయం 6.30 గంటలకు నేషనల్ యూత్ డే 5 కే రన్‌ను నిర్వహిస్తున్నట్టు నాగార్జున యూనివర్సిటీ పూర్వపు ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్ పేర్కొన్నారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో ఇండియా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 5కే రన్ జాతీయ యువజన దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలమోహన్‌దాస్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఇండియా యూత్ ఫర్ సొసైటీ ప్రతినిధులు ఎం.జగదీశ్‌కుమార్, ఎ.అప్పలరెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఈ సంవత్సరం జాతీయ యువజన దినం ఇతర యువ సంఘాలతో కలసి జరపాలని నిర్ణయించిందన్నారు. ఈ రన్‌లో అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చన్నారు. అందరికీ సర్టిఫికేట్లు కూడా ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు తమ పేర్లను ఫోన్ : 9703489797, 8985377300 లో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు సావిత్రిదేవి తదితరులు పాల్గొన్నారు.

అనధికార బోరువెల్స్ తవ్వకాలపై తుమ్మడిపాలెం వాసుల ఆందోళన



నిరసన తెలుపుతున్న తుమ్మడిపాలెం వాసులు

కంచరపాలెం, జనవరి 6 : జీవీఎంసీ 41వ వార్డు పరిధి ఐటీఐ జంక్షన్ వద్ద నిర్మాణంలో బహుళఅంతస్తుల భవన సముదాయంలో అనధికారంగా తవ్వుతున్న బోర్లను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ తుమ్మడిపాలెం వాసులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.

తుమ్మడిపాలెం పరిసర ప్రాంతాల పంచగ్రామాల అధ్యక్షుడు పోతలనాయుడు ఆధ్వర్యంలో శనివారం పలువురు నిరసనకారులు తుమ్మడిపాలెంలో నిరసనలు వ్యక్తం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇప్పటికే నాలుగు భారీ బోర్‌వెల్స్ తవ్వారని, మరో రెండు తవ్వేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.

ఇప్పటికే తుమ్మడిపాలెం, సిద్దార్థనగర్, సుభాష్ నగర్, ఐటీఐ జంక్షన్ తదితర ప్రాంతాల్లో భూగర్భ జలాలు తక్కువ స్థాయిలో ఉండడం వల్ల వేసవి రాగానే తీవ్ర నీటి ఎద్దడి సమస్యతో సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత యజమాని బోర్‌వెల్స్ తవ్వకాల్ని ఆపకపోతే పంచగ్రామాల ప్రజలతో భవన సముదాయం ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



పోటీలో పాల్గొన్న విద్యార్థులు

సీతమ్మధార, జనవరి 6 : నగర పరిధి 11వ వార్డు పీఅండ్‌టీ కాలనీలో గల ఎన్‌ఎంసీహెచ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ అధికారులు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. సుమారు 30 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు. డ్రాయింగ్ మాస్టర్లు జి.రాణి, స్వాతికుమార్‌లు విద్యార్థులకు చిత్రలేఖనంలో మెలుకువలు తెలిపి, చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామసభలో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను, నృత్య ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుపూజోత్సవంలో విదేశీయులు



విద్యార్థులతో విదేశీయులు

మురళీనగర్, జనవరి 6 : మాస్టర్ సీవీవీ 57వ గురుపూజోత్సవాల్లో భాగంగా స్థానిక బాలభాను విద్యాలయంలో జరిగిన కార్ర్యమానికి ఐరోపా, దక్షిణ అమెరికా, సెంట్రల్ అమెరికా, స్పెయిన్, జర్మనీ, ఆస్ట్రేలియా, బెల్జియం, స్విట్జర్లాండ్, అర్జెంటానియా తదతర దేశాల నుంచి 100మంది విదేశీయులు హాజరయ్యారు. భారతీయ వేదాలు, శ్లోకాలను విద్యార్థులతో కలసి ఆలపించారు.కార్యక్రమంలో కె.పార్వతీ కుమార్, బి.ఆర్.కె రాజు, పార్వతి సూర్యారావు, శుభశ్రీ, మనోరమణి, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మత సంప్రదాయాలు ఆచరించాలి

- ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మర్రిపాలెం, జనవరి 6 : మత సంప్రదాయాలను ఆచరిస్తూ ఆయా మతాలవారు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. శనివారం 40వ వార్డు పరిధి మర్రిపాలెం జాకీర్ హుస్సేన్‌నగర్‌లో మజీద్-ఇ-అల్‌ఖదీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీషరీఫ్ ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఉర్స్ ఉత్సవంలో పాల్గొవడం సంతోషంగా ఉందన్నారు. అనంతర మసీద్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఉత్సవంలో భాగంగా కమిటీ దవాత్‌ఆమ్ (అన్నసమారాధన) ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు కాళ్ల ఆదిబాబు, ఉర్స్ కమిటీ అధ్యక్షుడు నూరి, మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఉస్మాన్‌అలీ, అన్సర్‌వలీ ఉత్తరాంధ్ర న్యాయవాది కమిటీ కన్వీనర్ ఐ.ఎం.అహ్మద్ పరిసర ప్రాంతాలనుంచి పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

పెందుర్తి

అన్నిప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళిక

వేపగుంట,జనవరి 6: నాయుడుతోట దరి బంటాకాలనీ సామాజిక భవనంలో 'జన్మభూమి మా ఊరు'లో భాగంగా మౌలిక వసతులు కల్పనపై అవగాహన సదస్సు నిర్వహించారు. జన్మభూమి కో ఆర్డినేటర్, అన్ని ప్రాంతాల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన ఎంతో కీలకమన్నారు. కాలనీల అభివృద్ధి జరగాలంటే రహదారులు, కాలువలు, ఇతర సదుపాయాల కల్పన బాధ్యతగా తీసుకొని పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ యూసీడీ సిబ్బంది తిరుమలరావు, జన్మభూమి కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈ పోస్ కష్టాలు తీరేదెన్నడో ?

- మొరాయిస్తున్న సాఫ్ట్‌వేర్
- ప్రతినెలా ఇబ్బందులు
- గంటలకొద్దీ లబ్ధిదారుల నిరీక్షణ

పరవాడ, జనవరి 6: ఒకటో తేదీ వచ్చిందంటే చాలు... రేషన్ సరుకులు కోసం లబ్ధిదారులకు అవస్థలే... అటు డీలర్లకు కూడా కష్టాలే. చౌక ధరల దుకాణాల్లో పారదర్శకత కోసం... అక్రమాలకు నిరోధించేందుకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందు కోసం ఈ-పాస్ యంత్రాలను డిపోలకు అందజేశారు. అయితే ఇవి తరుచూ మొరాయిస్తున్నాయి. సిగ్నల్స్ లేక... ఐరిస్ పడక రేషన్ డీలర్లు సైతం నానా అగచాట్లు పడుతున్నారు. ఈ పాస్ యంత్రాలు పనిచేయకపోవడంతో రోజూ రేషన్ దుకాణాలను తిరగాల్సి వస్తోంది. దీంతో తమ పనులను, ఆదాయాన్ని ఆ రోజు కోల్పోతున్నారు. మండల వ్యాప్తంగా 30 రేషన్ డిపోలు వున్నాయి. 19500 తెల్ల రేషన్‌కార్డులు వున్నాయి. అన్ని డిపోలకు ఈ-పాస్ యంత్రాలను కేటాయించారు. ఈ యంత్రాలు ఇచ్చి రెండేళ్లు కావస్తోంది. నేటికీ అవి కుదురుకోలేదు. తరుచూ మొరాయిస్తున్నారు. దీంతో అటు లబ్ధిదారులఉ ఇటు డీలర్లు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

సాఫ్ట్‌వేర్ చిక్కులు...

బయోమెట్రిక్ విధానంలో ప్రస్తుతం తెరా (4.9 వెర్షన్), విజన్‌టెక్ సాఫ్ట్‌వేర్‌లను వినియోగిస్తున్నారు. ఈ సాఫ్ట్‌వేర్ తరుచూ మొరాయిస్తుండటం ప్రధాన సమస్యగా మారింది. గతంలో 4.7 వెర్షన్ ఉండేది. తరుచూ సాఫ్ట్‌వేర్‌లు మారుస్తున్నారు తప్ప ప్రయోజనం మాత్రం ఉండటం లేదు. యంత్రాలు తరుచూ పాడవుతున్నాయి. బాగు చేసే సిబ్బంది ఆయా డిపోల వద్దకే వెళ్లాలి. కానీ అలా జరగడం లేదు. మండలానికి ఒక టెక్నీషియన్‌ను అయినా నియమిస్తే ఉపయోగకరంగా ఉంటుందని డీలర్లు అంటున్నారు. సమస్య నెలకొన్నప్పుడు వారే వచ్చి పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.


పరవాడ డిపోలో వేలిముద్రలు తీసుకుంటున్న డీలర్

30 శాతం కూడా అందని సరుకులు...

జనవరిలో ఇప్పటి వరకు లబ్ధిదారులకు 30 శాతం కూడా సరుకులు అందని పరిస్థితి నెలకొంది. ఈనెల చంద్రన్న సరుకులతో పాటు బియ్యం, పంచదార ఇస్తారు. అయితే లబ్ధిదారుడు రెండు సార్లు వేలిముద్రలు పెట్టాల్సి ఉంది. ఈపాస్ యంత్రాలు తరుచూ మొరాయిస్తుడటంతో సరుకులు పంపిణీ మందగించింది. ప్రతి రోజు లబ్ధిదారులు డిపోల దగ్గర గంటలకొద్ది నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

సబ్బవరంలో గంజాయి పట్టివేత

సబ్బవరం: మండలకేంద్రం సబ్బవరంలో శనివారం తెల్లవారుజామున ఇద్దరు వ్యక్తులు 78 కిలోల గంజాయిని తరలిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ రూ.21,450లు ఉంటుందన్నారు. ఎస్సై ప్రభాకరరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం తెల్లవారు జామున పాడేరు నుంచి సబ్బవరం మీదుగా విశాఖకు కమ్మిడి గోవిందు(40) కమ్మిడి నిర్మల(30) 78 కేజీలు గంజాయి తరలిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై ప్రభాకరరెడ్డి తన సిబ్బందితో సబ్బవరం మూడురోడ్ల కూడలిలో మాటువేసి పట్టుకున్నారు. కారును పరిశీలించగా నిర్మల తాము హాస్పటల్‌కు వెళ్తున్నామని నమ్మబలికింది. కారు కింది భాగంలో తనిఖీ చేయగా పాలిథిన్ కవర్లో ప్యాకింగ్‌లు కనిపించాయి. ఎస్సై డ్రైవర్‌తో పాటు ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి ఆరా తీయగా తాము భార్యాభర్తలమని పాడేరు నుంచి విశాఖకు గంజాయి తరలిస్తున్నామని చెప్పటంతో ఎస్సై గంజాయితో పాటు నిందితుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ దేవప్రసాద్‌కు అప్పగించినట్లు తెలిపారు.


పట్టుబడిన గంజాయి

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

నిలిచిన మురుగునీరు

జీవీఎంసీ 70వ వార్డు పరిధి చిన ముసిడివాడ దరి శ్రమశక్తినగర్ సాయిబాబా గుడి సమీపాన మురుగు నిలిచిపోయింది. నాలుగు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. మురుగు నీరు దిగువకు పోయేందుకు వీలుగా అవుట్‌లెట్ ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేశాం. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

-టి.విజయకుమార్,
శ్రమశక్తినగర్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు పరిశీలన


పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 6: ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం పరిశీలించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖఅర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఆర్టీసీలో ఈ-పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, మరిన్ని రూట్‌లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111వి రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తోందని వివరించారు.

సినిమా గైడ్

పెందుర్తి

నటరాజ్ స్క్రీన్ 1: ఎంసీఏ
స్క్రీన్ 2: ఒక్క క్షణం (మార్నింగ్ షో) (సెకండ్ షో)
హలో (మ్యాట్నీ, ఫస్ట్ షో)

సమస్యలను పట్టించుకోని జన్మభూమి ఎందుకు ?

- పెందుర్తి వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సబ్బవరం,జనవరి 6: ప్రజలసమస్యలను పట్టించుకోని జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించటం ఎందుకని పెందుర్తి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించటానికి గల ముఖ్యకారణం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకేనని, అయితే కార్యక్రమాన్ని టీడీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. శుక్రవారం పురుషోత్తపురంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి చాలామంది అధికారులు డుమ్మాకొట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సింహాచలం పంచగ్రామాల పరిష్కారం విషయమై కొంతమంది జన్మభూమిలో అధికారులను నిలదీసే ప్రయత్నం చేయగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వైయస్ఆర్ వర్గీయులను సభాప్రాంగనం నుండి వెలుపలికి నెట్టివేయాలని ఆదేశించటం ఎంతవరకూ సమసంజసమన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు కొటాన రాము, వనం అచ్చింనాయుడు, తుంపాల అప్పారావు, బోకం రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదీప్‌రాజ్

ప్రభుత్వ భూముల ఆక్రమణల కేసుల్లో కింది స్థాయి కోర్టుల నివేదికలు చెల్లవు

- ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మీషాసింగ్

సబ్బవరం,జనవరి 6 : ప్రభుత్వ భూముల ఆక్రమణల కేసుల్లో హైకోర్టు సిఫార్సులు తప్ప కిందిస్థాయి కోర్టుల నుంచి తెచ్చిన నివేదికలు చెల్లవని జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మీషాసింగ్ స్పష్టం చేశారు. శనివారం సబ్బవరం వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ గతంలో తాను సబ్బవరంలో తహసీల్దార్ శిక్షణలో వున్నప్పుడు ఈప్రాంతంలో చాలామంది ప్రభుత్వ భూములను ఆక్రమించి వాటిలో నిర్మాణాలు చేస్తున్న నేపథ్యంలో అందిన ఫిర్యాదులు మేరకు దాడులు చేసి చాలా నిర్మాణాలు కూల్చివేయటం జరిగిందన్నారు. అయతే కొంతమంది ముందుగా కోర్టులు నుంచి ఆదేశాలు తీసుకురావటం జరిగిందన్నారు. కాని ప్రభుత్వ భూములు విషయంలో కింది స్థాయికోర్డు ఆదేశాలు చెల్లవని ఆమె తెలిపారు. మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై సిట్ అధికారులు, మరో వైపు రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. వాటి పరిరక్షణ బాధ్యత ప్రభుత్వ అధికారులుకు వుందన్న సంగతి ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఎటువంటి అధికారక పత్రాలు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

పెందుర్తి,జనవరి 6: శ్రీచైతన్య పాఠశాలలు పెందుర్తి,ఎన్ఏడీ శాఖల అంతర పాఠశాలల క్రీడోత్సవాలు శనివారం పెందుర్తిలో చైతన్యస్కూల్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పశ్చిమ జోన్ క్రైమ్ సీఐ పి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను జ్యోతిప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ముఖ్యం అన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. చైతన్య పాఠశాలల ప్రాంతీయ ఇన్‌చార్జి వై.అశిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడాస్ఫూర్తి ముఖ్యం అన్నారు. క్రైమ్ ఎస్ఐ జీడీ బాబు మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడిలేనిన విద్యాభ్యాసన జరగుతుందన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి,ఎన్ఏడీ చైతన్య పాఠశాలలు క్రీడా జట్లు విద్యార్థులు ప్రదర్శించిన బ్యాండ్ కవాతు, టార్చ్ ర్యాలి,పిరమిడ్లు, రింగ్ డాన్స్, ఆహుతులను ఆకట్టుకుంది.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థి,విద్యార్థునుల విభాగంలో రన్నింగ్,ఖోఖో,వాలీబాల్,త్రోబాల్ పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు పతకాలు,ప్రశంసాపత్రాలు అతిథులు అందజేశారుకార్యక్రమంలో,స్థానిక చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ పి.ఉష,ఏజీఎం సురేష్,సీమ,చరణ్ విద్యార్థులు.తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పోటీలు ప్రారంభిస్తున్న పశ్చిమ క్రైమ్ సీఐ సూర్యనారాయణ

నేడు వెంకటాద్రిపై సుదర్శన హోమం

పెందుర్తి, జనవరి 6: స్థానిక వెంకటాద్రి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సుదర్శన హోమం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి శనివారం ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానాజుచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి సేవాదళ్ బృందం వెంకటాద్రి సుదర్శన కళ్యాణ మండపం వద్ద హోమం ఏర్పాట్లు పర్యవేక్షించారు. హోమంలో పాల్గొనే దంపతులకు వేదిక ఏర్పాటుచేశారు. హోమంలో భాగంగా 10వేల మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నారు.అనంతరం 15 వేల మందికి స్వామివారి అన్నప్రసాదం (అన్నసమారాధన) చేయనున్నారు. తొలుత 3 గంటలకు వెంకటేశ్వరస్వామికి తిరుప్పావై పాశుర విన్నపం శ్రీవారిక ప్రత్యేక పూజలు చేయనున్నారు. వెంకటాద్రి సుదర్శన హోమంలో పాల్గొనేందుకు తరలిరానున్న భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం భక్తులు తిరుప్పావై 22వ పాశురం పఠించారు. స్వామికి ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులు గోవిందనామస్మరణలతో వెంకటాద్రి మారుమ్రోగింది.

విశాఖ పశ్చిమం నియోజకవర్గం

గోపాలపట్నం - ఎన్ఏడీ జంక్షన్ - మర్రిపాలెం - మల్కాపురం
సింధియా - శ్రీహరిపురం

వైసీపీలో 300 మంది చేరిక

గోపాలపట్నం, జనవరి 6: నగర పరిధి 67వ వార్డుకు చెందిన ఎఆగ్నేల్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది కార్యకర్తలు వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ సమక్షంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా బాజీ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వారిని స్వాగతించారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

మొరాయిస్తున్న ఈ పోస్ మెషీన్లు

పారిశ్రామిక ప్రాంతంలోని రేషన్ డిపోల్లోని ఈ-పోస్ మెషీన్లు మొరాయిస్తున్నాయి. దీంతో నిత్యావసరాల పంపిణీలో జాప్యం జరుగుతున్నది. చంద్రబాబు సంక్రాంతి కానుక, జనవరి నెలకు సంబంధించిన నిత్యావసరాలు పంపిణీ చేస్తుండటంతో వాటిని తీసుకునేందుకు లబ్ధిదారులు రేషన్ డిపోలకు వెళ్లి క్యూలో నిలుచుంటున్నారు. ఈ-పోస్ మెషీన్లు లబ్ధిదారుల వేలి ముద్రలు ఎంటర్ చేసుకోవడంలో చాలా జాప్యం జరుగుతున్నది. కొన్నిమార్లు సిగ్నల్స్ అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సినపరిస్థితి వచ్చింది. పారిశ్రామిక ప్రాంతంలోని మల్కాపురం, శ్రీహరి పురం రేషన్ డిపోల్లో ఇదే పరిస్థితి ఉంటుంది. లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకొని జాప్యాన్ని నివారించాలని కోరుతున్నాం

-పాండ్రంకి జయరాజు,
ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

సింధియా, జనవరి 6 : ప్రజాసంక్షేమాన్ని కోరుతూ లక్షల కోట్ల రూపాయిల నిధులతో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీఒక్కరికీ అందేవిధంగా కృషిచేస్తున్నట్టు వార్డు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం 49వ వార్డు దుర్గానగర్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వార్డు, రాష్ట్రంలో చేపడుతున్న పథకాలు వివరిస్తూ, నూతనంగా పెండ్లి కానుక పథకాన్ని ప్రవేశపెట్టినట్టు వివరించారు. ఈసందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, గర్భిణులకు సీమంతాలు స్థానిక టీడీపీ నాయకులు నిర్వహించారు.

5కె రన్‌కు తరలి రండి

సింధియా, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే 5కె రన్‌లో అందరూ పాల్గొనాలని పారిశ్రామికప్రాంత టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 6గంటలకు ఎన్ఏడీ నుంచి కంచరపాలెం వరకు ఈ రన్ ఉంటుందని నిర్వాహకులు వివరించారు.

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలం

- జన్మభూమి కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు

గోపాలపట్నం, జనవరి 6: రాష్ట్రంలోని ప్రతి కుబుంబం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాసంక్షేమ పథకాలుల్లో ఏదో పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నగర పరిధి 66వ వార్డు వెంకటాపురం గ్రామంలోని మూడుగుళ్ల కూడలి వద్ద జన్మభూమి-మాఊరు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా మాట్లాడుతూ అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారం వేగవంతం చేయడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసంక్షేమం,విద్య, వైద్యం, గ్రామాల అభివృద్ధి అనే పలు అంశాలపై పది రోజుల పాటు జరిగే ఈ జన్మభూమి కార్యక్రమం ప్రజాసమస్యల పరిష్కార వేదికని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో రాష్ట్ర ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని, ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి ప్రతి సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రవిభజన సమయంలో ఎటువంటి జాగ్రత్తలను పాటించకుండా విభజన చేయడంతో రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉంటే ప్రజాసంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధితో కోసం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. 2020 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో నిలపడానికి టీడీపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వేలాది మంది ప్రజలకు పట్టాలు పంపిణీ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. 66వ వార్డులో రూ.32 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. విశాఖ లోక్‌సభ సభ్యుడు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విస్తృతంగా అమలవుతున్నాయని అన్నారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతోపాటు విశాఖనగరం కూడా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. పర్యాటకరంగంలో,పారిశ్రామిక రంగంలో, విద్యారంగంలో కూడా అభివృద్ధి సాధించిందని అన్నారు. రాబోయే కాలంలో నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి కృషిచేస్తామని అన్నారు.పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు చేపట్టని రీతిలో కోట్లాది రూపాయలతో రాష్ట్రంలో సుమారు 130 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల రైలు ఢీకొని మృతిచెందిన యువకుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ప్రభుత్వం మూంజూరు చేసిన రూ.80 వేల చెక్‌ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వుడా వీసీ బసంత్‌కుమార్, పలు విభాగాల అధికారులు, స్థానిక నేతలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేస్తున్న మంత్రి గంటా, హరిబాబు, హాజరైన ప్రజలు

చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

- సీఐ కేశవరావు

మల్కాపురం, జనవరి 6: చట్టాలు పట్ల విద్యార్థులు అవగహన కలిగి ఉండాలని, అప్పుడే శాంతి నెలకొంటుందని మల్కాపురం పోలీసు స్టేషన్ సీఐ కేశవరావు పేర్కొన్నారు. మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శనివారం చట్టాలపై అవగహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకూడాదని అన్నారు. కొంత మంది ఆకతాయిలు విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఏడిపిస్తున్నారని అటువంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థి తమకు ఎదురైన సమస్యను పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అలాగే పలుచట్టాల కోసం ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేడీ సుబ్బారావు అధ్యక్షత వహించగా, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఆయన మొక్కలను నాటారు.



మొక్కలునాటున్న సీఐ కేశవరావు

లెస్‌క్యాష్ వైజాగ్ పైలట్ ప్రాజెక్టు పరిశీలన

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 6: ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం పరిశీలించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖ అర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఆర్టీసీలో ఈ- పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, ప్రాజెక్టును మరిన్ని రూట్లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111వి రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తున్నదని ఆమె వివరించారు. ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కృష్ణమూర్తి చెప్పినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అనకాపల్లి నుంచి విశాఖ 500 రూట్‌లో ఈ పైలెట్ ప్రాజెక్టు అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.



అమలు తీరును పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె.హేమలత

విశాఖపట్నం, జనవరి 6: ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరూ సమష్టిగా కృషి చేయాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, నేటి స్థితి గతులపై సీఐటీయూ ఆధ్వర్యంలో రూపొందించిన 'సేవ్ పబ్లిక్ సెక్టార్ - డెవలప్ విశాఖ' పుస్తకావిష్కరణ శనివారం జగదాంబ ఎల్లమ్మతోటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ చాకచక్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేటీకరణ చేయాలని బీజేపీ నిర్ణయించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పది శాతం వాటాలు అమ్మాలని నిర్ణయించినట్టు రాజ్యసభలో ఉక్కు మంత్రిత్వ శాఖ మంత్రి ప్రకటించారన్నారు. ప్రైవేట్‌కు అప్పగించిన హిందుస్థాన్ జింక్ పూర్తిగా మూతపడిందన్నారు. అలాగే విశాఖతో సహా 43 రైల్వేస్టేషన్లను 45 ఏళ్ల లీజుకు రంగం సిద్ధం చేసిందన్నారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరసింగరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యపై ప్రజలకు పూర్తి అవగాహన కలగాలన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకుందాం-విశాఖ నగరాన్ని అభివృద్ధి చేద్దాం అనే తెలుగు పుస్తకం అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో -ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

గాజువాక
నియోజకవర్గం

గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ



అక్కిరెడ్డిపాలెం,జనవరి 6: అనాథలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని వైసీపీ అనకాపల్లి ఇన్‌చార్జి గుడివాడ అమర్‌నాథ్ భార్య హిమగౌరి అన్నారు. షీలానగర్ చైల్డ్‌కేర్ ఫౌండేషన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీచేశారు. నిర్వాహకులు కృష్ణ, బుజ్జి పాల్గొన్నారు.

గెడ్డ ఆక్రమణ తొలగించాలి

పెదగంట్యాడ,జనవరి6: జీవీఎంసీ 52వవార్డు హెచ్‌బి కాలనీ, కోరాడ గ్రామానికి ఆనుకుని వున్న గెడ్డ ప్రాంతం ఆక్రమణలకు గురవుతుంది. గెడ్డకు ఆనుకుని ఆక్రమణలకు పాల్పడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతింటోందని కాలనీ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించాలంటూ కాలనీ సభ్యులు శనివారం తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పార్వతీశ్వరరావు తెలిపారు.

తప్పిన ప్రమాదం

గాజువాక టౌన్,జనవరి 6: రాజమండ్రికి చెందిన ఆర్‌టీసీ బస్ శనివారం ఉదయం కాంప్లెక్స్ నుంచి రాజమండ్రి వెళ్తోంది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కొత్తగాజువాక ఆర్‌కె హాస్పటల్ సిగ్నల్ పాయింట్ వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా లారీ అడ్డుగా రావడంతో బ్రేక్ వేసే సరికి, ఫెయిల్ అవడంతో లారీకి ఢీకొంది. దీంతో బస్సు ముందుభాగంగా నుజ్జుయిపోయింది. ఆ సమయంలో బస్సులో 9 మంది ప్రయాణికులు వున్నారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. బస్సు నిలిచిపోవడంతో వేరే బస్సులో ప్రయాణికులను తరలించారు.

సినిమా గైడ్

కన్య : ఎంసీఏ
శ్రీకన్య: టూ కంట్రీస్
హెవెన్: రాజా ది గ్రేట్
విశేష్: ప్రోజెక్ట్ జెడ్;
లక్ష్మి: జుమాంజీ (వెల్‌కం టూది జంగిల్)
లక్ష్మీకాంత్: ప్రొజెక్ట్ జెడ్
మోహిని(70ఎంఎం): టైగర్ జిందాహై
మోహిని (35 ఎంఎం): హలో
మోహిని (మినీ): జుమాంజీ
అరుణ(పెదగంట్యాడ): హలో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): ఎంసీఏ
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): ఎంసీఏ
ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1: హలో
స్ర్కీన్2: ఎంసీఏ
స్ర్కీన్3: హలో

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద టెర్రర్

ఆటోనగర్, జనవరి 6: 60వ వార్డు ఆటోనగర్ దరి ద్రోణంరాజు కళ్యాణ మండపం చుట్టూ ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. వార్డులో వేధిస్తున్న లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు కొత్త సమస్య తెచ్చాయని ఎల్వీనగర్, టీవీఎన్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ వాసులు వాపోతున్నారు. మండపానికి నాలుగువైపులా నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి చుట్టూ రక్షణ కంచె నిర్మించడం విస్మరించారు. ఇవికాకుండా అదనంగా మరొక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతుండడంతో పరిసరాల్లో ఉంటున్న వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. మండపం వెనుకభాగంలో పక్కపక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి ఇన్సులేషన్ లేని విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయన్న స్థానికుల ఫిర్యాదుకు స్పందించిన క్షేత్రస్థాయి సిబ్బంది విద్యుత్ తీగలను సరిచేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు అతి సమీపంలో విద్యాసంస్థ నుంచి నిత్యం వందలాది మంది విద్యార్థులు, పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



చేతికి అందేంత ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్



కల్యాణమండపం వద్ద ట్రాన్స్‌ఫార్మర్

60వ వార్డులో ముగ్గుల పోటీలు

ఆటోనగర్, జనవరి 6: మహిళాభ్యుదయానికి టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వార్డు టీడీపీ అధ్యక్షుడు చట్టి గోపి, సీనియర్ టీడీపీ నాయకులు బొడ్డేడ రమణలు అన్నారు. 60వ వార్డులో శనివారం జన్మభూమి- మా ఊరు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. నూతన కాన్సెప్ట్‌తో రూపొందించిన సేవ్ నేచర్-సేవ్‌గర్ల్ రంగవల్లి ప్రథమ బహుమతి సాధించింది.

విజేతలు అనుపమ, ఉమ, సుకన్య, వెంకటలక్ష్మి, రజని, పుష్పలకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి కేవీఎస్ శంకర రావు, జీవీఎంసీ సిబ్బంది అమ్మన్న రాజా, రామచంద్రరావు, పప్పల కృష్ణ, తాతారావు, సన్యాసిరావు, మహాలక్ష్మి, ఎస్‌వి. రమ ణ, ఝాన్సీ, కుంచాలు పాల్గొన్నారు.



ముగ్గులపోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు పరిశీలన

విశాఖపట్నం,జనవరి 6: ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం పరిశీలించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖ అర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఈ-పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, ప్రాజెక్టును మరిన్ని రూట్‌లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111ఏ రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తున్నదని ఆమె వివరించారు. ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కృష్ణమూర్తి చెప్పినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అనకాపల్లి నుంచి విశాఖ 500 రూట్‌లో పైలెట్ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.



పైలెట్ ప్రాజెక్టు పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలి

ఉక్కుటౌన్‌సిప్,జనవరి6: కేంద్ర ప్రభుత్వాలు రోజురోజుకఈ ప్రభుత్వ రంగ సంస్థలను నాశనంచేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్నాయని ఏఐటీయుసీ జాతీయ ప్రదానకార్యదర్శి అమర్‌జిత్‌కౌర్ అన్నారు. శనివారం ఉక్కుహౌస్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడేందుకు ప్రతీఒక్కరు కృషిచేయాలని, కార్మికుల హక్కులు కాపాడుకోవాలని, కార్మికులకు కనీస వేతనం చెల్లించి, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలన్నారు. ఉక్కుయూనియన్ ప్రదానకార్యదర్శి ఆదినారాయణ, బోసుబాబు, రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అమర్‌జిత్‌కౌర్

శక్తి కేంద్రాలుగా పోలింగ్ బూత్‌లు

» **బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రరాజు**

మహారాణిపేట,జనవరి 6 : పోలింగ్ బూత్‌లను శక్తి కేంద్రాలుగా చేయడం ద్వారా విశాఖ నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర రాజు తెలిపారు. శనివారం బీజేపీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర అధ్యక్షతన శక్తి కేంద్ర ఇన్‌చార్జుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగు నుంచి ఐదు పోలింగ్ బూత్‌లకు ఒక శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చని చెప్పారు. పోలింగ్ బూత్ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు కీలక పాత్ర పోషించనున్నాయని తెలిపారు. విద్యార్థులు ఓటింగ్‌పై పలువురికి అవగాహన కల్పించాలన్నారు.

ఓటింగ్‌శాతం పెరగాలని, దీనికోసం యువత ప్రధానంగా కృషి చేయాలన్నారు. బూత్‌కమిటీలను మరింత బలోపేతం చేసి పార్టీ కార్యకర్తలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి, అప్పల కొండ యాదవ్, సురేష్ సోమయాజులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

వైకుంఠ నారాయణ క్షేత్రంలో ధనుర్మాస పూజలు



పాశురాలు ఆలపిస్తున్న భక్తులు

ఆటోనగర్,జనవరి 6: జీవీఎంసీ 60వ వార్డు చట్టివానిపాలెం వైకుంఠ నారాయణ అవతార క్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నాగార్జునాచార్యులు, ఆలయ ధర్మకర్త చట్టిబాబు పర్యవేక్షణలో శ్రీవారికి సుప్రభాతసేవ, అభిషేకం, అష్టోత్తర శతనామపూజలు, అర్చనలు జరిగాయి. ధనుర్మాసం, శనివారం ప్రత్యేకతను పురస్కరించుకుని తెల్లవారుజామున 5 గంటలకు ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పాశురాలు ఆలపించారు. లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామం, గోదాదేవి చరిత్ర పారాయణం చేశారు. కార్యక్రమంలో కొణతాల గోపి, అతిథి శ్రీను, రామకృష్ణ, మొల్లి శ్రీను, తమ్మినాయుడు, భక్తులు పాల్గొన్నారు.

చెత్తకుప్పలు తొలగింపు



చెత్తకుప్పలను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అగనంపూడి, జనవరి 6 : ఫార్మాసిటీ పునరావాస కాలనీలో పారిశుధ్య నిర్వాహణ పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కాలనీలో ఇటీవల పనులు చేపట్టకపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా మారింది. చెత్తకుప్పలు పేరుకుపోయాయి. డ్రైనేజీల్లో మురుగు రహదారిపైకి వచ్చేస్తుంది. దీంతో ఇక్కడ నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై ఫార్మా కాలనీలో క్షీణించిన పారిశుధ్యం శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి జీవీఎంసీ ఏఎంహెచ్‌వో జయరామ్ స్పందించారు. తక్షణమే పారిశుధ్య నిర్వాహణ పనులు చేపట్టాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావును ఆదేశించారు. సిబ్బంది చెత్తకుప్పలను తొలగించారు. డ్రైనేజీలను శుభ్రపరిచారు.

స్కాలర్‌షిప్‌లు పంపిణీ

పెదగంట్యాడ, జనవరి6: చంద్రన్న భీమాలో సభ్యత్వం పొందిన కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లను 52వవార్డు బర్మాకాలనీలో శనివారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిధిగా వార్డుమాజీకార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని అందజేశారు. 76మంది విద్యార్ధులకు ఏడాదికి రూ.1200లు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో సత్యారావు, రత్నం, భాస్కరరావు, వరలక్ష్మి, మంగ తదితరులు పాల్గొన్నారు.

లాసన్స్ బే వేంకటేశ్వరుని ఆలయం వద్ద అన్నసమారాధన

పెదవాల్తేరు: ముక్కోటి ఏకాదశి ముగింపు ఉత్సవాల్లో భాగంగా పెదవాల్తేరు లాసన్స్ బే కాలనీలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. దాదాపు మూడువేల మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కీర్తి శ్రీనివాసరావు, 17వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బైరెడ్డి పోతన్నరెడ్డి, దేవాలయ ఛైర్మన్ చిల్లా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

» జన్మభూమి సభలో ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ: ప్రాధాన్యతా క్రమంలో అన్ని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సమస్యలను గుర్తించేందుకే 'జన్మభూమి-మావూరు' కార్యక్రమం అని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఎంవీపీ కాలనీ ఏఎస్ రాజా మైదానంలో శనివారం ఉదయం 7, 8 వార్డులకు సంబంధించిన జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సృజనతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహిక సీమంతాలు చేశారు. చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తుదారులందరికీ విడతల వారీగా ఇళ్ల ఇవ్వనున్నట్లు చెప్పారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఇళ్లులేని వారందరికీ నివాసాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇళ్ల కోసం నగ



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ హరినారాయణన్



చంద్రన్న కానుకలు పొందిన మహిళలతో ఎమ్మెల్యే, అధికారులు

రంలో లక్షా యాభై వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దశల వారీగా 2022 నాటికి అందరికీ ఇళ్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఆయన ప్రజలందరితోను మాట్లాడుతున్నారు. ఎవరైనా తమ సమస్యలను 1100కు ఫోన్ చేసి నేరుగా చంద్రబాబుతో మాట్లాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 7వ వార్డులో కొత్తగా మంజూరైన 169 కుటుంబాలకు రేషన్ కార్డులు, 8వ వార్డులో 95 కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేశారు. అదేవిధంగా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేశారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని అనేక మంది ప్రజలు వినియోగించుకుని తమ సమస్యలను వైద్యులకు వివరించి ఉచితంగా మందులు పొందారు. ఈ కార్యక్రమంలో వై.వి.అనూరాధ, జోనల్ కమిషనర్ నల్లనయ్య, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, గొలగాని పోలారావు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి

మద్దిలపాలెం: ఎన్నికల హామీలు నెరవేర్చాలని కోరిన మత్స్యకారులను దూషించి బెదిరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి క్షమాపణలు చెప్పాలని వైసీపీ అధికార ప్రతినిధి పీతల మూర్తియాదవ్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికి వెళ్లిన మత్స్యకార నాయకులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి వైఖరి బడుగు, బలహీన వర్గాలను అవమానపరిచే విధంగా ఉందని ధ్వజమెత్తారు. మత్స్యకార జాతికి క్షమాపణ చెప్పి ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తీర ప్రాంతంలో నష్టపోయినా మత్స్యకారుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో పరిహారాన్ని పునరుద్ధరించాలని కోరారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ఆశీల్‌మెట్ట: మత్స్యకారులను ప్రభుత్వం తక్షణం ఎస్టీ జాబితాలో చేర్చాలని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ డిమాండ్ చేశారు. జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారులు నిర్వహిస్తున్న శిబిరాన్ని అన్నవరం తదితర ప్రాంతాల నుంచి మత్స్యకారులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం ప్రభుత్వం రిజర్వేషన్ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చాక మాట మార్చడం సరికాదన్నారు. బడుగు బలహీన వర్గల వారంటే తెలుగు దేశం ప్రభుత్వానికి ఎంత చులకనో ఈ అంశం వెల్లడిస్తోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు చేస్తున్న దీక్షలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. మాజీ మేయరు పులుసుజనార్దన్ మాట్లాడుతూ తమ న్యాయమైన పోరాటానికి పలువురు సంఘీభావం తెలుపుతున్నారని చెప్పారు. మత్స్యకారుల మనోభావాలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈ-ఆఫీస్ సేవలపై అవగాహన

అరిలోవ: శ్రీకృష్ణాపురం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం ఈ-ఆఫీస్ సేవల వినియోగంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ కార్యాలయంలో సిబ్బందికి జరిగిన ఈ కార్యక్రమంలో నిక్ కో ఆర్డినేటర్‌తో కలిసి గురుకులాల జిల్లా కన్వీనర్ ఆర్.డి.వి.చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం పేపర్ లెస్ వినియోగ విధానాన్ని పెంచే ప్రయత్నంలో భాగమే ఈ అవగాహన కార్యక్రమమని చెప్పారు. ఈ-ఆఫీస్ విధానం అమల్లోకి వస్తే ఫైళ్ళ మోసే బాధ తప్పుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, మధురవాడ సీఓఈ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రూపావతి, సబ్బవరం ప్రిన్సిపాల్ శేషుకుమారితోపాటు మొత్తం 13 మంది ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డీవీ చంద్రశేఖర్

లెస్ క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు పరిశీలన



ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 6: ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలెట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం గమనించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖ అర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఆర్టీసీలో ఈ- పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, ప్రాజెక్టును మరిన్ని రూట్లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111వి రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తున్నదని ఆమె వివరించారు. ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కృష్ణమూర్తి చెప్పినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అనకాపల్లి నుంచి విశాఖ 500 రూట్‌లో ఈ పైలెట్ ప్రాజెక్టు అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

ప్రేక్షకులను అలరించిన 'ఇన్‌స్ప్లిట్స్' కార్యక్రమం

సిరిపురం, జనవరి 6 : గ్లోబల్ నజిజ్ 2017 ఎల్‌ఎల్‌పీ స్టార్టప్ సంస్థ ఆధ్వర్యంలో 'ఇన్ స్ప్లిట్స్' పేరిట సిరిపురం వుడా చిల్డ్రన్ థియేటర్‌లో శనివారంరాత్రి నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్వాతి ప్రమోటార్స్ అధినేత కృష్ణారెడ్డి, వైభవ్ జ్యూయలర్స్ జీఎం జె.రఘునాథ్‌లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతి ప్రమోటార్స్ అధినేతి మేడపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం యువత తమ టాలెంట్‌ను నిరూపించేందుకు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. జొన్నవిత్తుల సాయికృష్ణ, పరూఖ్‌షిబ్లీలు వినోదంతో పాటు, లైవ్ డిజిటల్ మీడియాతో బ్రాండ్ విలువలను నాణ్యమైన రీతిలో వినియోగదారులకు బ్రాండ్స్‌లను చేరువచేసే స్టార్టప్ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వైభవ్ జ్యూయలర్స్ జీఎం జె.రఘునాథ్ మాట్లాడుతూ స్వశక్తితో ఎదిగి యువతకు వైభవ్ జ్యూయలర్స్ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందన్నారు. యువత వీరిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. గ్లోబల్ నజిజ్ స్టార్టప్ అధినేతలు జొన్నవిత్తుల సాయి, పరూఖ్‌షిబ్లీలు మాట్లాడుతూ భవిష్యత్‌లో అన్నివర్గాల కళాకారులను చేరదీసి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. వైజాగ్ కమెడియన్స్‌కు చెందిన మానిక్ మెహతా హిందీ, ఇంగ్లీష్‌లో చేసిన స్టాండప్ కామెడీ అందర్నీ అలరించింది. యూట్యూబ్ ఫేమ్ ఛాయ్ బిస్కట్స్ సందీప్ తెలుగు, ఇంగ్లీష్ స్టాండప్ కామెడీతో ఆహూతులను హాస్యపు జల్లులు కురిపించింది.



కార్యక్రమంలో భాగంగా గాయకుల గీతాలాపన

వార్తలు



త్యాగరాజస్వామి తిరువీధి ఉత్సవం

ఘనంగా త్యాగరాజు స్వామి తిరువీధి ఉత్సవం

మద్దిలపాలెం: పిఠాపురం కాలనీలో సెయింట్ శ్రీ త్యాగరాజ స్వామి వారి తిరువీధి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళాభారతి, పిఠాపురంకాలనీ పుర వీధుల్లో ఫ్లూట్ వాయిద్యాల మధ్య స్వామి వారి పల్లకి సేవా కన్నుల పండువుగా జరిగింది. కళాభారతి ఆడిటోరియం ట్రస్టీ జి.ఆర్‌కె ప్రసాద్ ఆధ్వర్యంలో సీతారాముల చిత్రపటాలు, త్యాగరాజ స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవలో భాగంగా స్థానిక నివాసులు స్వామి వారికి హారతిచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫైడా విద్యాసంస్థల అధినేత ఫైడా కృష్ణప్రసాద్, సంగీత అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

కోడి పందాలపై దాడులు

ఆరిలోవ: బీఎస్‌నగర్‌ను ఆనుకుని విమ్స్ వైద్యశాల సమీపంలో కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై ఆరిలోవ సీఐ షన్ముఖరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి ఎస్.కె.మస్తాన్, ఎస్.కె.ఖలీల్ అనే వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రెండు కోడిపుంజులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కోడిపందాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని సీఐ స్పష్టం చేశారు. చినగదిలి నార్త్‌షిర్డీసాయి ఆలయం ప్రాంతంలో కొంతమంది యువకులు సాయంత్రం విద్యార్థినులు, మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఆకతాయిల పనిపడతామని హెచ్చరించారు.

శ్రీకాంత్‌నగర్‌కు సిటీ సర్వీస్ ప్రారంభం

ఆరిలోవ: ఆరిలోవ శ్రీకాంత్‌నగర్‌లో శనివారం ఉదయం వాల్తేరు డిపో ప్రత్యేక సిటీ సర్వీస్ ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాంత్‌నగర్ నుంచి పోస్టాఫీస్ వరకు, తిరిగి పోస్టాఫీస్ నుంచి శ్రీకాంత్‌నగర్ వరకు నడుస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

అతివేగంగా వెళ్తున్న వాహనాలపై కేసు

ఆరిలోవ: ముడసర్లోవ వద్ద బీఆర్‌టీఎస్‌లో వేగంగా వెళ్తున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. ఓ కారు, జీవీఎంసీకి చెందిన రెండు చెత్త తరలించే లారీలపై కేసులు నమోదుచేసి జరిమానా విధించారు. అలాగే పలు ద్విచక్రవాహనాలపై కూడా కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి.

విశాఖ దక్షిణం నియోజకవర్గం

నగర మార్కెట్లోకి చిలకడ దుంపలు



జ్ఞానాపురం, జనవరి 6: సంక్రాంతి పండుగ సమీపించడంతో నగర మార్కెట్లో చిలకడ దుంపలు కనిపిస్తున్నాయి. జ్ఞానాపురం హోల్‌సేల్ మార్కెట్ వర్తకులు ఈ సరకును హైదరాబాద్ నుంచి దిగుమతి చేస్తున్నారు. పది కిలోల ధర రూ.150గా పలుకుతుంది. నాలుగైదు రోజుల్లో శ్రీకాకుళం నుంచి కూడా సరకు రానుంది.





పెరిగిన బీరకాయలు తగ్గిన ఆనపకాయల ధర

ఈ వారం మార్కెట్ సమీక్ష

జ్ఞానాపురం, జనవరి 6: కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లో ఈ వారం విక్రయించిన కూరగాయల ధరల్లో బీరకాయల ధర పెరిగింది. ఆనప కాయల ధర తగ్గింది. టమాటా, ఉల్లి, బంగాళదుంపల ధరలు నిలకడగా ఉన్నాయి. చేమ, కంద దుంపలు గిరాకీగా ఉన్నాయి. ఇతర కూరగాయల ధరల్లో స్వల్ప తేడాలు చోటు చేసుకున్నాయి. అచ్యుతాపురం, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా బీర పంట ఆఖరి దశలో ఉంది. దీని వల్ల కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు ఈ సరకు అంతంత మాత్రంగానే రైతులు తరలిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం కేవలం 500 కిలోల సరకు మాత్రమే దిగుమతి అయింది. శనివారం డబుల్ మార్కెట్ కావడంతో కనీసం మూడు టన్నుల సరకు అవసరం పడుతుంది. అందుకు భిన్నంగా కేవలం 500 కిలోల సరకును మాత్రమే రైతులు తరలించడంతో వేలం పాటల మధ్య పోటీ ఏర్పడింది. తాత్కాలికంగా విక్రయ ధర పెరిగింది. ఈ శనివారం పది కిలోల ధర 400 రూపాయలుగా పలికింది. అంతకు ముందు ఇదే సరకు రూ.300గా ఉంది. సబ్బవరం, చోడవరం, అచ్యుతాపురం తదితర ప్రాంతాలతో పాటు రాయపూర్ పరిసర ప్రాంతాల నుంచి ఆనపకాయల పంట జోరందుకుంది. అదే ప్రాంతాల్లో ఇతర కూరగాయలు కూడా పుష్కలంగా పండడంతో ఆనపకాయల అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఆయా ప్రాంతాల రైతులు జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు పుష్కలంగా తరలిస్తున్నారు. గత వారం రోజులుగా నిత్యం అయిదారు టన్నుల ఆనపకాయలు బస్తాల రూపేణ చేరుతుంది. వాస్తవానికి ప్రస్తుతం శుభకార్యాలకు అన్‌సీజన్ కావడంతో రెండు టన్నుల సరకు అవసరం పడుతుంది. మూడు టన్నుల సరకు అదనం కావడం, అది కూడా వారం రోజులుగా దిగుమతి కావడంతో వేలం పాటల మధ్య పోటీ లేక విక్రయ ధర తగ్గింది. ఈ శనివారం పది కిలోల ధర 80 రూపాయలుగా పలికింది. అంతకు ముందు ఇదే సరకు రెట్టింపు ఉంది. బెంగళూరు నుంచి టమాటా, మహారాష్ట్ర నుంచి ఉల్లి, పశ్చిమ బెంగాల్ నుంచి బంగాళదుంపలు వినియోగదారులకు సరిపడిన రీతిలో దిగుమతి కావడంతో వీటి ధరలు నిలకడగా ఉన్నాయి. 28 కిలోల టమాటా రూ.200, పది కిలోల బంగాళ దుంపల ధర రూ.60, ఉల్లి ధర రూ.420గా పలికాయి. సంక్రాంతి పండుగ సమీపించడంతో చేమ, కంద ధరలు పది కిలోలు రూ.250 దాటి పలుకుతున్నాయి. ఇతర కూరగాయలతో పోలిస్తే ఈ రెండు సరకులకు డిమాండ్ పెరిగింది.



ఇతర కూరగాయల ధరలిలా..

పది కిలోల కాలీఫ్లవర్ రూ.80, క్యారెట్ రూ.300, బీట్‌రూట్ రూ.150, పచ్చిమిర్చి రూ.250, అల్లం రూ.300, దొండ రూ.280, బెండకాయలు రూ.250, బీన్స్ రూ.300, బరబాటీ రూ.250, వంకాయలు రూ.180, క్యాప్సికం రూ.350, దోస రూ.80, కీర రూ.150, మునగకాడల ధరలు రూ.600గా పలికాయి.



ముద్రా రుణపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీ హరిబాబు

చిరు వ్యాపారులకు ముద్రా రుణాలతో మేలు

ఎంపీ హరిబాబు

డాబాగార్డెన్స్, జనవరి 6 : చిల్లర వర్తకులు, చిరు వ్యాపారులకు ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ముద్రా రుణాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విశాఖ ఎంపీ కె.హరిబాబు తెలిపారు. డాబాగార్డెన్స్ సిండికేట్ బ్యాంక్‌లో శనివారం ముద్రా రుణమేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తోపుడు బండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు 74 మందికి రూ.48 లక్షల రుణపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి విక్రయదారుల అభివృద్ధే ప్రధాని ధ్యేయమన్నారు. సిండికేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎం.విజయబాబు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో లబ్ధిదారులు చెల్లించాలన్నారు. బ్యాంక్ మేనేజర్ నరసింహమూర్తి మాట్లాడుతూ చిరు వ్యాపారులకు సిండికేట్ బ్యాంకు చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు రాజగోపాల్, బాలసుబ్రహ్మణం, రవికుమార్ పాల్గొన్నారు.


శక్తి కేంద్రాలుగా పోలింగ్ బూత్‌లు

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర రాజు

మహారాణిపేట, జనవరి 6 : పోలింగ్ బూత్‌లను శక్తి కేంద్రాలుగా చేయడం ద్వారా విశాఖ నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర రాజు తెలిపారు. శనివారం బీజేపీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర అధ్యక్షతన శక్తి కేంద్ర ఇన్‌చార్జుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగు నుంచి ఐదు పోలింగ్ బూత్‌లకు ఒక శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చని చెప్పారు. పోలింగ్ బూత్ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు కీలక పాత్ర పోషించనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి, అప్పల కొండ యాదవ్, సురేష్ సోమయాజులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

‘ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి’

జగదాంబ సెంటర్, జనవరి 6: ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరూ సమష్టిగా కృషి చేయాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, నేటి స్థితి గతులపై సీఐటీయూ ఆధ్వర్యంలో రూపొందించిన ‘సేవ్ పబ్లిక్ సెక్టార్ - డెవలప్ విశాఖ’ పుస్తకావిష్కరణ శనివారం జగదాంబ ఎల్లమ్మతోటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ చాకచక్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేటీకరణ చేయాలని బీజేపీ నిర్ణయించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పది శాతం వాటాలు అమ్మాలని నిర్ణయించినట్టు రాజ్యసభలో ఉక్కు మంత్రిత్వ శాఖ మంత్రి ప్రకటించారన్నారు. ప్రైవేట్‌కు అప్పగించిన హిందుస్థాన్ జింక్ పూర్తిగా మూతపడిందన్నారు. అలాగే విశాఖతో సహా 43 రైల్వే స్టేషన్లను 45 ఏళ్ల లీజుకు రంగం సిద్ధం చేసిందన్నారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరసింగరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యపై ప్రజలకు పూర్తి అవగాహన కలగాలన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకుందాం-విశాఖ నగరాన్ని అభివృద్ధి చేద్దాం అనే తెలుగు పుస్తకం అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో -ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దళిత నాయకులు

హిందూ మతోన్మాదుల దాడిని ఖండిస్తూ దళిత సేన ధర్నా

డాబాగార్డెన్స్, జనవరి 6: భీమ్ కోరెగావ్ దళితుల ఆత్మ గౌరవ సభపై హిందూ మతోన్మాదుల దాడిని ఖండిస్తూ దళిత సేన ఆధ్వర్యంలో శనివారం డాబాగార్డెన్స్ ఎల్ఐసీ దరి అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి దళిత సేన సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై మోదీకి గౌరవం ఉంటే దళితులపై దాడులను అరికట్టాలన్నారు. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా దళితులు, లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారన్నారు. ఇటువంటి దాడులను అరికట్టేందుకు పోరాటం సాగిస్తామన్నామన్నారు. ఈ ధర్నాలో దళిత సేన అధ్యక్షురాలు నక్కెళ్ల నాగమణి, సీహెచ్‌ప్రభాకర్, సూర్యం, లక్ష్మీకాంతం, శ్రీను, విశ్వవాణి,, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్తం



కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చంద్రన్న బీమా కార్డుల పంపిణీ

దొండపర్తి, జనవరి 6: జీవీఎంసీ 15వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంట్యాడ శంకరరావు ఆధ్వర్యంలో శనివారం ప్రధాని- చంద్రన్న బీమా గుర్తింపు కార్డులను దొండపర్తి ఎస్సీ కాలనీలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎఫ్ జి.శాంతికుమారి, ఆర్పీ భాను తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం, జనవరి 6: దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని అల్లిపురం వెంకటేశ్వరమెట్ట వద్ద ఉన్న బలిగిరి వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

డాబాగార్డెన్స్, జనవరి 6: సాయి పూజా ఫౌండేషన్, శంకర ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్టు చైర్మన్ వానపల్లి రవికుమార్ తెలిపారు. జీవీఎంసీ పరిధి 27వ వార్డు కనకలవీధి వాంబే కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. రేషన్, ఆధార్ కార్డు జెరాక్స్‌తో శిబిరానికి హాజరు కావాలన్నారు.

నేడు జన్మభూమి- మా ఊరు

జ్ఞానాపురం, జనవరి 6: స్థానిక బిషప్ మరియదాసు సామాజిక భవనంలో ఆదివారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరగనుందని జీవీఎంసీ జోనల్ కమిషనర్ (జోన్-4) ఎస్.రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా సహజ వనరులు అభివృద్ధి అనే అంశంపై అ వ గాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

10న ముగ్గుల పోటీలు

జ్ఞానాపురం, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా ఈ నెల 10న బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్టు 44వ వార్డు బీజేపీ అధ్యక్షుడు వంక సంజీవరావు తెలిపారు. వివరాలకు 9989314445 ఫోన్ నంబర్‌ను సంప్రతించాలని కోరారు.

చంద్రన్న కానుకలు పంపిణీ



తాటిచెట్లపాలెం, జనవరి 6 : నగర పరిధి 34వ వార్డులో శనివారం 47 డిపో వద్ద సంక్రాంతి చంద్రన్న కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, టీడీపీ 34వ వార్డు అధ్యక్షులు వాసుపల్లి రాజు, లక్ష్మణరావు, చంద్రశేఖర్, ఎన్.కె.బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

- నక్కవానిపాలెం వాసులకు తప్పని ఇబ్బందులు
- ఇళ్లలోకి దుమ్ము, ధూళి
- సమస్యగా వాహనాల రాకపోకలు
- కాలువల నిర్మాణం గోతులకే పరిమితం

సీతమ్మధార, జనవరి 2 : నగర పరిధి 14వ వార్డులోని నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పనులు ప్రారంభించి సుమారు రెండేళ్లు కావస్తున్నా పనులు పూర్తి కాకపోవడం ఏమిటని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సుమారు 150 మీటర్లు పొడవు వరకు రోడ్డు పనులు నిలిపివేశారు. ఈ విషయమై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కొందరికి టీడీఆర్‌లు ఇవ్వకపోవడం, మరి కొందరు కోర్టుకు వెళ్లడంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పుడు అన్ని ఆటంకాలు తప్పినా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.రహదారి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు.

దుమ్ము, దూళితో అవస్థలు..

రహదారి నిర్మాణం ఆగిపోవడంతో సగం వరకు మట్టి రోడ్డు ఉంది. దీని మీద నుంచే వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో దుమ్ము, ధూళి ఎగిరి ఇళ్లలోకి చేరుతున్నదని స్థానికులు వాపోతున్నారు. ఇళ్లన్నీ అపరిశుభ్రంగా తయారవుతున్నాయని అంటున్నారు. అంతేగాకుండా శ్వాసకోశ వ్యాధులకు గురై అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

కాలువల నిర్మాణం అంతే..

ప్రస్తుతం రహదారి భవన నిర్మాణ వ్యర్థాలు, రాళ్లతో నిండి అధ్వానంగా ఉంది. కాలువలు నిర్మాణానికి గోతులు తవ్వి వదిలేశారు. ఆ గోతుల్లో నుంచి మురుగు నీరు రోడ్డు పైకి వచ్చి రహదారితో పాటు పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



గోతులు, నిర్మాణ వ్యర్థాలతో నిండి రహదారి




రాకపోకలకు ఇబ్బంగా తయారైన నక్కవానిపాలెం రహదారి

త్వరలోనే పూర్తి చేస్తాం

-కుమార్‌రాజ్, ఏఈ



రోడ్డు నిర్మాణపనులు ఆపలేదు. కొనసాగుతూ ఉన్నాయి. ముందుగా కాలువల నిర్మాణం చేపట్టి తర్వాత రోడ్డు నిర్మాణం చేస్తాం. గతంలో కొన్ని కారణాల వల్ల రోడ్డు పనులు నెమ్మదించినప్పటికీ ప్రస్తుతం చురుగ్గా కొనసాగుతున్నాయి. త్వరతగతిన రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. దీంతో పాటు రోడ్డు మధ్యలో డివైడర్ కూడా ప్లానింగ్‌లో ఉంది. దీన్ని కూడా పూర్తి చేస్తాం.



డ్రా తీస్తున్న డీడీ సుధాకర్

పారదర్శకంగా స్టాళ్ల కేటాయింపు

- మార్కెటింగ్ శాఖ పీవీ సుధాకర్

సీతమ్మధార, జనవరి 6 : రైతులు, డ్వాక్రా గ్రూపులు, బజార్‌లో ఉన్న వ్యాపారస్తులందరికీ పారదర్శకంగా స్టాళ్లు డ్రా ద్వారా కేటాయిస్తున్నామని మార్కెటింగ్ శాఖ డీడీ పీవీ సుధాకర్ తెలిపారు. సీతమ్మధార రైతుబజార్‌లో శనివారం ఆయన స్టాళ్ల కేటాయింపుకు డ్రా తీశారు. అనంతరం బజార్‌లో రైతులు విక్రయిస్తున్న కూరగాయలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సీతమ్మధార రైతుబజార్‌లో సౌకర్యాలు కల్పించే నిమిత్తం పూర్తిస్థాయిలో త్రీఫేస్ విద్యుత్తు కనెక్షన్, స్టాళ్లలో టైల్స్ వేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి నారాయణ, సహాయకుడు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న న్యూ సాహితీ విద్యార్థులు



ఉషోదయ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

కంచరపాలెం, జనవరి 6 : జీవీఎంసీ 37వ వార్డు పరిధి కప్పరాడ జంక్షన్ వద్ద గల న్యూ సాహితీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలతో అవగాహనతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెంలో..

అక్కయ్యపాలెం : సంక్రాంతి నేపథ్యంలో ఉషోదయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అబీద్‌నగర్‌లో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సంక్రాంతి పండుగ నాడు బహుమతులు అందజేస్తామని ట్రస్టు కన్వీనర్ కె.నవ్య తెలిపారు.కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రత్యూష, వి.గౌరి, కె.స్వర్ణలత, ఎ.కుసుమ, బి.బేబి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

12వ వార్డులో జన్మభూమి



ర్యాలీలో పాల్గొన్న ఈశ్వరి తదితరులు

అక్కయ్యపాలెం, జనవరి 6 : జీవీఎంసీ 12వ వార్డులో టీడీపీ వార్డు అధ్యక్షురాలు ముక్కా ఈశ్వరి ఆధ్వర్యంలో రామకృష్ణానగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు కార్యదర్శి పి.లక్ష్మణ, జన్మభూమి కన్వీనర్ తారా పద్మజ, వై.రమణ, వి.నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్ జె.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో పుస్తక ప్రదర్శన



పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ రమణి

సీతంపేట, జనవరి 6 : ద్వారకానగర్‌లో గల రవీంద్రభారతి పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ ఎన్వీ రమణి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పఠనాభిలాషను కలిగించే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డీన్ జీఆర్ వసంత, ఎన్.రవిప్రసాద్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

సీతంపేట, జనవరి 6 : ద్వారకానగర్‌లో గల వి హోటల్‌లో వాసవీ క్లబ్ వనిత కేసీజీఎఫ్ వైజాగ్ ఫెమినా మహిళా సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నూతన కార్యవర్గం ఎంపిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్లబ్ జిల్లా గవర్నర్ ఎం.రవికుమార్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంస్థ అధ్యక్షురాలిగా వి.నిర్మల, కార్యదర్శిగా కె.పుష్ప, కోశాధికారిగా సీహెచ్.చందనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు సభ్యులు ఎంవీ విజయలక్ష్మి, బీవీ పద్మావతి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధుడికి గాయాలు

తాటిచెట్లపాలెం, జనవరి 6 : పాత ఐటీఐ జంక్షన్ వద్ద ఢీకొనడంతో లక్ష్మణరావు(65)కు గాయాలాయ్యాయి. స్థానికులు ఆటో డ్రైవర్‌ను కంచరపాలెం పోలీసులకు అప్పగించారు.

ఆక్రమణల తొలగింపు

సబ్బవరంరూరల్, జనవరి 6: మండల కేంద్రం సర్వే నెంబరు 271లో ఉన్న అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు శనివారం తొలగించారు. సర్వేనెంబరు 271 ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించి జీడి,జీడి మామిడి తోటలు వేశారు. జన్మభూమి కార్యక్రమంలో బిజీగా ఉండడంతో నిర్మాణాలకు తెగబడ్డారని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. 12 చోట్ల వేసిన రేకులు షెడ్లను, 5 చోట్ల నిర్మించిన పునాదులను తశీల్దార్ పైల రామారావు ఆదేశాలతో ఆర్ఐ వేణుగోపాల రాజు వీఆర్వోలు రుక్మిణి,సురేసు,శేషు,తదితరులు వెల్లి ఆక్రమణలను తొలగించారు.

సంక్షేమఫలాలు అందించేందుకే జన్మభూమి

» 'జన్మభూమి-మా ఊరు'లో
ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పరవాడ, జనవరి 6: అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. వెన్నెలపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిరుపేదల కోసం చంద్రన్న పెళ్లికానుక పథకం కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు, ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ మాధంశెట్టి నీలబాబు, సర్పంచ్ బండారు మాధవీలత, ఎంపీటీసీ పైలా రథాల సన్యాసిరావు, పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, మండల ప్రత్యేకాధికారి బి.విజయప్రసాద్, తహసీల్దార్ మల్లేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. రైతులకు సైలేజ్ గడ్డిని పంపిణీ చేశారు. ఇప్పటి వరకు మండలంలో 10 టన్నుల సైలేజ్ గడ్డిని రాయితీపై అందజేసామని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, విశాఖ డెయిరీ ఛైర్మన్ పాండ్యరాజన్, ఎంపీటీసీ పైలా రథాల సన్యాసిరావు, మండల పశువైద్యాధికారి రాంబాబు, వెటర్నరీ ఏడీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు'

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అన్నారు. రావాడలో జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్లు, ఉపకార వేతనాలను అందజేశారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ వియ్యపు లక్ష్మి, ఎంపీటీసీ కావలి వెంకటలక్ష్మి, తెలుగుయువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్న, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్, ఎంపీడీవో కె.కరుణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బండారు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

జన్మభూమి ప్రజల పండుగ : ఎంపీపీ వరలక్ష్మి

పెందుర్తి :.రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని ఏకతాటిపై తెచ్చే పండుగ జన్మభూమి అని ఎంపీపీ రెడ్డివరలక్ష్మి పేర్కొన్నారు. రాంపురం,పినగాడిలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సామాజిక భద్రత,వికాసం జన్మభూమి లక్ష్యం అన్నారు. సామూహిక సీమంతాల్లో భాగంగా ఎంపీపీ ఆర్థిక సాయంతో గర్భిణులకు చీరలు అందజేశారు.సర్పంచ్‌లు రెడ్డి నారాయణరావు, బైలపూడి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి చిన్మయిదేవి, తహశీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు, ప్రత్యేకాధికారి ప్రసన్నవాణి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోఆర్డీ షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 50 శాతం రాయితీ : ఎమ్మెల్యే బండారు

సబ్బవరంరూరల్: రాష్ట్ర ప్రజల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. అసకపల్లి,పైడివాడఅగ్రహారం, అంతకాపల్లి, అయ్యన్నపాలెం గ్రామాల్లో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. అంతకాపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 50 శాతం నుంచి 90 శాతం వరకూ రాయితీ ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తోందన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. రేషన్ కార్డులు,పింఛన్లు, సంక్రాతి చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు అందచేశారు. ప్రత్యేకాధికారి కె.ఎస్.శాస్త్రి ఇతర అధికారలు, సర్పంచ్‌లు చొక్కాకుల గోవింద,దాసరి.రమణ, వంకర పెంటయ్య, కాపుశెట్టి దేముడమ్మ, ఎంపీటీసీలు ఎస్.ముత్యాలనాయుడు, కరణం రామునాయుడు, తుంపాల అప్పారావు, అక్కిరెడ్డి,రామలక్ష్మి, టీడీపీ నేతలు,మిడతాడ మహాలక్ష్మీనాయుడు పాల్గొన్నారు. రావలమ్మపాలెంలో ఉపాధి పథకం నిధులు రూ.11 లక్షలతో నిర్మించిన రెండు అంగన్వాడీ భవనాలను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. సీడీపీవో శ్రీగౌరి, సూపర్‌వైజర్లు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

సబ్బవరంరూరల్, జనవరి 6: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వివేకానంద స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలు పట్ల సుదీర్ఘంగా ప్రసంగించారు. డిగ్రీ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా యువకలు భారతరత్న అబ్దుల్ కలాం ఆశయాలను, ఆయన కన్న కలలను అవగాహన చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువతరం భాషానైపుణ్యం,సామాజిక అంశాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.మంచి అలవాట్లు కలిగి ఉన్నప్పుడే వ్యక్తిత్వ వికాసం పరిడవిల్లుతుందన్నారు.స్వామి వివేకనంద సూక్తులను అలవరుచుకొనా వాటి సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డివైఎన్ వర్మ,ట్రాఫిక్ ఎస్.ఐ.డి.శ్రీనివాసరాజు,ఎన్ఎస్ఎస్ ఎల్ సత్యప్రసాద్, సంఘ సభ్యులు కాశి,నరేసు,సూర్యనారాయణ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



మానసిక వైద్యులు కృష్ణను సత్కరిస్తున్న వివేకానంద స్వచ్ఛంద సంస్థ సభ్యులు

క్రీడలతో ఒత్తిడి నుంచి ఉపశమనం

» ఎన్‌టీపీసీ గ్రూప్
జనరల్ మేనేజర్ సిన్హా

పరవాడ, జనవరి 6: విధి నిర్వహణలో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సింహాద్రి ఎన్టీపీసీ గ్రూప్ జనరల్ మేనేజర్ నవ్‌కుమార్ సిన్హా పేర్కొన్నారు. స్థానిక దీపాంజలినగర్ ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించే సౌత్ రీజియన్ స్పోర్ట్స్ మీట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఉపయోగపడతాయన్నారు. ఉద్యోగులంతా కలిసి క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పోటీల్లో సింహాద్రి (ఆంధ్రప్రదేశ్) రామగుండం (తెలంగాణ), కుడిగి (కర్ణాటక), కయమకుళ్లం (కేరళ), వల్లూర్ (తమిళనాడు) ప్లాంట్లును వంద మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. క్రికెట్, టెన్నీస్, మహిళా ఉద్యోగులకు టెన్నీకాయిట్ పోటీలను నిర్వహిస్తున్నారు. జీజీఎం బెలూన్స్ ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సింహాద్రి వివిధ విభాగాల జీఎంలు మైథీ, మండల్, సాహు, సరోజ్ చెల్లూరి, ఏజీఎం శివప్రసాద్, స్పోర్ట్స్ కౌన్సిల్ ఎన్‌కపి రెడ్డి, దీపికా లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు పరిణితా సిన్హా, పీఆర్వో మల్లయ్య, సింహాద్రి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నవ్‌కుమార్ సిన్హా

స్వచ్ఛభారత్ మిషన్‌లో ఉత్తమ ర్యాంకుకు కృషి చేయాలి

» జెడ్సీ చుక్కా సత్యనారాయణ

వేపగుంట, జనవరి 6: స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛసర్వేక్షన్ 2018లో విశాఖపట్నంను మొదటి ర్యాంకులో నిలుపుదల చేయటానికి ప్రజలందరూ సహకరించాలని జోన్ 6 ఇన్‌చార్జి జెడ్సి చుక్కా సత్యనారాయణ తెలియజేశారు. శనివారం సాయంత్రం వేపగుంట జోనల్ కార్యాలయంలో స్వచ్ఛసర్వేక్షన్ మిషన్‌లో భాగంగా వార్డులవారిగా స్వచ్ఛ గ్రాహి, శానిటరి విభాగ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నగరంలో 100శాతం ఒ.డి.ఎఫ్ సాధించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ నుంచి వచ్చిన సామాజిక పర్యావరణ అధికారిణి ఎం.ప్రసన్నలక్ష్మీ మాట్లాడుతూ ప్రతీ వార్డులోను అందరికి మరుగుదొడ్లు ఉన్నాయా లేదు పరిశీలించాలని, అదేవిధంగా ఇంకా బహిరంగ మల విసర్జన చేసే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై శానిటరి అధికారులు, స్వచ్ఛగ్రాహిలతో చర్చించారు. త్వరలో అంతాకలసి వార్డుల వారిగా ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలన చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎ.ఎమ్.హెచ్.ఓ. కె.వి. జ్యోతి, శానిటరి ఇన్‌స్పెక్టర్లు లాజరస్, పైడినాయుడు, జగ్గునాయుడు, జన్మభూమి కమిటి సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, దేశప్ప, దమర్‌సింగ్ శ్రీదేవి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి జెడ్సీ చుక్కా సత్యనారాయణ

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



పరవాడ, జనవరి 6: స్కూటీని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. దేశపాత్రునిపాలెం రైల్వే బ్రిడ్జి క్రాసింగ్ వద్ద శనివారం సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. పి.బోనంగి సమీపంలో ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మౌనిక (22), రేఖ (23) విధులు ముగించుకుని స్కూటీపై ఇంటికి బయలుదేరారు. దేశపాత్రునిపాలెం రైల్వే బ్రిడ్జి క్రాసింగ్ వద్దకు వెళ్లేసరికి సింహాద్రి ఎన్టీపీసీ నుంచి ఫ్లయాష్ లోడ్‌తో వస్తున్న లారీ వీరిని ఢీకొట్టింది. దీంతో ఇరువురు గాయపడ్డారు. వీరు ప్రమాణిస్తున్న స్కూటీ లారీ ముందు చక్రాల కింద పడి నుజ్జునుజ్జయ్యింది. గాయపడిన వారిని గాజువాకలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరవాడ తాత్కాలిక సీఐగా కృష్ణారావు



పరవాడ, జనవరి 6: పరవాడ పోలీస్ స్టేషన్ తాత్కాలిక సీఐగా పీవీఎస్ఎన్ కృష్ణారావు శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఆయన డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కాలేజ్ (రూరల్) నుంచి వీఆర్‌పై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ సీఐగా పనిచేస్తున్న బీసీహెచ్ స్వామినాయుడు సెలవులో వున్నారు. తాత్కాలిక సీఐగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారావు 15 రోజుల పాటు విధుల్లో వుంటారని పేర్కొన్నారు. సంక్రాంతి నేపథ్యంలో కోడిపందాలు, గుళ్లాట జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక విలేకరులకు వెల్లడించారు.

10న వైసీపీ రచ్చబండ

సబ్బవరం, జనవరి 6: ఈనెల 10న సబ్బవరం సీతారామకళ్యాణ మండపంలో సాయంత్రం 4గంటల నుండి రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని పెందుర్తి వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ స్పష్టం చేశారు. శనివారం సబ్బవరం వచ్చిన ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత వైయస్ ప్రారంభించిన రచ్చబండ కార్యక్రమాన్ని వైయస్ జగన్ నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియచేయాలని కోరారు. ముందురోజు అదీప్‌రాజ్ సబ్బవరంలో పల్లెనిద్ర చేస్తామన్నారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ హాజరవుతారన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



కంచరపాలెం, జనవరి 6 : జీవీఎంసీ 37వ వార్డు పరిధి కప్పరాడ జంక్షన్ వద్ద గల న్యూ సాహితీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను అలవరుచుకోవాలని సూచించారు.

ఏమరుపాటుగా ఉంటే జేబు గల్లంతే..

- రద్దీ ప్రదేశాలలో చోరుల బెడద
- రైల్వే, బస్ స్టేషన్లు, ఏటీఎం కేంద్రాల వద్ద తరచూ దొంగతనాలు

గోపాలపట్నం, జనవరి 6: శివారు ప్రాంతాల కూడిలిగా, వ్యాపార సముదాయాలకు కేంద్రంగా ఉన్న గోపాలపట్నంలో వ్యాపార సముదాయాలు, బ్యాంక్‌లు, ఏటీఎం కేంద్రాలకు వచ్చే జనాలను టార్గెట్ చేస్తూ దొంగలు తెగబడుతున్నారు. ఇటీవల షాపింగ్ మాల్‌ల వద్ద, ఏటీఎం కేంద్రాల వద్ద జరిగిన చోరీలే దీనికి నిదర్శనం. ఇటీవల గోపాలపట్నంలోని ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద ఉన్న ఏటీఎం నుంచి బయటకు వస్తున్న ఓ యువతి చేతిలో ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను ఓ గుర్తుతెలియని వ్యక్తి లాక్కుని పరారయ్యాడు. అదేవిధంగా షాపింగ్‌మాల్ బయట కారులో వేచి ఉన్న ఓ వ్యక్తిని మభ్యపెట్టి కారులో ఉన్న సొత్తుతో పరారయ్యారు. ఈ తరహా చోరీలు ముఖ్యంగా గోపాలపట్నం కేంద్రంగా జరగడంతో ప్రజలు కాస్త అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పోలీసులు చెబుతున్నారు.



చోరులు మాటువేసేది ఇలాంటి రద్దీ రైలు బోగీల వద్దే..



ఏటీఎం కేంద్రాల వద్ద తస్మాత్ జాగ్రత్త..

బ్యాంకుల వద్ద జర భద్రం

గోపాలపట్నం కేంద్రంగా సుమారు 10 బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు ఉన్నాయి. దీంతో బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద నిత్యం వందలామంది ఖాతాదారులు వస్తుంటారు. అయితే చోరులు కూడా ఏటీఎం కేంద్రాల వద్ద, బ్యాంకుల బయట మాటువేసి ఖాతారులను కాజేయడానికి ప్రయత్నిస్తున్నారు. బ్యాంకుల బయట మాటువేసి ఉండే చోరులు బ్యాంకుల నుంచి నగదు తీసుకువచ్చిన ఖాతాదారులను ఏమరపాటుకు గురిచేసి వారి వద్దనున్న నగదు తస్కరించడం, అవకాశం కుదిరితే బ్యాగ్‌తో ఉడాయించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇక ఖాతాదారులు షేర్ ఆటోల్లో గాని ప్రయాణిస్తే చోరులు ముందుగా సిద్ధంగా ఉంచిన ఆటోల్లో వచ్చి ఆటోలో ఎక్కించుకుని ఆటోలోనే చోరీలకు పాల్పడటం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఏటీఎం కేంద్రాల వద్ద కూడా చోరులు మాటువేసి ముఖ్యంగా మహిళలు హ్యాండ్‌బ్యాగ్‌లలో నగదు ఉంచి వెళ్తున్నట్టు గమనిస్తే బ్యాగ్‌లు లాక్కుని పరారవ్వడం వంటి ఘటనలు కూడా పరిపాటిగా మారాయి.

షాపింగ్‌మాల్‌ల వద్ద జాగ్రత్తలు పాటించాల్సిందే..

పండుగ సీజన్ నేపథ్యంలో ప్రధాన రహదారిలోని షాపింగ్‌మాల్‌లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలో షాపింగ్‌కు వచ్చే కొనుగోలుదారులు కూడా రూ.వేలల్లో నగదు తీసుకువస్తుంటారు. దీంతో రద్దీగా ఉండే షాపింగ్‌మాల్‌ల బయట చోరులు మాటువేసి షాపింగ్‌మాల్‌లకు వచ్చే కొనుగోలుదారులను కూడా లూటీ చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో కూడా..

సింహాచలం రైల్వేస్టేషన్‌కు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వచ్చిపోతుంటారు. అయితే ముఖ్యంగా ఉదయం సమయంలో సింహాచలం రైల్వేస్టేషన్ మీదుగా విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలకు వెళ్లే పాసింజర్ రైళ్లకు అసాధారణ రద్దీ ఉంటుంది. ముఖ్యంగా పండుగ నేపథ్యంలో స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు నగదు, బంగారు ఆభరణాలతో ప్రయాణమవుతుంటారు. దీంతో ప్రయాణికులు రైలు ఎక్కేసమయంలో చోరులు ప్రయాణికులను దోచుకుంటున్నారు. రైలు ఎక్కే సమయంలో జేబులు కొల్లగొట్టడం, మహిళల ఆభరణాలు తస్కరించడం వంటి ఘటనలు జరుగుతున్నాయి.

స్టేషన్‌లో చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు కాస్త అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలి

మల్కాపురం, జనవరి 6: విద్యార్థి దశ నుంచే యువత సేవా కార్యక్రమాలలో చురుగా పాల్గొనాలని సెయింట్ ఆన్స్ కళశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయశీల అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యూనిట్ 1, 2, 3 సంయుక్తంగా 48వ వార్డు పరిధిలో గల బర్మాకాలనీ, ఇందిరాకాలనీ 1, 2లలో ఏర్పాటు చేసిన వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సేవా కార్యక్రమాల వలన దేశం అభివృద్ధి సాధిస్తుందని, వ్యక్తిత్వం వికస్తుందని, సమాజం పట్ల అవగహన పెరుగుతుందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవాపథకం జిల్లా ప్రొగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి కూడా మాట్లాడారు. సేవా శిబిరంలో ప్రత్యేక అంశాలతో పాటు వ్యవహార శైలిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం యూనిట్ 2 అధికారి వై.అనసూయ దేవి, యూనిట్ 3 ప్రొగ్రామ్ అధికారి డి.నాగమణి, సెయింట్ ఆన్స్ జూనియర్ కళశాల ప్రొగ్రామ్ అధికారులు ఆదిలక్ష్మి, వై.జెస్సీతో పాటు విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పరిహారం అందజేత

సింధియా, జనవరి 6: జీవీఎంసీ 49వ వార్డు నివాసి పద్మ సాధారణ మరణం చెందటంతో చంద్రన్న బీమా సొమ్మును ఆమె భర్త గణేష్‌కు వార్డు టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. శనివారం టీడీపీ నాయకులు గణేష్ ఇంటికి వెళ్లి పత్రాలు అందజేశారు.

ఇరుకు రహదారితో ఇక్కట్లు

- విస్తరణకు నోచుకోని 60 అడుగుల రహదారి
- వాహనదారులకు ఇక్కట్లు

మల్కాపురం, జనవరి 6: పారిశ్రామిక ప్రాంతం రహదారి చాలా ఇరుకుగా మారింది. ఈ రహదారి విస్తరణ జరగకపోవడంతో వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతం రహదారిలో మధ్యలో డివైడర్, అటు ఇటు ఫుట్‌పాత్ ఉన్నాయి. అయితే ఇవన్నీ 60 అడుగులలోనే ఉన్నాయి.



ఇరుకుగా వెళ్తున్న వాహనాలు

అందువలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. వాస్తవంగా చెప్పాలంటే రహదారిని విస్తరించిన తరువాత ఫుట్‌పాత్ నిర్మాణాలు గానీ, సెంటర్ డివైడర్ నిర్మాణం పనులు గానీ చేపట్టాలి. అలాకాకుండా ఆలోచన లేకుండా ఆయా నిర్మాణం పనులు చేపట్టడం వలన ప్రస్తుతం రహదారి అంతా ఇరుకుగా మారింది. పారిశ్రామిక ప్రాంతంలో అనేక కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీలకు వచ్చే వాహనాలు కూడా అధికంగానే ఉన్నాయి. అందువలన ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంది. సంబంధిత అదికారులు ఆలోచన చేసి ఇబ్బందులను వైదొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వైభవంగా అప్పన్న గరిడీ యాత్ర

గోపాలపట్నం, జనవరి 6: కొత్తపాలెం గ్రామం గణపతినగర్‌కు చెందిన 66వ వార్డు వైసీపీ నేత దొడ్డి కిరణ్ సింహాద్రి అప్పన్నకు కిలో బంగారంతో తయారు చేయించిన హృదయలక్ష్మి ఆభరణాన్ని శనివారం అప్పన్న ఆలయానికి అందజేశారు. ఈమేరకు గణపతినగర్‌లోని దొడ్డికిరణ్ నివాసం నుంచి వందలాది మంది భక్తులతో గరిడీలతో ఘనంగా యాత్ర నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, తప్పిటగుళ్ల నడుమ సింహగిరి యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే గణబాబు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



అప్పన్నకు హృదయలక్ష్మి ఆభరణం తీసుకువెళ్తున్న దొడ్డికిరణ్ దంపతులు


సంక్షిప్తం



విద్యార్థుల సదస్సులో మాట్లాడుతున్న సీఐ కేశవరావు

షిప్‌యార్డు కాలనీల్లో నిఘా కెమెరాలు

సింధియా, జనవరి 6 : షిప్‌యార్డు కాలనీ, షిప్‌యార్డు కళాశాల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలు, నేర పర్యవేక్షణకు ఏర్పాటు చేయనున్నట్టు స్థానిక పోలీస్‌స్టేషన్ నిత్యం సన్నద్ధంగా ఉన్నట్లు సీఐ కేశవరావు తెలిపారు. శనివారం షిప్‌యార్డు డిగ్రీ కళాశాల విద్యార్థులకు చట్టం, డ్రంక్ అండ్ డ్రైవ్, వ్యసనాలకు దూరంగా సన్మార్గం అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పోలీస్ ఉద్యోగాలు పొందాలనుకునే వారికి తమ వంతు ప్రోత్సాహం, సహకారం ఉంటుందని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.శర్వేశ్వరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రధాన రహదారిలో బారులుతీరిన వాహనాలు

ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జామ్

గోపాలపట్నం, జనవరి 6: పండుగ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఉదయం, సాయింత్రం వేళల్లో గోపాలపట్నం ప్రధాన రహదారిలోని వ్యాపార సముదాయలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. దీంతో ప్రధాన రహదారిలో సర్వీస్‌రోడ్డులు ఉదయం, సాయింత్రం వేళల్లో అసాధారణమైన రద్దీ కనిపిస్తున్నది. ప్రధాన రహదారిలో బంక్ కూడలి నుంచి గోపాలపట్నం కూడలి వరకూ సర్వీస్ రోడ్డులో ఉదయం, సాయింత్రం వేళల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అవాంతరం ఏర్పడుతున్నది. పండుగ వరకూ ట్రాఫిక్ సమస్య ఇదే విధంగా ఉండే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

టీడీపీలోనే మహిళలకు ప్రాధాన్యం

కూర్మన్నపాలెం, జనవరి 6: మహిళా ప్రాధాన్యత టీడీపీతోనే సాధ్యమని మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు అన్నారు. 58వ వార్డు రాసాలమ్మ కాలనీలో శనివారం నిర్వహించిన ఆటల పోటీలు, ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జన్మభూమిలో విజేతలకు బహుమతులందజేస్తారన్నారు. వార్డు అధ్యక్షుడు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసిత యువత ఉపాధికి కృషి

- 'జన్మభూమి-మా ఊరు'లో
- ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ

అగనంపూడి,జనవరి 6: ఉక్కు, ఫార్మాసిటీ నిర్మాణం కోసం విలువైన భూములు కోల్పోయిన నిర్వాసిత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జీవీఎంసీ 56, 57 వార్డు పరిధి అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పరిసరప్రాంత గ్రామస్థులకు పెదమడక మినీ కల్యాణమండపం వద్ద శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇళ్లలేని నిరుపేదలకు 2020 నాటికి పూర్తి స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లను ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు ప్రత్యేక అధికారి సకలరెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేయించారు. గాజువాక జోనల్ కమిషనర్ సోమన్నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, రౌతు శ్రీనివాసరావు, కనకరాజు, బలిరెడ్డి సత్యనారాయణ, కత్తి ముత్యాలు, గొట్యాడ లోవరాజు, కడవల వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిలో వినతుల వెల్లువ...

అగనంపూడి: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

సమస్యలను స్థానికులు, నాయుకులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. టోల్‌గేటును ఇక్కడ నుంచి తరలించాలని యుడీసీ పనులను తక్షణమే పూర్తిచేయాలని, అగనంపూడి, పరిసర ప్రాంతాలు కలిపి ప్రత్యేక రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయాలని వీలిన గ్రామాల్లో మండల, జిల్లా పరిషత్ పాఠశాలలను జీవీఎంసీలో విలీనం చేయాలన్నారు. ఏపీ రిఫ్రాక్టరీస్, రైల్వేట్రాక్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫార్మాసిటీ పునరావాస కాలనీలో పూర్తి స్థాయిలో జీవీఎంసీ పారిశుధ్య కార్మికులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. రైతుబజార్ ఏర్పాటు, కల్యాణమండపం నిర్మించాలని కోరారు. పూర్ణానందశర్మ, బలిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.



తుంగ్లాంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మహిళా సంక్షేమమే ధ్యేయం

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలంతా వినియోగించుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి అన్నారు. తుంగ్లాంలో శనివారం మహిళలకు నిర్వహించిన జన్మభూమి ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. కాలనీ నాయకులు గిడుతూరి అప్పారావు, భాస్కరరావు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు కార్మికుల హెచ్‌ఆర్‌ఏ సమస్య పరిష్కారం

ఉక్కుటౌన్‌షిప్, జనవరి6: ఉక్కు కార్మికులు ఎంతగానో ఎదురుచూస్తున్న 20శాతం హెచ్‌ఆర్‌ఏ అమలుకు ఉక్కు యాజమాన్యం అంగీకరించిందని ఉక్కు ఐఎన్‌టీయుసీ ప్రధానకార్యదర్శి మంత్రి రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు నెలల్లో హెచ్‌ఆర్‌ఏ చెల్లింపు జరుగుతుందన్నారు. ఉక్కు కార్మికులందరూ ఏడాది కాలంగా హెచ్‌ఆర్‌ఏ కోసం చేసిన శ్రమ ఫలించిందని తెలియజేశారు. కొత్త బేసిక్ ప్రతీ కార్మికుడుకి రూ.1400 నుంచి రూ.3100 వరకు ప్రతీనెల అందుతుందన్నారు. హెచ్‌ఆర్‌ఏ అమలుకు సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ నాయకులు గంధం వెంకటరావు, సంపూర్ణం, మురళీ రాజు, నీరుకొండ రామచంద్రరరావు, మహేశ్వరరెడ్డి, రామచంద్రరావు, నాయక్, అప్పలరాజు, గౌరీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గాజువాకలో 5కె రన్

పెదగంట్యాడ, జనవరి6: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 9 నుండి కొత్తగాజువాక నుండి పాత గాజువాక జంక్షన్ వరకు 5కె రన్ నిర్వహిస్తున్నట్టు జోనల్ కమిషనర్ సోమన్నారాయణ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలు ప్రముఖులతో పాటు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ప్రతీఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు జన్మభూమి-మా ఊరు

అక్కిరెడ్డిపాలెం, జనవరి 6: జన్మభూమి మావూరు కార్యక్రమం ఆదివారం 65 వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో నిర్వహించనున్నట్లు టీడీపీ వార్డు అధ్యక్షులు శీరం రాజేష్ తెలిపారు. హైస్కూల్ మైదానంలో ఉదయం 9 నుంచి నిర్వహించనున్న ఈ జన్మభూమి కార్యక్రమాన్ని వార్డు పరిధిలోని ప్రజలు వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రత్యేక అవసరాల పిల్లల్లో అనంత శక్తి సామర్థ్యాలు

- స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ పర్సనల్ కిషోర్‌చంద్రదాస్

ఉక్కుటౌన్‌షిప్/కూర్మన్నపాలెం, జనవరి 6: సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోని విధంగా ప్రత్యేక అవసరాల విద్యార్థులు ఉన్నారని స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ పర్సనల్ కిషోర్ చంద్రదాస్ అన్నారు. ఉక్కు సీఎస్‌ఆర్ విభాగం ఆధ్వర్యంలో శనివారం విశాఖ, విజయ నగరం జిల్లాల విద్యార్థులకు కల్నల్ సికె నాయుడు, ఉక్కు స్టేడియంలో నిర్వహించిన క్రీడల పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉక్కు యాజమాన్యం అరుణోదయా పాఠశాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తోం దని తెలిపారు. పోటీల్లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో స్టీల్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఆర్‌వి రావు, డిజిఎం జి. గాంధీ, జి.వెంకట్రావు, సత్య చంద్రరావు, ఎంఎస్ కుమార్, ఎం.అన్వేష్ పాల్గొన్నారు.



పోటీలు ప్రారంభిస్తున్న కిషోర్ చంద్రదాస్

'నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు'

ఆటోనగర్, జనవరి6: ఏపీ వెల్డింగ్ ఇనిస్టిట్యూట్స్ ఓనర్స్ అసోషియేషన్ సభ్యుల నూతన కమిటీ తొలి సమావేశం ఆటోనగర్‌లోని అసోషియేషన్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోషియేషన్ అధ్యక్షులు కరణం కనకారావు, చట్టిబాబు మాట్లాడుతూ విదేశాల్లో ఉద్యోగం చేసి స్థిరపడాలనే ఆతృతలో అనేక మంది యువకులు అవగాహనా లేమితో నకిలీ ఏజెంట్ల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అటువంటి వారివల్ల ఏపీ వెల్డింగ్ ఇనిస్టిట్యూట్స్ ఓనర్స్ అసోషియేషన్ సేవలు మరుగున పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసోషియేషన్‌కు గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి త్రినాధ్ యాదవ్ మాట్లాడుతూ నకిలీ ఏజెంట్లను కట్టడి చేసేందుకు ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసామని నకిలీ ఏజెంట్లు, యజమానుల వివరాలు సేకరించి అసోసియేషన్ దృష్టికి తీసుకు రావడం ద్వారా చర్యలు చేపట్టేందుకు ఈ సబ్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సర్వసిద్ది పరదేశి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు లంకేశ్వరరావు, రమణ, కోశాధికారి జి.హరి, రవి, అప్పలరెడ్డి, అబ్బాస్ ఆలీ పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

- వైసీపీ పార్లమెంటరీ సమన్వయకర్త తైనాల

అక్కిరెడ్డిపాలెం,జనవరి 6: ప్రజాసంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేస్తున్న టిడిపి ప్రభుత్వానికి ప్రజల తగిన బుద్ధి చెప్పాలని వైకాపా విశాఖ పార్లమెంటరీ సమన్వయకర్త తైనాల విజయ్‌కుమార్ అన్నారు. 65 వ వార్డు హరిజన జగ్గయ్యపాలెం లో శనివారం వైకాపా వార్డు కమిటి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బూటకపు ప్రకటనలతో టిడిపి అదికారం చేపట్టి మూడున్నరేళ్లు కావస్తున్నా ఎస్సీ కాలనీలలో అబివృద్ధి శూన్యమన్నారు. గాజువాక సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతు వైకాపా రూపొందించిన నవరత్నాల పదకాలతోనే రాష్ట్రాబివృద్ధి సాద్యమన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుడివాడ అప్పలరామ్మూర్తి, ఈగలపాటి యువశ్రీ, సంగ్రాన నూకరాజు, వార్డు అద్యక్షులు వరదాడ వెంకటరమణ, రహీం, సుందరరావు పాల్గొని స్థానిక సమస్యలపై చర్చించారు.



హరిజనజగ్గయ్యపాలెం రచ్చబండ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తైనాల

సంక్షిప్తం

కేవీలో 32వ వార్షిక క్రీడోత్సవం



విజేతలకు బహుమతులందిస్తున్న మేనేజర్ ఆర్‌వీ రావు

ఉక్కుటౌన్‌షిప్/కూర్మన్నపాలెం, జనవరి 6: క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉక్కు జనరల్ మేనేజర్ ఆర్‌వి రావు అన్నారు. కేవీ 32 వార్షిక క్రీడోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు సాధ్యమవుతాయన్నారు. విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. తొలుత జాతీయస్థాయిలో ఇటీవల వివిధ క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ శాస్త్రి, ఏడీహెచ్‌వి సత్యనారాయణ, ఆర్ ఎస్ గీత, విక్రం వర్మ, ఎస్‌ఆర్ దాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు నియంత్రించాలి



మాట్లాడుతున్న వెంకటరావు

ఉక్కుటౌన్‌షిప్/కూర్మన్నపాలెం, జనవరి 6 : దళితులపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటరావు అన్నారు. శనివారం విజయవాడలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో దళిత మహిళపై దాడి, దువ్వాడ వీఎస్‌ఈజడ్‌లో గిరిజన బధిర బాలికపై జరిగిన అత్యాచార ఘటనలను తీవ్రంగా ఖండించాలన్నారు. జెవీ ప్రభాకర్ మాట్లాడుతూ దళితుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కె.సుబ్బారావు, బి.రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరునికి ప్రత్యేకపూజలు

కూర్మన్నపాలెం, జనవరి 6: జీవీ ఎంసీ 53వ వార్డు లక్ష్మీపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, 58 వార్డు గ్రీన్‌సిటీ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానార్చకులు వాసు, ఇరగవరపు శ్రీధర్ పర్యవేక్షణలో నిజపాద దర్శనాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు అన్నమాచార్యుల గీతాలను ఆలపించారు. అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కళ్లేపల్లి శ్రీనివాస్‌రాజు, అవిరెడ్డి సూర్యనారాయణ, బెల్లం కొండ అప్పలరాజు, వర్మ, సుబ్రమణ్యం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ తూర్పు

నియోజకవర్గం

ఎంవీపీ కాలనీ - ఆరిలోవ - ఏయూ - ఆశీల్‌మెట్ట - బీచ్‌రోడ్ - పెదవాల్తేరు
మద్దిలపాలెం - విశాలాక్షినగర్ - వెంకోజీపాలెం - రామ్‌నగర్ - సిరిపురం

అలరించిన అన్నమయ్య గాత్రకచేరి

వెంకోజీపాలెం: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎంఎంటీసీ త్రిమూర్తిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనా గాత్ర కచేరి ఆహుతులను అలరించింది. ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు వారణాశి వేంకటేశ్వర



ధర్మ, బుక్కపట్నం కృష్ణమాచారీలు వేంకటేశ్వరుని దివ్యచరిత్రను కళ్లకు కట్టినట్లు ఆలపించారు.

హస్త కళ, చేనేత మేళాకు విశేష ఆదరణ





చేనేత మేళాలోని స్టాల్స్‌లో వస్త్రాలను పరిశీలిస్తున్న మహిళలు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న 'కళాభారతి అఖిల భారత హస్తకళ, చేనేత వస్త్ర ప్రదర్శన'కు నగరవాసుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. హస్త కళలు, చేనేత వస్త్రాలు మగువల మనసు దోచుకుంటున్నాయి. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అన్ని స్టాల్స్ ముందు మహిళలు గుమిగూడి వస్త్రాల నాణ్యతను, హస్త కళా నైపుణ్యాన్ని గమనించి కావలసిన వాటిని ఎంచుకుంటున్నారు. నచ్చిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. పలు రకాల చీరలు, డ్రస్ మెటీరియల్స్, బంజారా ఉత్పత్తులు, సోఫా కవర్లు, బ్యాంగిల్స్, జువలరీస్ తదితరమైనవి నగరవాసులను ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వాహకులు సత్యనారాయణ మాట్లాడుతూ హస్త కళలను ఆదరించి, చేనేతలను ప్రోత్సహించి హస్తకళాకారుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌లో సాంస్కృతిక సందడి



ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సీబీఎండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ కళావేదికపై శనివారం రాత్రి ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాయి సురేఖ అకాడమీ కళాకారులు ప్రదర్శించిన మహాగణపతి, పౌర్ణమి నృత్యం, వెంకటేశ్వర కల్యాణం, జియోజిలే (కేరళ నృత్యం) అదరహో అనిపించాయి. బొట్టా నాగేశ్వరరావు ప్రదర్శించిన డోనాల్డ్‌డక్ ప్రదర్శన సందర్శకుల ప్రశంసలు అందుకుంది. జనార్దన్, జానకి రెడ్డి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

పేకాడుతున్న 14 మంది అరెస్టు

ఎంవీపీ కాలనీ: డాబాగార్డెన్స్‌లోని ఆర్ఆర్ గ్రాండ్ హోటల్ రూమ్ నంబర్ 203లో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు ఏసీపీ చిట్టిబాబు ఆధ్వర్యంలో సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి నిర్వాహకుడు బి శ్రీనుతో సహా 14 మందిని అరెస్ట్ చేశారు. ఘటనా స్థలం నుంచి లక్షా 12 వేల 130 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సొత్తుతో సహా టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాఖపట్నం, జనవరి 6: గుడిలోవ విజ్ఞాన విహార ఆశ్రమ పాఠశాలలో శనివారం నిర్వహించిన వైజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ కె.రాంజీ ప్రారంభించారు. 7 నుంచి 10వ తరగతి వరకు 428 మంది విద్యార్థినీ విద్యార్థులు పలు అంశాలు ప్రదర్శించారు. గడ్డితో చేసిన బొమ్మలు, త్రీడీ యానిమేషన్ కూరగాయలతో కళాకృతులు ఏర్పాటు చేశారు. ప్రదర్శనలను శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్‌కు, ప్రముఖ సంగీత విద్వాంసులు మంగళంపల్లి బాలమురళీకృష్ణకు అంకితం చేశారు.

ఒకటి, రెండు వార్డుల్లో వైసీపీ ముగ్గుల పోటీలు

ఆరిలోవ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒకటో వార్డు శ్రీకాంత్‌నగర్, రెండో వార్డు టీఐసీ పాయింట్‌లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లోని సృజనాత్మకత వెలికితీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో భాగంగా ఈ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొనడం ఆనందాన్నిస్తోందని చెప్పారు. శ్రీకాంత్‌నగర్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన డొప్పాదేవి, హారిక, వై.కనకమహాలక్ష్మిలకు వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు బహుమతిగా





పోటీల్లో భాగంగా మహిళలు వేసిన ముగ్గులు, బహుమతులు అందిస్తున్న వంశీకృష్ణ

అందజేశారు. పోటీల్లో పాల్గొన్న 164 మందికి కన్సొలేషన్ బహుమతులుగా స్టీల్ బిందెలు పంపిణీ చేశారు. టీఐసీ పాయింట్ వద్ద పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఇదే రీతిలో బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న 146 మందికి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

సిగ్నల్స్ ఏర్పాటుచేయాలి

ఎంవీపీ కాలనీ గిరిజన యూనివర్సిటీ జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. మూడు రోడ్లకూడలిగా ఉన్న ఇక్కడకు అన్ని వైపుల నుంచి వాహనాలు దూసుకు వస్తున్నాయి. ఎవరి తొందరలో వారు ఈ జంక్షన్ నుంచి ప్రయాణించడం, అన్ని వైపుల నుంచి ఇలాగే వాహనచోదకులు ముందుకు వెళ్లడంవల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ నియంత్రణకు కానిస్టేబుల్ లేక పోవడంవల్ల ఇలాంటి పరిస్థితి నెలకొంటోంది. ఉదయం, సాయంత్రం వేళలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. అందువల్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- బి.వి.భద్రం,
ఎంవీపీకాలనీ, సెక్టార్ 6

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413



మాట్లాడుతున్న పడాల గోవింద్

వేలిముద్రలతో సంబంధం లేకుండా చంద్రన్న కానుకలు ఇవ్వాలి

వెంకోజీపాలెం: రేషన్ డిపోలో ఇస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను వేలిముద్రతో సంబంధం లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ 9వ వార్డు కార్యదర్శి పడాల గోవింద్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో గోవింద్ మాట్లాడారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో వేలిముద్రలతో సంబంధం లేకుండా సరుకులు పంపిణీ చేస్తున్నట్లు జన్మభూమి సభల్లో నాయకులు చెబుతుంటే, రేషన్ షాపుల్లో భిన్నమైన పరిస్థితి కొనసాగుతోందని ధ్వజమెత్తారు. రేషన్ విడిపించుకోవడానికి పనులు మానుకోవాల్సిన దుస్థితి దారుణమన్నారు. పరిస్థితిని గమనించి సరళతరం చేయాలని కోరారు. కాగా, విజయవాడలో ఆదివారం ప్రారంభంకానున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయానికి నగరం నుంచి ఏఐటీయూసీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గోవింద్ పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాలన్నారు.



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న దృశ్యం

మహిళా సాధికారితతోనే అభ్యున్నతి సాధ్యం

విశాలాక్షినగర్: మహిళా సాధికారతతోనే అభ్యున్నతి సాధ్యమవుతుందని ఏయూ ఎడ్యుకేషన్ విభాగం విశ్రాంత ఆచార్యులు వై.భాస్కరాచార్యులు అన్నారు.మహిళలు స్వయం ఉపాధి సాధించి ప్రగతి పథాన ప్రయాణించాలని సూచించారు. దయాల్‌నగర్‌లోని డీఈఐ సెంటర్‌లో నెల రోజులుగా నిర్వహిస్తున్న బ్లాక్ ప్రింటింగ్ అండ్ టై అండ్ డై శిక్షణ శనివారంతో ముగిసింది. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయనమాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసిన వారు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హస్త కళల అబివృద్ధి అధికారి మనోజ్, వి.దక్షిణామూర్తి, కోర్సు కో ఆర్డినేటర్ జ్యోతి వారణాసి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల కుమారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్



ఎంవీపీ కాలనీ: 'ఎన్విరాన్‌వెంటల్ సైన్సెస్ విభాగంలో పరిశోధనలు చేసిన కోటపురి నిర్మలకుమారికి ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. ఆచార్య టి.బైరాగిరెడ్డి పర్యవేక్షణలో ఆమె ఐడెంటిఫికేషన్ అండ్ క్వాంటిఫికేషన్ ఆఫ్ బయో ఏరోసోల్స్ ఆఫ్ సెలెక్టెడ్ స్కూల్స్, స్లమ్స్ అండ్ సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ఆఫ్ విశాఖపట్నం' అనే అంశంపై చేసిన పరిశోధనలకు ఈ డాక్టరేట్ లభించింది. నిర్మలను పలువురు అభినందించారు.

శక్తి కేంద్రాలుగా పోలింగ్ బూత్‌లు

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర రాజు

విశాఖపట్నం, జనవరి 6 : పోలింగ్ బూత్‌లను శక్తి కేంద్రాలుగా చేయడం ద్వారా విశాఖ నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర రాజు తెలిపారు. శనివారం బీజేపీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర అధ్యక్షతన శక్తి కేంద్ర ఇన్‌చార్జుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగు నుంచి ఐదు పోలింగ్ బూత్‌లకు ఒక శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చని చెప్పారు. పోలింగ్ బూత్ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు కీలక పాత్ర పోషించనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి, అప్పల కొండ యాదవ్, సురేష్ సోమయాజులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

విశాఖ దక్షిణం నియోజకవర్గం

వన్‌టౌన్ - జగదాంబ సెంటర్ - జ్ఞానాపురం - డాబాగార్డెన్స్
అల్లిపురం - పూర్ణామార్కెట్ - మహారాణిపేట

నేడు ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు



జ్ఞానాపురం, జనవరి 6: దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. వేకువజాము అయిదు గంటల నుంచి పూజలు ప్రారంభమవుతాయన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

రెండు వీధి లైట్లు వెలగడం లేదు

జీవీఎంసీ 27వ వార్డు పరిధి పాత జైల్ రోడ్డు దరి గొల్లలపాలెంలో రెండు వీధి లైట్లు వెలుగడం లేదు. ఇవి వారం రోజుల క్రితం మరమ్మతులకు వచ్చాయి. వరుసగా రెండు విద్యుత్తు స్తంభాలకు ఉన్న లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రి అయ్యేసరికి ఆ ప్రాంతం చీకటిమయంగా మారుతున్నది. ఈ రోడ్డు నుంచి రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక మహిళలు, పిల్లలు రోడ్డు మీదకు వచ్చేందుకు భయపడుతున్నారు. జీవీఎంసీ వీధి దీపాల నిర్వహణ విభాగం అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని వీధి లైట్లు బాగు చేయాలని కోరుతున్నాం.

- సూర్యారావు, గొల్లలపాలెం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413



మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు



కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

▸ ఎంపీ కంభంపాటి హరిబాబు

పూర్ణామార్కెట్, జనవరి 6: అభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయని విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు అన్నారు. ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను ప్రజలకు చేరువ చేశాయన్నారు. విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడిస్తోందన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ పేదలందరికీ ప్రభుత్వ గృహాలు అందించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజా దర్బార్, ముస్లిం ప్రజా దర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతం చేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి'

మహారాణిపేట, జనవరి 6: నగరంలోని అన్ని వార్డుల్లో గిరిజన సామాజికవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ విశాఖ అర్బన్ ఎస్టీ సెల్ నగర అధ్యక్షురాలు నిర్మలా కుమారి తెలిపారు. శనివారం టీడీపీ కార్యాలయంలో పార్టీ ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కార్యదర్శి సత్యారావు, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ యూత్ డే 5కే రన్ పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, జనవరి 6 : జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల 12న ఆర్కే బీచ్ రోడ్డులో ఉదయం 6.30 గంటలకు నేషనల్ యూత్ డే 5 కే రన్‌ను నిర్వహిస్తున్నట్టు నాగార్జున యూనివర్శిటీ పూర్వపు ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్ తెలిపారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో ఇండియా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 5కే రన్ జాతీయ యువజన దినోత్సవం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఇండియా యూత్ ఫర్ సొసైటీ ప్రతినిధులు ఎం.జగదీశ్‌కుమార్, ఎ.అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముద్రా రుణాలను పంపిణీ చేస్తున్న నాగేంద్ర

ముద్రా రుణాల పంపిణీ

మహారాణిపేట, జనవరి 6: ముద్రా యోజన పథకం చిరు వ్యాపారులకు చేయూతనిస్తోందని బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆంధ్రాబ్యాంక్ ఆర్కే మిషన్ బ్రాంచి ద్వారా పలువురికి ముద్రా రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర ఉపాధ్యక్షుడు దుర్గరాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మాణిక్యకుమారి

సదుపాయాలను సద్వినియోగించుకోవాలి

జ్ఞానాపురం, జనవరి 6: ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కంభం మాణిక్యకుమారి సూచించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్లు, మంచినీరు, విద్యుత్తు, ఆస్పత్రులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధను వివరించారు.

వీటితో పాటు అదనంగా గృహ నిర్మాణం, సామాజిక మరుగుదొడ్లు, రక్షిత మంచినీటి పథకం వంటి సదుపాయాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. 44వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకు మార్, ఈశ్వరరావు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు.

లెస్‌క్యాష్ వైజాగ్ పైలట్ ప్రాజెక్టు పరిశీలన

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 6: ఆర్టీసీ విశాఖ రీజియన్‌లో మూడు నెలల క్రితం ప్రారంభించిన లెస్‌క్యాష్ వైజాగ్ పైలట్ ప్రాజెక్టు అమలు తీరును కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి శనివారం పరిశీలించారు. మధురవాడ నుంచి మద్దిలపాలెం డిపో వరకు 111 బస్సులో ప్రయాణించి ఈ ప్రాజెక్టు అమలు విధానం పరిశీలించారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (విశాఖ అర్బన్) సుధాబిందు పథకం అమలు తీరును ఆయనకు వివరించారు. ఆర్టీసీలో ఈ- పోస్ మెషీన్ వినియోగంపై 74 మంది కండక్టర్లకు శిక్షణ ఇచ్చామని, ప్రాజెక్టును మరిన్ని రూట్లకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం 111, 111ఏ రూట్లలోని కండక్టర్లు ఈ- పోస్, టిమ్ మెషీన్లు రెండింటిని వినియోగించాల్సి వస్తున్నదని ఆమె వివరించారు. ప్రాజెక్టు విస్తరణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కృష్ణమూర్తి చెప్పినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. అనకాపల్లి నుంచి విశాఖ 500 రూట్‌లో ఈ పైలెట్ ప్రాజెక్టు అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.



ప్రాజెక్టు అమలు తీరును పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

అలరించిన సినీ సంగీత విభావరి



మాట్లాడుతున్న ఎస్కే బాషా

డాబాగార్డెన్స్, జనవరి 6 : సినీ చరిత్రలో విభిన్న పాత్రలు అవలీలగా పోషించగల గొప్ప నటుడు కమల్ హాసన్ అని సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ప్రతినిధులు ఎస్.కె.బాషా, వి.ఎస్.రావు అన్నారు. సాంస్కృతిక సేవా సంస్థ ఇందుశ్రీ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పద్మశ్రీ కమల్‌హాసన్ చిత్రాల సినీ సంగీత విభావరి నిర్వహించారు. డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గాయకులు కమల్ హాసన్ నటించిన పలు చిత్రాల్లోని పాటలను ఆలపించి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరమేశ్వర్, సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కృష్ణబాబు, గాయని గాయకులు డి.జనార్దన్‌రావు, శశికళ, ఆంజనేయరెడ్డి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, మీనాక్షి, ఎం.కె.దాస్ గీతాలను ఆలపించారు.

రాధాకృష్ణ ఆలయంలో ధనుర్మాస పూజలు

విశాఖపట్నం, జనవరి 6 : ధనుర్మాస పూజల్లో భాగంగా సీతంపేట కూడలిలో గల రాధాకృష్ణ ఆలయంలో శనివారం తులసిదళం, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ఉదయం, సాయంత్రం పూజలు చేశారు.